
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



చిత్తూరు

16

సోమవారం 1 జనవరి 2018



కాలం కలగంటుంది. ఒక ఆకుపచ్చని కల. తీయతీయని కల. రెక్కలు విప్పుకునే ఒక కలను కాలం కలగంటుంది. మెరిసే మబ్బులు, కురిసే వానలు, పారే వాగులు వంకలు.. ఆకుపచ్చని కోకను సింగారించుకునే నేలతల్లిని కాలం కలగంటుంది. పరచుకునే సెనగపూల పసుపుదనాన్ని, ఎరదోరగా పండే ఎర్ర టమోటా పండ్లను, నీలాలనింగితో సయ్యాటలాడే చెరకు తోటలను కాలం కలగంటుంది. పిల్లాపాపా పసిడి నవ్వులను కలగనే కాలానికి స్వాగతం పలుకుదాం!

HAPPY NEW YEAR HAPPY NEW YEAR HAPPY NEW YEAR

రికార్డు నృత్యం

తిరుపతి జీవకోనలోని విశ్వం విద్యాసంస్థలో ఆదివారం గిన్నిస్ రికార్డు కోసం ఏర్పాటు చేసిన 'హిడెన్ ఐడల్' భరతనాట్య ప్రదర్శన ఆహూతులను అలరించింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన 300మంది కళాకారులు 15 నిమిషాలపాటు వ్యవసాయ పనుల్లో రైతుల శ్రమను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించి శభాష్ అనిపించుకున్నారు.

10





- మోహన కృష్ణ

6

'జన్మభూమి' అర్జీల

డిజిటలైజేషన్

- సీఎం, మంత్రులు, ఉన్నతాధికారులు 'లైవ్'లో చూసేలా గ్రామసభలు
- నియోజకవర్గానికి 2 వేల పింఛన్లు
- ఆర్థికేతర అంశాలకు తక్షణ ప్రాధాన్యం

జనవరి ఫస్ట్ సందడేదీ?

- తిరుమలలో ఖాళీగా క్యూలైన్లు
- ప్రొటోకాల్‌కు పరిమితం చేయడంతో తగ్గిన వీఐపీలు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



ఫ్రెండ్లీ పోలీసింగ్ మా ప్రాధాన్యం

నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాం... ఈ 2018 సంవత్సరంలో తిరుపతి అర్బన్ జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని మరింతగా పటిష్ఠపరిచి, ప్రజలకు దగ్గర చేయాలని ఆశపడుతున్నా. ఎటువంటి అలజడులూ లేని వాతావరణంలో ప్రజలు ప్రశాంతంగా జీవించే పరిస్థితులు కలిగించడమే ప్రధానంగా భావిస్తున్నా. దేశవిదేశాలనుంచి భక్తులు శ్రీవారిని దర్శించుకునేందుకు వస్తున్నారు... వారందరి ఆకాంక్షలకు అనుగుణంగా తిరుమల, తిరుపతిలో సురక్షిత వాతావరణం ఏర్పాటు చేయడం నూతన సంవత్సరంలో మా ప్రాధాన్యతల్లో మరొకటి. ముఖ్యంగా పోలీస్ వ్యవస్థ ప్రమాణాలను మెరుగుపరచి ఫ్రెండ్లీ పోలీసింగ్‌గా తీర్చిదిద్దడం తక్షణ బాధ్యతగా భావిస్తున్నా.

- అభిషేక్ మహంతి, ఎస్పీ, తిరుపతి అర్బన్ జిల్లా



మల్లయ్యకొండలో మైనింగును వ్యతిరేకిస్తాం: జగన్

తంబళ్లపల్లె/కురబలకోట, డిసెంబర్ 31: వైసీపీ అధినేత జగన్ చేపట్టిన ప్రజాసంకల్ప పాదయాత్ర ఆదివారం తంబళ్లపల్లె, కురబలకోట మండలాల్లోని ఐదు పంచాయతీల పరిధిలో వున్న 15 గ్రామాల్లో సాగింది.ఆదివారం ఉదయం 8.40గంటలకు తంబళ్లపల్లె మండలంలోని మూలపల్లె క్రాస్ నుంచి ప్రారంభమైన జగన్ పాదయాత్ర ఎర్రసానిపల్లె, దిగువముత్రవారిపల్లె, ఎద్దులవారిపల్లెల మీదుగా కన్నెమడుగుకు చేరుకుంది.అక్కడ జగన్ వైసీపీ పతాకావిష్కరణతో పాటు వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం కె.రామిగానిపల్లె, రెడ్డివారిపల్లె క్రాస్, జోగివానిబురుజు, తిమ్మయ్యగారిపల్లెల మీదుగా నడక సాగించాక మధ్యాహ్నం ఒంటిగంటకు భోజన విరామంకోసం ఆపారు. దారి పొడవునా డ్వాక్రా మహిళలు, రైతులు జగన్‌కు విన్నపాలతో కూడిన వినతి పత్రాలు అందజేశారు. పెండేరివారిపల్లెకు చెందిన జాగర్లు, పిల్లనగ్రోవి కళాకారుల నృత్యాల నడుమ యాత్ర కొనసాగింది. ఎద్దులవారిపల్లె వద్ద జగన్ మాట్లాడుతూ ప్రభుత్వం మైనింగ్ పేరుతో చోళరాజుల కాలంలో నిర్మించిన ప్రాచీన సాధుకొండ, మల్లయ్యకొండ సముదాయాలను కొల్లగొట్టేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. గ్రామస్థుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో పనులను ఆపేసిందన్నారు. తాము సైతం మైనింగ్‌కు వ్యతిరేకంగా పోరాడతామని హామీ ఇచ్చారు.అనంతరం 2.40గంటలకు ప్రారంభమైన పాదయాత్ర కురబలకోట మండలం పరదేశిపల్లె, దాదంవారిపల్లె, తూపల్లె క్రాస్‌ల మీదుగా 5.30గంటలకు ముదివేడు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి,తంబళ్లపల్లె నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి ద్వారకనాథరెడ్డి,ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ చౌడేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



బస్సులో వెళుతున్న ప్రయాణికులకు జగన్ అభివాదం

నేటి పాదయాత్ర ఇలా...

కురబలకోట మండలం ముదివేడు నుంచి సోమవారం ఉదయం ప్రారంభమయ్యే పాదయాత్ర ముదివేడు క్రాస్, నడింపల్లె, ఆర్సీ కురవపల్లె, గడ్డెత్తుపల్లె, నల్లగుట్లపల్లె మీదుగా సాగుతుంది. అనంతరం మదనపల్లె నియోజకర్గంలోని కాయలవారిపల్లె, అడ్డగింటివారిపల్లె,రేగింటివారిపల్లె, సీటీఎం క్రాస్ మీదుగా పాదయాత్ర సాగించి సీటీఎం సమీపంలో జగన్ బస చేస్తారు.

హరితమయంగా ముక్కంటి మహాద్వారం



శ్రీకాళహస్తి, డిసెంబరు 31: శ్రీకాళహస్తీశ్వరాలయ మహాద్వారం హరితమయమైంది. మహాద్వారానికి ఇరువైపులా ఆలయ అధికారులు వేలాడే మొక్కలు ఏర్పాటు చేశారు. ఈ మొక్కలను ఏర్పాటు చేసే బాధ్యత హైదరాబాదుకు చెందిన ఓ సంస్థ చూస్తోంది. మొక్కలు పచ్చగా ఉండేందుకు రోజుకు రెండు పర్యాయాలు నీరు పోసే విధంగా అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. మహద్వారంతో పాటు ఆలయంలోని పలు గోపురాలు, మండపాల వద్ద వేలాడే మొక్కలు ఏర్పాటు చేస్తున్నారు.



పుంగనూరు హౌసింగ్ లీలలపై పీడీ విచారణ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పుంగనూరు, డిసెంబరు 31: పుంగనూరు హౌసింగ్ అధికారులు ఏడేళ్ల బాలిక పేరుతో ఎనిమిదేళ్ల క్రితం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు ఘటనపై చిత్తూరు హౌసింగ్ పీడీ ధనంజయుడు ఆదివారం విచారణకు ఆదేశించారు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'పుంగనూరు హౌసింగ్ అధికారుల లీలలు' అనే శీర్షికతో ఆదివారం కథనం ప్రచురితం కావడంతో పీడీ తీవ్రంగా స్పందించారు. పుంగనూరు హౌసింగ్ డీఈ నరసింహాచారితో మాట్లాడి పసిబిడ్డ ఆధార్ అనుసందానంతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని, బిల్లు ఏలా ఇచ్చారని ప్రశ్నించారు. అర్హతగల అఖిలకు న్యాయం చేయాలని, ఎక్కడ తప్పు జరిగిందో విచారించి నివేదిక పంపాలని ఆదేశించారు.

ఇక 'వైకుంఠ' కష్టాలుండవ్!

- **టైమ్‌స్లాట్ అమలుతో ముందస్తుగానే టోకెన్లు**
- **క్యూలైన్లలో నిరీక్షణకు బ్రేక్**
- **సమయానికి వెళితే చాలు**

తిరుమల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఏకాదశి, ద్వాదశి సందర్భంగా వైకుంఠ ద్వార దర్శనానికి మూడు రోజులుగా భక్తులు ఇబ్బంది పడ్డారు. అయితే, వచ్చే ఏడాది నుంచి వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల్లో భక్తులకు ఈ ఇబ్బందులుండవు. అప్పటికే సర్వదర్శనంలో టైమ్‌స్లాట్ అమల్లోకి వచ్చేస్తుంది. 2018 డిసెంబరు 18న ఏకాదశి, 19న ద్వాదశి పర్వదినాలు రానున్నాయి. రోజుకు సరాసరి 85 వేలు చొప్పున టైమ్‌తో కూడిన స్లాట్ టోకెన్లను ముందురోజుల్లోనే భక్తులకు జారీ చేసేస్తారు. తమ టోకెన్లపై సూచించిన సమయానికి క్యూ కాంప్లెక్సుల వద్దకు భక్తులు చేరుకుంటే సుమారు మూడు గంటల వ్యవధిలోనే స్వామిని దర్శించుకోవచ్చు. తమకు సూచించిన సమయం వరకు భక్తులు అనుకూలమైన స్థలాల్లో వేచి ఉండొచ్చు. ఇతర సందర్శక ప్రాంతాలను చూడవచ్చు. ఇప్పటి వరకు జరిగినట్లుగా.. ఏకాదశికి ముందురోజు నుంచే క్యూలైన్లో నిరీక్షించే పరిస్థితి ఉండదు. అయితే, వైకుంఠ ఏకాదశి, ద్వాదశి రోజులకు సంబంధించిన టైమ్ స్లాట్ టోకెన్లను ముందుగా జారీచేసే సమయంలో టీటీడీ ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. తిరుమల, తిరుపతిలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న కౌంటర్ల వద్ద తప్పిదాలకు ఆస్కారం లేకుండా పటిష్ఠమైన చర్యలు చేపట్టాలి. అప్పుడే అవకతవకలకు తావులేకుండా క్యూలో వచ్చిన భక్తులకే టోకెన్లు లభించే అవకాశం ఉంటుంది.

స్వచ్ఛ చిత్తూరు ప్రచారకర్తగా నటుడు రఘుబాబు



చిత్తూరు, డిసెంబరు 31: చిత్తూరు నగరపాలక సంస్థ ప్రచారకర్తగా సినీనటుడు రఘుబాబును ఎంపిక చేసినట్లు కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమానికి ఎందరో సినీ ప్రముఖులు అంబాసిడర్లుగా వ్యవహరిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగానే స్వచ్ఛ చిత్తూరుకు సినీనటుడు రఘుబాబు తన భాగస్వామ్యం అందించేందుకు ముందుకొచ్చినట్లు కమిషనర్ చెప్పారు. స్వచ్ఛభారత్ పై ప్రజల్లో చైతన్యం తేవడం, సదస్సులో పాల్గొనేందుకు ఆయన సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు.

లెక్క ల్లేవ్!

» మున్సిపాలిటీల్లో ఇష్టారాజ్యంగా నిధుల వినియోగం

» దశాబ్ధకాలంగా ఆడిట్ అభ్యంతరాలపై నిర్లక్ష్యం

» రూ.39.56 కోట్లకు తేలని లెక్క



చిత్తూరు కలెక్టరేట్, డిసెంబర్ 31: జిల్లాలోని పురపాలక సంఘాల్లో ప్రజాధనం వినియోగంపై ఆడిట్ శాఖ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. నిధులను పారదర్శకంగా వినియోగించడం, ఎప్పటికప్పుడు ఆదాయ, వ్యయాలను మున్సిపాలిటీలు చూపించాల్సి ఉంది. వీటికి సంబంధించిన అభ్యంతరాలపై సరైన వివరణ ఇస్తేనే ప్రభుత్వం నుంచి నిధుల విడుదలవుతాయని తెలిసినా పట్టించుకునే వారు లేరు.

అభివృద్ధి పనులకు సంబంధించి చిత్తూరు, తిరుపతి కార్పొరేషన్లు, పలమనేరు, పుంగనూరు, మదనపల్లె, శ్రీకాళహస్తి, నగరి, పుత్తూరు మున్సిపాలిటీలకు ప్రభుత్వం నిధుల విడుదల చేస్తోంది. వీటి వినియోగంపై గతంలో ఆడిట్ శాఖ వ్యక్తం చేసిన అభ్యంతరాలు పురపాలక సంఘాల్లో గుట్టలుగా పోగయ్యేవి. దీంతో ఏటా ఆడిట్ తనిఖీలు పూర్తి చేయాలంటూ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ మేరకు అధికారులు ప్రతి ఏడాది పూర్తిస్థాయిలో ఆడిట్ నిర్వహిస్తున్నారు. ఆదాయ, వ్యయాల వ్యత్యాసం, ఖర్చుకు తగిన రశీదులు, అనుమతి లేని అడ్వాన్సు చెల్లింపులు తదితర వాటిని తనిఖీ చేస్తున్నారు. ఈ మేరకు 2015-16 ఆర్థిక సంవత్సరానికి ఆడిట్ శాఖ 7039 అభ్యంతరాలను వ్యక్తం చేసింది. ఈ మేరకు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో రూ.39.56 కోట్ల నిధుల విడుదలకు బ్రేక్ పడింది. కాగా, చిత్తూరు కార్పొరేషన్ అధికారులు 62, తిరుపతి వంద, నగరి 378, పుంగనూరు మున్సిపాలిటీలు 313 అభ్యంతరాలకు సమాధానం ఇచ్చారు. వీటిలో ఒక్క సమాధానంపైనా ఆడిట్ శాఖ సంతృప్తి చెందలేదు. జిల్లాలో అత్యధికంగా 2134 ఆడిట్ అభ్యంతరాలు కలిగిన శ్రీకాళహస్తి, మదనపల్లె, పలమనేరు, పుత్తూరు మున్సిపాలిటీలు ఇప్పటికీ సమాధానం ఇవ్వక పోవడం విశేషం. మున్సిపాలిటీల మొద్దునిద్రపై ఆ శాఖ డైరెక్టర్, రీజనల్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యమే.

ప్రస్తుతం అభ్యంతరాలపై గతంలో డబుల్‌ఎంట్రీ విధానం ఉండేది. దీని స్థానంలో 'విసా'(విజువల్ ఇన్ఫర్మేషన్ స్టేట్ ఆడిట్) సర్వర్‌కు వివరాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంది. 2016-17కి సంబంధించి ఆడిట్ అభ్యంతరాల ప్రక్రియ ఈనెల 22 నుంచి ప్రారంభమైంది. దీంతో ప్రస్తుతం నిధుల విడుదలకు కొంత అడ్డంకిగా మారినా, అభ్యంతరాల విషయమై అధికారులు శ్రద్ధ చూపితే సమస్యలు ఉండవు.

2015-16 ఆర్థిక సంవత్సరంలో ఆడిట్ అభ్యంతరాలివీ..

మున్సిపాలిటీ	ఆడిట్ అభ్యంతరాల సంఖ్య	రిప్లై ఇచ్చినవి
తిరుపతి	1089	100
చిత్తూరు	1094	62
మదనపల్లె	590	---
శ్రీకాళహస్తి	2134	---
పలమనేరు	389	---
పుంగనూరు	861	313
పుత్తూరు	472	---
నగరి	410	378
	7039	853

పీలేరులో గుర్తు తెలియని వ్యక్తి హత్య



హత్యకు గురైన వ్యక్తి

పీలేరు టౌన్, డిసెంబరు31: పీలేరు ఆర్టీసీ బస్టాండు ప్రాంతంలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి దారుణహత్యకు గురయ్యాడు. బస్టాండు ముఖద్వారం సమీపంలో ఓ వ్యక్తి రక్తగాయాలతో పడిఉండడాన్ని ఆదివారం ఉదయం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పీలేరు సీఐ వేణుగోపాల్, ఎస్ఐ సుధాకర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి తలపై ఇటుకరాయితో బలంగా మోదడంతో రక్తగాయమై చనిపోయి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. సంఘటనా స్థలంలో మృతుడి ఆధారాలు ఏవీ లభించకపోవడంతో చిత్తూరు నుంచి క్లూస్‌టీంని పిలిపించి పరిశీలించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమత్తం పీలేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

మఠంలో దారుణ హత్య



కుప్పయ్య (పాతచిత్రం)

కేవీబీపురం, డిసెంబరు 31: కేవీబీపురం మండలం మఠం గ్రామానికి చెందిన కుప్పయ్య (55) దారుణ హత్యకు గురయ్యాడు. పుత్తూరు సీఐ కొండయ్య తెలిపిన వివరాల మేరకు... శనివారం రాత్రి 8 గంటల సమయంలో కుప్పయ్యకు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్‌ చేశాడు. ఆ ఫోన్‌ కాల్ మాట్లాడిన అనంతరం బయటకు వెళ్లి వస్తానని కుటుంబసభ్యులకు తెలిపి వెళ్ళిన కుప్పయ్య రాత్రి తిరిగి ఇంటికి రాలేదన్నారు. ఆదివారం ఉదయం 5 గంటల సమయంలో మఠం ఊరి బయట ఉన్న పాల పరిశ్రమ సమీపంలో కుప్పయ్య శవం పడి ఉండడాన్ని స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల సమాచారం మేరకు కేవీబీపురం ఎస్ఐ పరశురాముడు, పుత్తూరు సీఐ కొండయ్య సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. తలపై పదునైన ఆయుధంతో బలమైనగాయం చేయడం వల్లనే కుప్పయ్య మృతి చెంది ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బ్యాడ్మింటన్, స్కేటింగ్ పోటీలు

తిరుపతి (క్రీడలు), డిసెంబరు 31: తిరుపతి శ్రీనివాసా క్రీడా సముదాయం ఆధ్వర్యంలో ఆదివారం 2వ లిటిల్ ఛాంపియన్స్ బ్యాడ్మింటన్, స్కేటింగ్ పోటీలను నిర్వహించారు. పోటీలను తిరుపతి నగరపాలక కమిషనర్ హరికిరణ్ ప్రారంభించగా.. విజేతలకు క్రీడా సముదాయం పాలనాధికారి వరలక్ష్మి ప్రశంసాపత్రాలు, పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ తమ క్రీడా సముదాయానికి ఎంతో మంది చిన్నపిల్లలు శిక్షణ కోసం వస్తున్నారన్నారు. తాము ప్రతి క్రీడకూ సంబంధించి ప్రత్యేక శిక్షకులను నియమించి చిన్నారులకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నామన్నారు. వారిలోని ప్రతిభకు కొలమానంగానే ఈ పోటీలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు ఆది, ప్రేమ్‌కుమార్, నాగరాజు తదితరులు పాల్గన్నారు.





బ్యాడ్మింటన్ , స్కేటింగ్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

పీఆర్ ఇన్‌చార్జి ఎస్ఈగా అమరనాథరెడ్డి

చిత్తూరు(వ్యవసాయం), డిసెంబర్ 31: పంచాయతీరాజ్ ఇన్‌చార్జి ఎస్ఈగా అమరనాథరెడ్డిని నియమిస్తూ సీఈ వెంకటేశ్వరరావు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ ఎస్ఈగా పనిచేస్తున్న వేణుగోపాల్ ఆదివారం పదవీ విరమణ చెందారు. దీంతో ఆయన స్థానంలో చిత్తూరు ప్రాజెక్ట్స్ విభాగ ఈఈ అమరనాథరెడ్డిని నియమించారు. ఎస్ఈ పీఏగా పనిచేస్తున్న అక్బర్ పదవీ విరమణ చెందారు. ఆయన స్థానంలో ఇంకా ఎవరినీ నియమించలేదు. కాగా, ఈ పోస్టుకు ముగ్గురు డీఈఈలు పోటీ పడుతుండగా, వీరిలో ఒకరు నియమితులయ్యే అవకాశం ఉంది.

మూడు మైనారిటీ కస్తూర్బా పాఠశాలల మంజూరు

కుప్పం, డిసెంబరు 31 : జిల్లాలో మైనారిటీల కోసం మూడు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు సీఎం వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ తెలిపారు. మంజూరు పత్రాలను రాజధాని అమరావతి నుంచి తాను తీసుకొచ్చినట్లు చెప్పారు. కుప్పం, కలికిరి, మదనపల్లె మండలాలకు ఒక్కొక్కటి చొప్పున మంజూరైనట్లు పేర్కొన్నారు. ఆయా మండలాల తహసీల్దార్‌లు ఈ విద్యాలయాల స్థాపన కోసం 4 నుంచి 5 ఎకరాల స్థలాన్ని గుర్తించి జనవరి 5వ తేదీలోగా సర్వశిక్షా అభియాన్‌ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్‌కు వివరాలు అందజేస్తారన్నారు. ఈ పాఠశాలలు 2018-2019 విద్యా సంవత్సరానికి ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

జన్మభూమిలో 3వేల మందికి డ్రిప్

» వాటా సొమ్ము చెల్లించిన రైతులకు పరికరాలు

» ఏపీఎంఐపీ పీడీ విద్యాశంకర్

చిత్తూరు కలెక్టరేట్, డిసెంబరు 31: జిల్లావ్యాప్తంగా మంగళవారం నుంచి ప్రారంభమయ్యే జన్మభూమి గ్రామసభల్లో 3 వేల మంది రైతులకు డ్రిప్ యూనిట్లు మంజూరు చేయనున్నారు. రోజుకు 300 వంతున పంపిణీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ విద్యాశంకర్ పేర్కొన్నారు. జిల్లాలో లక్ష హెక్టార్లకు డ్రిప్ మంజూరు లక్ష్యంగా అధికార యంత్రాంగం పనిచేస్తోంది. వాస్తవ లక్ష్యంలో ఇప్పటి వరకు 16 వేల హెక్టార్లకు డ్రిప్ యూనిట్లు మంజూరు చేశారు. అయినప్పటికీ జన్మభూమి కార్యక్రమంలో అదనంగా 3 వేల హెక్టార్లకు యూనిట్లు మంజూరు చేయనున్నారు. గ్రామసభల్లో రైతులకు అందిస్తున్న సేవలు, డ్రిప్ ఇరిగేషన్ ప్రయోజనాలపై ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. అక్కడే రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించి డ్రిప్ యూనిట్ల మంజూరుకు రిజిస్ట్రేషన్లు చేస్తారు. రైతులు తమ వాటా సొమ్ము చెల్లించిన వెంటనే అక్కడికక్కడే యూనిట్లు మంజూరు చేస్తారు. మొత్తం మీద జన్మభూమి సభలు పూర్తయ్యేలోగా పరికరాలను పంపిణీ చేస్తారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
APEWIDC, KADAPA CIRCLE
" ap eprocurement Tender Notice "

Short Tender NIT No's 415/SE/APEWIDC/KDP/D2/2017-18, Dt : 30.12.2017

Short Tenders are invited from contractors for NIT No.415/SE/APEWIDC/KDP/D2/2017-18, **Dt: 30.12.2017** for the works " 1) Construction of **Parade Salute Stage and Spectators Gallery in the Parade Grounds at District Training Centre at Chittoor** - Est Cost :25.00 Lakhs.

Starting Date : 02.01.2018, 03.00 P.M &
Last Date of receipt of tender : **09.01.2018** upto 04.00 PM.
NOTE : For further details can be viewed at **https://tender.apeprocurement .gov.in or Contact Cell : (77022 02019)**

SD//. P.Prathap Reddy
SUPERINTENDING ENGINEER (FAC), APEWIDC, KADAPA.

శ్రీ కాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానము
శ్రీకాళహస్తి :: చిత్తూరు జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంటు కమ్ సీల్డు టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. HS/9657/2017 తేది : 31-12-2017

శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానము, శ్రీకాళహస్తి, చిత్తూరు జిల్లా దేవస్థానము శానిటరీ విభాగమునకు అవసరమైన పారిశుద్ధ్య సామాగ్రి సరఫరా చేయుటకు గాను **'ఇ-ప్రొక్యూర్‌మెంట్ కమ్ సీల్డు టెండరు'** ద్వారా పని అప్పగించిన నాటి నుండి ఒక సంవత్సర కాలమునకు టెండర్లు పిలువబడుచున్నవి. బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడింగ్ ప్రారంభపు తేది 01-01-2018 ఉదయం 10.00 గంటల నుండి బిడ్ డాక్యుమెంటు ముగింపు తేది మరియు సమయము 10-1-2018 మధ్యాహ్నం 3.00 గంటలకు వరకు మాత్రమే. ఇతర వివరముల కొరకై **www.apeprocurement.gov.in website** ను చూడగలరు మరియు సెల్ నెం. **94928 58745** లను సంప్రదించవచ్చును.

సం/- డి. భ్రమరాంబ, కార్యనిర్వహణాధికారిణి



సీహెచ్‌వోకు సన్మానం

మునిరత్నం సేవలు ఆదర్శనీయం

పూతలపట్టు, డిసెంబరు 31: స్థానిక పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మునిరత్నం సేవలు ఆదర్శనీయమని రుయాస్పత్రి డిప్యూటీ ఆర్‌ఎంవో మునిరత్నం అన్నారు. ఆదివారం స్థానిక సప్తగిరి హోటల్‌లో మునిరత్నం పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఏవో అరుణాచలం, వైద్యులు మహాలక్ష్మి, పద్మజ, జశ్వంత్, చందన, నాయకులు శివయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

జన్మభూమి సభలను విజయవంతం చేయాలి

తవణంపల్లె/పెనుమూరు/యాదమరి/పాలసముద్రం/గంగాధరనెల్లూరు/పాకాల, డిసెంబర్ 31: జన్మభూమి గ్రామ సభలను విజయవంతం చేయాలని ఎంఈవో శంకరయ్య పిలుపునిచ్చారు. ఆదివారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన హెచ్‌ఎంలతో మాట్లాడుతూ జన్మభూమి సభల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలని ఆదేశించారు. 5వతేది నిర్వహించే విద్యావికాసం అంశానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీఆర్పీలు పాల్గొన్నారు.

జన్మభూమి సభలను విజయవంతం చేయాలని పెనుమూరు తహసీల్దారు రవి, ఎంపీడీవో పార్వతమ్మ తెలిపారు. 2న మండలంలోని కేసీపల్లె, తిరివిరెడ్డిపల్లె, తాటిమాకులపల్లె, 3వతేది చార్వాకానిపల్లె, గుడ్యానంపల్లె, గుంటిపల్లె, 4న మోపిరెడ్డిపల్లె, కావూరివారిపల్లె, సాయిరెడ్డిపల్లె, 5వతేది పులికల్లు, సాతంబాకం, గంగుపల్లె, 6వతేది కలవకుంట, గుత్తావాండ్ల ఊరు, సీఆర్‌కండిగ, 7వతేది చిన్నకలిగిరి, కలిగిరి, నంజరపల్లె, 8వతేది ఎల్‌కేపీఊరు, చింతపెంట, 9వతేది రామకృష్ణాపురం, చిప్పారపల్లె, 10వతేది కత్తిరెడ్డిపల్లె, పెనుమూరులో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

జన్మభూమి కార్యక్రమంలో ఉపాధ్యాయులు చురుగ్గా పాల్గొనాలని ఎంఈవో జయప్రకాష్ పిలుపునిచ్చారు. యాదమరిలో ఆయన హెచ్‌ఎంలతో మాట్లాడుతూ కార్యక్రమ సజావు నిర్వహణకు ప్రతి పంచాయతీకి హెచ్‌ఎంను జన్మభూమి కో-ఆర్డినేటర్‌గా నియమిస్తున్నట్లు తెలిపారు.







తవణంపల్లెలో మాట్లాడుతున్న శంకరయ్య - పాకాలలో ప్రసంగిస్తున్న బాబ్జీ - యాదమరిలో జయప్రకాష్ ప్రసంగం

జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఉపాధ్యాయులు సహకరించాలని ఎంఈవో రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. పాలసముద్రం ఎంఆర్సీ కార్యాలయంలో ఆయన హెచ్‌ఎంలతో మాట్లాడుతూ జన్మభూమి సభలు ముగిసేంత వరకు ఎవరూ సెలవు పెట్టరాదని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు దేవయ్య, ఏలుమలై, దేవేంద్ర, సుబ్రహ్మణ్యం నాయుడు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జన్మభూమి సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గంగాధరనెల్లూరు ఎంపీడీవో శైల కోరారు. 2న బాలగంగనపల్లె, వింజం, వీరకనెల్లూరు, 3వతేది కొండేపల్లె, కోటాగరం, నెల్లేపల్లె, 4వతేది అగరమంగళం, వేపంజేరి, చిన్నవేపంజేరి, 5న బంగారెడ్డిపల్లె, వరత్తూరు, ముక్కళత్తూరు, 6న ఆత్మకూరు, కడపగుంట, ఎల్లాపల్లె, అంబోధరపల్లె, 7న తిరువీధి కుప్పం, పాతవెంకటాపుం, కొత్తవెంకటాపురం, మహదేవమంగళం, 8న పాతపాళ్యం, తూగుండ్రం, పెద్దకాల్వ, 9న వేల్కూరు, కలిజవేడు, వెజ్జుపల్లె, 10న పాపిరెడ్డిపల్లె, నందనూరు, పాచిగుంట, బుక్కాపట్నం, 11న కొట్రకోన, గంగాధరనెల్లూరు పంచాయతీల్లో సభలు జరుగుతాయని చెప్పారు.

జన్మభూమి గ్రామసభల్లో ఉపాధ్యాయులు పాల్గొనాలని ఎంఈవో బాబ్జీ కోరారు. పాకాల ఎమ్మార్సీలో ఆయన హెచ్‌ఎంలతో మాట్లాడుతూ.. పాఠశాలల్లో మౌళిక వసతులు, విద్యా వికాసం తదితర అంశాలపై సభల్లో వివరించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్.లక్ష్మయ్య, విజయ్‌కుమార్, రామమూర్తి, సీఆర్పీలు ప్రకాష్‌రెడ్డి, శ్రీనివాసులు, మునికృష్ణ, జ్యోతి, శివకుమారి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

పాకాల, డిసెంబర్ 31: రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బోయపాటి నాగరాజ నాయుడు కోరారు. ఆదివారం స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో ఆయన మాట్లాడుతూ పంటల సాగులో రైతులు ఆధునిక పద్ధతులను పాటించి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. సబ్సిడీ డ్రిప్, యంత్ర పరికరాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నటరాజ, మండల ఉపాధ్యక్షుడు డి.మోహన్ నాయుడు, నాయకులు రమేష్, చెంగయ్య, కమలానంద్, జయదేవ్, చందు, రాఘవ తదితరులు పాల్గొన్నారు.



నాగరాజను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

తాగునీటి పనులకు రూ.89.20 లక్షల మంజూరు

గంగాధరనెల్లూరు, డిసెంబర్ 31: ఎస్సీ, ఎస్టీసబ్‌ప్లాన్ ద్వారా మండలంలో 7వేర్వేరు గ్రామాల్లో తాగునీటి సౌకర్యం పనులకు గాను ప్రభుత్వం రూ.89.20 లక్షలను మంజూరు చేసిందని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వరమ్మ తెలిపారు. ఆమె మాట్లాడుతూ టెండ ర్లు పూర్తి కాగానే పనులను ప్రారంభిస్తామన్నారు. తూగుండ్రం పంచాయతి ఆరిమాకులపల్లె దళితవాడలో ట్యాంకు నిర్మాణం, విద్యుత్ మోటారు, పైపులైన్ల పనులకుగాను 17లక్షలు, తొప్పనపల్లె ఆదిఆంధ్రవాడలో కొత్తబోరు, మోటారు, పైపుపనులకు గాను 7.50 లక్షలు, ముక్కలత్తూరు పంచాయతి నాసంపల్లె దళితవాడకు బోరు, మోటారు, పైపులైన్ల పనులకు రూ.18 లక్షలు, జీడీ నెల్లూరు పంచాయతి రామానాయుడుపల్లెకు కొత్త ట్యాంకు, బోరు, మోటారు, పైపులైను పనులకుగాను రూ.18 లక్షలు, కడపగుండ పంచాయతి మూర్తినాయనిపల్లెకు రూ.11 లక్షలు, పాచిగుంట మిట్టదళితవాడకు రూ.8,50 లక్షలు, బాలగంగనపల్లె పంచాయతి వేట్కూర్ దళితవాడకు రూ.8.50 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు.

అప్పుల బాధలు భరించలేక వ్యక్తి ఆత్మహత్య

తవణంపల్లె, డిసెంబర్ 31: అప్పుల బాద భరించేలక మండలానికి చెందిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్‌ఐ ఉమామహేశ్వరరావు వివరాల మేరకు.. మండలంలోని ఎగువ వెంకటాపురానికి చెందిన మురళి(54) కుటుంబ పోషన నిమిత్తం పలువురు వద్ద అప్పులు చేశాడు. కొంతకాలంగా రుణదాతల నుంచి ఒత్తిళ్లు అధికమయ్యాయి. దీంతో మూడురోజుల కిందట ఇంటి నుంచి వెళ్లిన ఆయన తిరిగి రాలేదు. ఆదివారం గ్రామ కోళ్ళఫారం సమీపంలోని మామిడితోటలో మురళి ఉరి వేసుకొని మృతిచెంది ఉండడం స్థానికులు గుర్తించారు. మృతుడి కుమారుడు మనోజ్ కుమార్ తన తండ్రి అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



సందడి.. సందడిగా

చిత్తూరు కల్చరల్, డిసెంబర్ 31: నగరంలో న్యూ ఇయర్ సందడి మొదలైంది. గత సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది నూతన సంవత్సరాది వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. దీంతో ఆదివారం నగరంలోని దుకాణాలన్నీ కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. గత ఏడాది పెద్దనోట్లు రద్దు కావడంతో నగదు కొరతతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అవన్నీ మరచి ఈ మారు న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. కాగా, పలువురు పండితులు ఇంగ్లీష్ సంవత్సర వేడుకలు మనకెందుకన్న వాదన తెరపైకి తెచ్చారు. ఉగాది మాత్రమే తెలుగు సంవత్సరమని చెబుతున్నారు. దేవాదాయశాఖ కూడా ఆలయాల్లో న్యూ ఇయర్ వేడుకలు జరపకూడదని ఆదేశాలు జారీ చేసింది. వేడుకలకు అలవాటైన ప్రజలు ఇప్పటికిప్పుడు మానుకోవాలంటే కష్టమేనంటున్నారు. జనవరి 1న ఉదయాన్నే కొత్తబట్టలు ధరించి ఆలయాలకు వెళ్ళి దైవదర్శనం చేసుకోవడం అలవాటు. 31న అర్ధరాత్రి నుంచే కేక్ కట్ చేసేందుకు దుకాణాల వద్ద బారులు తీరారు. తమకు ఇష్టమైన వాళ్ళకు శుభాకాంక్షలు చెప్పేందుకు బొకేలు, పూల కొనుగోళ్లలో మునిగారు. దీంతో నగరంలోని చర్చివీధి తదితర ప్రాంతాలు జనం రద్దీతో కిటకిటలాడాయి.



చర్చివీధిలో బొకేలు, పూల కొనుగోళ్లలో జనం బిజీ

చిత్రలేఖన పోటీల్లో కాణిపాకం బాలికల ప్రతిభ

ఐరాల(కాణిపాకం), డిసెంబర్ 30: కర్నూల్ జిల్లా నంద్యాలలో ఇటీవల కోటేష్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయస్థాయి చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఇందులో కాణిపాకం జడ్పీ హైస్కూల్ బాలికలు ప్రతిభ చూపి బంగారు పతకాలు సాధించారు. వీరిలో ఉజ్వల, కేవీమౌనిక, బి.డి.స్మిత, ఎం.కావ్య ఉన్నారు. మరో 16 మంది విద్యార్థులు ప్రశంసాపత్రాలను పొందినట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం మీనాకుమారి తెలిపారు. విద్యార్థులు పట్టుదలతో రాణించి మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ప్రతిభ చూపిన విద్యార్థులు, ఆర్ట్‌మాస్టర్ దామోదరాచారిని ఆదివారం హెచ్‌ఎంతోపాటు బిల్డింగ్ కమిటీ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు సన్మానించారు.

వార్తలు

కార్పొరేటర్ సహదేవన్‌కు మాతృవియోగం



జయమ్మ మృతదేహానికి నివాళులు

చిత్తూరు అర్బన్, డిసెంబరు 31: నగర పరిధిలోని 50వ డివిజన్ కార్పొరేటర్ సహదేవన్‌కు మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి జయమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతిచెందింది. దీంతో జయమ్మ మృతదేహానికి ఎమ్మెల్సీ దొరబాబు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పులివర్తినాని, మేయర్ కటారి హేమలత, డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ముస్తాబైన ఆలయాలు

పాలసముద్రం, డిసెంబర్ 31: నూతన సంవత్సర వేడుకలకు మండలంలోని ఆలయాలు, భజన మందిరాలు సుందరంగా ముస్తాబయ్యాయి. నిర్వాహకులు ఆలయాలను విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. సోమవారం ఉదయం నుంచే స్వామికి ప్రత్యేక అభిషేకం, పూజలను నిర్వహించనున్నారు. తరలి వచ్చే భక్తులకు క్యాలెండ్లు, ప్రసాదాల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాన కూడళ్ల వద్ద పెద్దపెద్ద స్వాగత బ్యానర్లనూ ఏర్పాటు చేశారు.

సంక్షేమ నిధులను తరలిస్తే ఉద్యమమే

కార్మిక సంఘ నేత శ్రీరాములు



సభలో మాట్లాడుతున్న గుణశేఖర్‌రెడ్డి

గంగాధరనెల్లూరు, డిసెంబరు 31: భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులను ప్రభుత్వం తరలిస్తే పోరాటం తప్పదని కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.శ్రీరాములు హెచ్చరించారు. ఆదివారం స్థానిక భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కార్మికుల పోరాటం ఫలితంగా 2007లో ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసిందన్నారు. 55 ఏళ్ళు నిండిన ప్రతి కార్మికుడికీ రూ.3 వేల పింఛను ఇవ్వాలని కోరారు. ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలనీ, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గుర్తింపు పొందిన సంఘాల సభ్యులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో సర్పంచ్ గుణశేఖర్‌రెడ్డి, ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు నాగరాజన్, నాయకులు మణి, గోపీనాథ్, విజయకుమార్, ఉమాపతి, గజేంద్రబాబు, బాలాజీరావు, రఘు, జలంద్రన్, కృష్ణమూర్తి, జయరామ మొదలి, రవి, కోదండయ్య, సంతోష్ పాల్గొన్నారు.

6, 7 తేదీల్లో మాదిగల సదస్సు

చిత్తూరు, డిసెంబరు 31: ఈనెల 6, 7 తేదీల్లో నాగార్జునసాగర్‌లో జరిగే మాదిగల సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి వరదరాజులు పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని ఆ సంఘ కార్యాలయంలో సదస్సు పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరదరాజులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఏళ్లుగా పోరాటాలు చేసి నష్టపోయామన్నారు. కార్యక్రమంలో నాయకులు మార్కొండయ్య, దాసరిచంద్ర, ప్రసాద్, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

వార్తలు

2017 సంతృప్తి నిచ్చింది

ఎమ్మెల్యే సత్యప్రభ



2017 ఏడాది అన్ని విధాలా సంతృప్తినిచ్చినట్లు ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ పేర్కొన్నారు. సంవత్సర కాలంలో ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజలకు చేర్చినట్లు చెప్పారు. వందశాతం ఓడీఎఫ్ లక్ష్యాలను పూర్తి చేశామన్నారు. నగర సుందరీకరణలో భాగంగా గంగినేని చెరువును ఆధునీకరించినట్లు గుర్తుచేశారు. నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో సుఖసంతోషాలతో ఉండాలని కోరుతున్నట్లు ఆమె చెప్పారు.

సుఖసంతోషాలతో ఉండాలి

ఎమ్మెల్యే నారాయణస్వామి



నూతన సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని జీడీనెల్లూరు ఎమ్మెల్యే నారాయణస్వామి పేర్కొన్నారు. బడుగు, బలహీనవర్గాల పిల్లలు విద్యావంతులై ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు ఆచరణకు అమలు కాని హామీలిచ్చి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఎన్టీఆర్ జలాశయానికి చెరువుల అనుసంధానం పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరందించాలని పేర్కొన్నారు.

పార్టీలకతీతంగా అభివృద్ధి ఏదీ?

ఎమ్మెల్యే సునీల్ కుమార్



కొత్త సంవత్సరంలో ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుతున్నట్లు పూతలపట్టు ఎమ్మెల్యే సునీల్‌కుమార్ చెప్పారు. జిల్లాలో చెప్పుకోతగ్గ అభివృద్ధి జరగలేదని గుర్తుచేశారు. పార్టీలకతీతంగా అభివృద్ధి చేయాలని కోరినా ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారపక్షం కుట్రపూరితంగా వ్యవహరించాలని చూస్తే పోరాటం చేస్తామని హెచ్చరించారు.

ఏఎస్ఐ అల్లాస్వామి మృతికి అధికారుల సంతాపం



చిత్తూరు క్రైం, డిసెంబరు 31: ఎస్పీ బంగ్లా సమీపంలోని కమాండ్ కంట్రోల్ కేంద్రంలో ఏఎస్ఐగా పనిచేస్తున్న అల్లాస్వామి ఆదివారం మృతిచెందారు. అంకిత భావంతో విధులను నిర్వర్తిస్తూ సేవలందించిన ఏఎస్ఐ మృతి తీరని లోటని పోలీసు అధికారుల సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆయన మృతికి ఎస్పీ రాజశేఖర్ బాబు, ఏఆర్ ఏఎస్పీ రాధాకృష్ణ, డీఎస్పీలు రామ్‌కుమార్, సుబ్బారావు తదితరులు తమ సంతాపం తెలిపారు.

కంపు నడుమ బతికేదెట్లా?

అధ్వానంగా నగర కాలనీలు

చిత్తూరు సెంట్రల్/చిత్తూరు విద్య, డిసెంబర్ 31: స్వచ్ఛభారత్ పేరిట పారిశుధ్య నిర్వహణకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోంది. అయితే నగరంలోని పలు కాలనీలు దుర్గంధం నడుమ కొట్టుమిట్టాడుతున్నాయి. స్థానిక గిరింపేట పగడమానువీధి మిషన్ సందులో డ్రైనేజీ కాలువ పనులు ఆగడంతో జనం ఇబ్బంది పడుతున్నారు. పిచ్చిమొక్కలు ఏపుగా పెరగడంతో మురుగునీరు నిలిచిపోయి కంపు వాతావరణం నెలకొంది. దోమలు, విషపురుగుల బెడదతో స్థానికులు బెంబేలెత్తుతున్నారు. ఇక ఇరువారం నుంచి బైపాస్‌రోడ్డు, వళ్లియప్పనగర్, డెయిరీ, గిరింపేట మీదుగా వెళ్లే గంగినేనిచెరువు ప్రధాన కాలువ ఆక్రమణలకు గురైంది. ఇక రామ్‌నగర్ కాలనీలోనూ పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. వీధుల్లో చెత్తాచెదారం పేరుకుపోయి భరించరాని కంపుకొడుతోంది. కొద్దిరోజులుగా ఇదే పరిస్థితి ఉన్నా పట్టించుకునే వారు లేరు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు స్పందించి పారిశుధ్య నిర్వహణకు చొరవ చూపాల్సి ఉంది.



పగడమానువీధి మిషన్ సందులో డ్రైనేజీల దుస్థితి



రామ్‌నగర్ కాలనీలో పేరుకున్న చెత్తాచెదారం

నోరూరిస్తున్న కేక్‌లు

చిత్తూరు(విద్య), డిసెంబరు 31: నూతన సంవత్సర వేడుకలను నగర యువత సిద్ధమైంది. ఆదివారం అర్ధరాత్రి నుంచి సంబరాలకు పెద్దలు, పిల్లలు ఏర్పాట్లు చేసుకున్నారు. స్నేహితులు, బంధువుల నడుమ కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకోవాలన్న ఉత్సాహం అందరిలో నిండింది. దీంతో అధికశాతం కేక్‌ల కొనుగోలుకు మొగ్గు చూపడంతో ఏ బేకరీ వద్ద చూసినా రద్దీ నెలకొంది. సైజుల వారీగా (కిలోలు) కేక్‌లను ఆర్డర్ ఇవ్వడంతో వారీగా సిద్ధంగా ఉండడంతో యువత పోటాపోటీ కొనుగోలు చేశారు. పిస్తా, బ్లాక్ ఫారెస్ట్, పైనాపిల్, బటర్‌స్కాచ్, స్ట్రాబెర్రీ, వెనిల్లా, ప్లెయిన్, కూల్ కేకుల విక్రయాలు అధికంగా జరిగాయి. వీటి ధరలు రూ.200 నుంచి ఉండగా, రకాల వారీగా రూ.400కూ విక్రయించారు. డిమాండ్ దృష్ట్యా అధికశాతం ముందస్తుగా ఆర్డర్లు ఇవ్వడంతో ఆ మేరకు బేకరీల యజమానులు కేక్‌లను సిద్ధం చేశారు. నగర పలమనేరు రోడ్డులోని స్వామి బేకరీకి పెద్దఎత్తున ఆర్డర్లు వచ్చాయి. దాదాపు పది మందికిపైగా సిబ్బంది వీటి తయారీలో మునిగారు. సైజుల వారీగా సిద్ధం చేసి విక్రయాలకు ఉంచారు.



చాక్లెట్లు, స్వీట్లకు కూడా..

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని చాక్లెట్లు, స్వీట్లకు డిమాండ్ పెరిగింది. బేకరీలు, స్వీట్ స్టాళ్ల వద్ద ప్రత్యేక షామియానాలు వేసి విక్రయించారు. హోల్‌సేల్ ధరలకు వీటిని విక్రయించడంతో కొనుగోళ్లకు జనం ఎగబడ్డారు.

ఐకమత్యంతోనే బడుగుల అభివృద్ధి: బీఎస్పీ

చిత్తూరు లీగల్, డిసెంబరు 31: ఐకమత్యంతోనే బడుగుల అభివృద్ధి సాధ్యమని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి మల్లకుంట జగపతి అన్నారు. నగరంలోని ప్రైవేటు హోటల్‌లో ఆదివారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ... బీఎస్పీ అధినేత మాయావతి జన్మదిన వేడుకలను ఈనెల 15న బంగారుపాళ్యంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. బహిరంగ సభను జయప్రదం చేసి బడుగుల సత్తా నిరూపించాలని పిలుపునిచ్చారు. అనంతరం జగపతి ఫౌండేషన్ డైరీలను ఆయన పంపిణీ చేశారు. సమావేశంలో బీఎస్పీ నాయకులు ఆర్జే మల్లికల్ సిద్ధయ్యమూర్తి, నంద, ప్రభాకర్, గోవింద్, విజయమోహన్, చెంగల్రాయులు, బాబు, నాగేశ్వరరావు, బి.వి.రమణ, నరసింహులు, సురేంద్ర, భరత్‌బాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



నాయకులకు పార్టీ డైరీ పంపిణీ చేస్తున్న జగపతి

రజనీ అభిమానుల సంబరాలు

చిత్తూరు, డిసెంబరు 31: తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ కొత్త పార్టీ పెడతానని ప్రకటించడంపై ఆదివారం నగరంలో ఆయన అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. రజనీ అభిమానుల సంఘం గౌరవాధ్యక్షుడు బుల్లెట్ అప్పు ఆధ్వర్యంలో యువకులు గాంధీ విగ్రహం వద్ద బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. అప్పు మాట్లాడుతూ తమిళనాడులోని ప్రత్యేక పరిస్థితుల కారణంగా రజనీ పార్టీ పెడతానని ప్రకటించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో రజనీ అభిమానులు శరవణ, రజినీబాబు, జైబాలాజీ, కాణిపాకం గౌతం, టైలర్ జగ్గా తదితరులు పాల్గొన్నారు.



స్వీట్లు పంచుతూ రజనీ అభిమానుల సంబరాలు

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

చిత్తూరు కల్చరల్, డిసెంబరు 31: స్థానిక రాములగుడి వీధిలోని జైన్ ప్రార్థనా మందిరంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఈ సందర్భంగా జైన్ సంఘం అధ్యక్షుడు సుభాష్ జైన్ మాట్లాడుతూ ప్రతి నెలా నాలుగో ఆదివారం ఉచిత శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో ఎంపికైన రోగులకు చెన్నై శంకరా కంటి వైద్యశాలలో ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని చెప్పారు. కాగా, శిబిరంలో 145 మంది రోగులకు పరీక్షలు నిర్వహించగా, 67 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో జైన్ సంఘం ప్రతినిధులు ప్రేమ్‌జైన్, సునీల్‌జైన్, కమలేష్‌జైన్, ఆనంద్‌జైన్, లలిత్‌జైన్, సాగర్‌జైన్, విశాల్, నర్పత్, విపిన్, పంకజ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.



రోగులకు వైద్య పరీక్షలు

పెద్దాస్పత్రిలో స్ట్రెచర్ కూడా కరువే

ఇబ్బంది పడుతున్న రోగులు

చిత్తూరుక్రైం, డిసెంబరు 31: పేరుకే పెద్దాస్పత్రి. అపోలో సంస్థ లీజుకు తీసుకున్నా ఇక్కడి సమస్యలు తీరలేదు. అత్యవసర విభాగంలో సిబ్బంది, స్ట్రెచర్లు, వీల్‌ఛైర్ల కొరతతో రోగులు ఇబ్బంది పడుతున్నారు. ఘర్షణ, రోడ్డు ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులు, డెలివరీ కేసుల్లో బాధితులకు అత్యవసర విభాగంలో చికిత్సలు నిర్వహించి వార్డులకు తరలిస్తారు. ఆ సమయంలో నడవలేని వారిని స్ట్రెచర్ లేదా వీల్‌ఛైర్‌పై తీసుకెళ్లాల్సిందే. అయితే వార్డుబాయ్స్, ఎంఎన్‌వోల కొరతతో బంధువులు రోగులను నడిపిస్తూ వార్డులకు తీసుకెళుతున్నారు. ఆదివారం పెనుమూరు మండలం పులికల్లుకు చెందిన జయరామిరెడ్డి తీవ్రగాయాలతో ఆస్పత్రికి వచ్చారు. అత్యవసర విభాగంలో చికిత్సలు జరిపిన వైద్యులు ఆయన్ను ఎంఎస్ వార్డుకు తరలించారు. అక్కడ స్ట్రెచర్ లేక జయరామిరెడ్డిని ఆయన భార్య సులోచన మెల్లగా నడిపిస్తూ వార్డుకు తీసుకెళ్లాల్సి వచ్చింది. ఇకనైనా ఆస్పత్రి ఉన్నతాధికారులు రోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి.



స్ట్రెచర్ లేక భార్య సాయంతో వార్డుకు వెళ్తున్న రోగి

2018 శుభాకాంక్షలు

అందరినీ కలుపుకుని వెళ్ళండి

కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సేవాభావంతో అందరినీ కలుపుకుని వెళ్ళాలి. నేటి పోటీ ప్రపంచంలో యువత మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర,సాంకేతిక రంగాలను అందిపుచ్చుకుని ఉజ్వలభవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. జిల్లా పోలీసు యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలో ఏర్పాటు చేసిన చారిటీవాల్‌కు విరాళాలు అందించాలి. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్ళను దత్తత తీసుకుని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయండి. రోడ్డు ప్రమాదాల నివారణ, ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టడానికి బృహత్తర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. రౌడీయిజాన్ని కూకటివేళ్ళతో అణచివేయడానికి అన్ని చర్యలు చేపడుతున్నాం. **- రాజశేఖరబాబు, ఎస్పీ, చిత్తూరు**



సంక్షిప్త వార్తలు

నేటి నుంచి బీఎస్ఎన్ఎల్
ఉచిత కాల్స్ సమయం మార్పు

తిరుపతి (ఆటోనగర్), డిసెంబరు 31: బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్, బ్రాడ్‌బ్యాండ్, ఫైబర్ నెట్ వినియోగదారుల ఉచిత కాల్స్ సమయం మారినట్లు జీఎం ఎంఎస్ న్యూటన్ తెలిపారు. ఆదివారం వరకు రాత్రి తొమ్మిది నుంచి ఉదయం ఏడు గంటల వరకు ఉచితకాల్స్ వసతి ఉండేదన్నారు. ఈ సమయాన్ని సోమవారం నుంచి రాత్రి 10.30 నుంచి ఉదయం ఆరు గంటల వరకు మార్చినట్లు ఆయన వివరించారు.

రేపు ముక్కంటి ఆలయంలో
ఆరుద్ర ఉత్సవం

● **దర్శన వేళల్లో మార్పు**

శ్రీకాళహస్తి, డిసెంబరు 31: శ్రీకాళహస్తీశ్వరాలయంలో 2వ తేదీ మంగళవారం ఆరుద్ర ఉత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు ఈవో భ్రమరాంబ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆరుద్ర ఉత్సవాలను పురస్కరించుకుని దర్శన వేళల్లో కూడా ఒక రోజు మార్పు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం 3.30 గంటలకు మంగళ వాయిద్యాలు, 3.45కు తిరుమంజనం, గోపూజ, 4.30 గంటలకు సర్వదర్శనం, ప్రథమ కాలాభిషేకం, 5 గంటలకు లింగోద్భవ కాలాభిషేకం (స్వామివారికి మాత్రమే), 5.30 గంటలకు షిష్టలింగ అర్చన నైవేద్య దీపారాధనలు, 7 గంటలకు నటరాజ స్వామి అభిషేకం, పురవీధి ఉత్సవం, 8.30 గంటలకు గొబ్బి ఉత్సవం, 10 గంటలకు ద్వితీయ కాలాభిషేకం, 1.45 గంటలకు నిత్య ఉత్సవం, పరివార దేవతల నైవేద్యం, 2 గంటలకు ఉచ్చి కాలాభిషేకం, 5 గంటలకు ప్రదోష కాలాభిషేకం, రాత్రి 8.30 గంటలకు హరికట్ల ఉత్సవము నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దర్శన వేళ మార్పును భక్తులు గుర్తించాలని ఈవో విజ్ఞప్తి చేశారు.

'జన్మభూమి' అర్జీల డిజిటలైజేషన్

» నియోజకవర్గానికి 2 వేల పింఛన్లు మంజూరు » ఆర్థికేతర అంశాలకు పరిష్కారంలో ప్రాధాన్యం » ప్రతి గ్రామంలో పదిరోజులూ కార్యక్రమాలే

చిత్తూరు కలెక్టరేట్, డిసెంబరు 31: ఐదో విడత జన్మభూమి కార్యక్రమం మంగళవారం నుంచి ఈనెల 11వతేది వరకు నిర్వహించనున్నారు. గత సభలు ఫొటోలు, నివేదికలకే పరిమితమై తూతూమంత్రంగా సాగాయి. దీంతో ఈమారు ప్రజాప్రయోజనం చేకూర్చేలా సభలు జరపాలని సీఎం చంద్రబాబు సంకల్పించారు. ఇందుకు అనుగుణంగా జిల్లాలో జరిగే జన్మభూమి గ్రామసభలను సీఎం, మంత్రులు, ఉన్నతాధికారులు 'లైవ్'లో చూసేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతోపాటు వారు అధికారులు, ప్రజలతో మాట్లాడేందుకు వీలుగా అవసరమైన చోట్ల ప్రత్యేక స్ర్కీన్‌లనూ సిద్ధం చేస్తున్నారు. ఇందుకు గాను మనటీవీ, జన్మభూమి సభల నిర్వహణకు సంబంధించి ఆధునిక టెక్నాలజీని వినియోగించుకోవాల్సి ఉంది. ఈ మేరకు జిల్లాలోని 1363 పంచాయతీల్లో విధిగా టీవీలు, స్ర్కీన్లు ఏర్పాటు చేయాల్సి వస్తోంది.

ఇక అర్జీల డిజిటలైజేషన్...

జన్మభూమిలో ప్రజల నుంచి అందే అర్జీలను సిబ్బంది స్కాన్ చేసి డిజిలజేషన్ చేశాక, ప్రభుత్వ వెబ్‌సైట్‌కు అప్‌లోడ్ చేయాలి. గత సభల్లో అందిన అర్జీలు, పరిష్కరించిన, అపరిష్కృతంగా ఉన్నవి, ఇందుకు గల కారణాలు, ఆర్థికేతర, ఆర్థిక అంశాలకు చెందిన తదితర వాటిపై గ్రామసభలలో అధికారులు వివరించాలి. నిత్యం జరిగే గ్రామసభలలో 5 నిమిషాలు ప్రార్థనా గీతం, పది నిమిషాలు సీఎం సందేశం, ఐదు నిమిషాలు జన్మభూమి ప్రతిజ్ఞ కోసం కేటాయించారు. ఆపై అర గంట అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష, మరో అరగంట



సమాజ వికాసం, కుటుంబ వికాసం, ఎంపిక చేసిన అంశాలపై చర్చ జరుగుతుంది. అనంతరం పింఛన్లు, రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేస్తారు. 15 నిమిషాలు ప్రజాభిప్రాయ సేకరణ, మరో 15 నిమిషాలు గత జన్మభూమిలో అందిన అర్జీల పరిష్కారంపై అధికారులు వివరిస్తారు.

ఆర్థికేతర అంశాల సత్వర పరిష్కారం

ఈమారు జరిగే జన్మభూమి సభల్లో ఆర్థికేతర అంశాలను సత్వరమే పరిష్కరించనున్నారు. జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు వివరాలు, అర్జీల స్వీకరణ తతంగం ఐఏఎస్ అధికారి పర్యవేక్షణలో కొనసాగనున్నాయి. గతంలో మండలం యూనిట్‌గా తీసుకుని ఒక్కోరోజు ఒక్కో గ్రామంలో సభలు జరిగేవి. ప్రస్తుతం ప్రతి గ్రామంలో పదిరోజుల పాటు ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తారు.

28 వేల పింఛన్ల మంజూరు

జిల్లావ్యాప్తంగా 4,03,703 మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరుగుతోంది. కొత్తగా 37 వేల మంది పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కాగా, జన్మభూమి సభల్లో నియోజకవర్గానికి రెండువేల వంతున 28వేల మందికి పింఛన్లు మంజూరు చేయనున్నారు. వీటికి సంబంధించిన మంజూరు పత్రాలను అర్హులకు అధికారులు అందజేస్తారు. కాగా, చిత్తూరు డివిజన్‌కు హెచ్.అరుణ్‌కుమార్, మదనపల్లె డివిజన్‌కు బి.రామారావు, తిరుపతి డివిజన్‌కు హర్షవర్ధన్‌ను ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమ పర్యవేక్షణాధికారులుగా నియమించింది.

శుభాకాంక్షలు తెలిపేందుకు రావద్దు

ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా సోమవారం శుభాకాంక్షలు తెలిపేందుకు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు చిత్తూరుకు రావద్దంటూ కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న ఒక ప్రకటనలో సూచించారు. అధికారులందరూ వారివారి కార్యస్థానాల్లోనే ఉంటూ సోమవారం సాయంత్రంలోగా జన్మభూమి కార్యక్రమాల ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.ఐదవ విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని పండగలా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేసుకోవాలని ఆదేశించారు.

ఇక పాఠశాలలకు గ్రేడింగ్

» ప్రతిభ చూపే విద్యార్థులకు బ్యాటరీ సైకిళ్లు
» చిత్తూరులో ఉత్తమ ఆంగ్ల పాఠశాల ఏర్పాటు
» ప్రణాళిక సిద్ధం చేస్తున్న విద్యాశాఖ

చిత్తూరు(విద్య), డిసెంబరు 31: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం... విద్యార్థుల సంఖ్య పెంచడం... విద్యా ప్రమాణాలపై పిల్లల తల్లిదండ్రుల్లో నమ్మకం కల్గించడం... నాణ్యతతో కూడిన విద్యనందించేందుకు జిల్లా విద్యాశాఖ పటిష్ఠ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే టెన్త్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులకు పాఠశాలల వారీగా ఒక్కో బ్యాటరీ సైకిల్‌ను బహుమతిగా అందజేయనుంది. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ఒక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఉత్తమ ఆంగ్ల పాఠశాలగా తయారు చేయాలని సంకల్పించింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి దీనిని అమలు చేసేందుకు బృహత్తర ప్రణాళిక సిద్ధం చేస్తోంది.

చిత్తూరులో ఉత్తమ పాఠశాల

కార్పొరేట్ వైపు మొగ్గు చూపుతున్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు చేర్చేలా విద్యాశాఖ యంత్రాంగం నడుం బిగించింది. ఇందులో భాగంగా వచ్చే విద్యా సంవత్సరంలో చిత్తూరులో ఉత్తమ ఆంగ్ల ఉన్నత పాఠశాలను విద్యాశాఖ అధికారులు ప్రారంభించనున్నారు.

కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా తీర్చిదిద్దనున్నారు. ఈ మేరకు అన్ని సబ్జెక్టులకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారు. విద్యార్థులు సజావుగా విద్యనభ్యసించేందుకు పాఠశాలలో ఆహ్లాద వాతావరణం కల్పిస్తారు. ఆటస్థలం, గ్రంథాలయం, ప్రయోగశాల తదితర మౌళిక వసతులను సమకూర్చనున్నారు.

పాఠశాలలకు గ్రేడింగ్‌ల కేటాయింపు

పాఠశాలల్లో రోజు వారీ కార్యక్రమాలు తదితర వాటి అమలు తీరును పరిగణనలోకి తీసుకుని అధికారులు గ్రేడింగ్‌లను కేటాయించనున్నారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్య, విద్యా ప్రమాణాలు, పాఠశాల పరిసరప్రాంతాల పరిశుభ్రత, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర పోటీల్లో విద్యార్థుల రాణింపు, మధ్యాహ్న భోజన పథకం పటిష్ఠ అమలు ఇతర అంశాల ప్రాతిపదికగా గ్రేడింగ్‌ల కేటాయింపు జరుగుతుంది.

ఈ మేరకు ఉన్నత పాఠశాలల్లో చదువుతూ ప్రతిభ చూపే టెన్త్ విద్యార్థులకు బ్యాటరీ సైకిళ్లను ఇచ్చి ప్రోత్సహించనున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. తొలుత పదవ తరగతి ఆపై దశల వారీగా ఇతర తరగతి విద్యార్థులకూ బహుమతులను అందించనున్నారు. కాగా, ఒక్కో బ్యాటరీ సైకిల్ కొనుగోలుకు దాదాపు రూ.25వేల వరకు ఖర్చుకానుంది. ఇందుకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యే అవకాశం లేదు. దీంతో ఆయా పాఠశాల పరిధిలోని దాతలు లేదా పూర్వ విద్యార్థుల సహకారంతో వీటిని కొనుగోలు చేసేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది.

న్యూఇయర్‌కు చేపల ఆహ్వానం



కుప్పం, డిసెంబర్ 31 : కుప్పంలో చేపల వ్యాపారులు నూతన ఆంగ్ల సంవత్సరానికి వినూత్న పద్ధతిలో స్వాగతం పలికారు. కుప్పం పట్టణంలోని పలమనేరు- కుప్పం బైపాస్ మార్గంలో ఓవర్ బ్రిడ్జి కూడలి వద్ద చేపల మార్కెట్ నడుస్తుంది. ఆదివారం కావడంతో ఈ ప్రాంతంలో పలువురు వ్యాపారులు ఉదయం నుంచి విక్రయాలు జరిపారు. సోమవారం నూతన సంవత్సరం ప్రారంభమవుతున్న తరుణంలో వారు తమవద్దనున్న చేపలను హ్యాపీ న్యూఇయర్ అనే వాక్యం ఆంగ్ల అక్షరాలలో వచ్చేలా చేపలను పేర్చి ప్రదర్శించారు. చేపలు కొనడానికి వచ్చినవారంతా ఈ న్యూఇయర్ ఆహ్వానాన్ని చూసి చేపల వ్యాపారుల సృజనను అభినందించారు.

ప్రతి భక్తుడికీ వరసిద్ధుడి దర్శనం: ఈవో

ఐరాల(కాణిపాకం), డిసెంబర్ 31: వరసిద్ధుడి ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడికీ స్వామి దర్శనం కలిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ ఈవో పూర్ణచంద్రరావు పేర్కొన్నారు. దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ఆలయంలో నూతన సంవత్సరాది వేడుకలను రద్దు చేసినట్లు గుర్తుచేశారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామని చెప్పారు. తెల్లవారుజామున 3 గంటలకు మూలవిరాట్‌కు అభిషేకం నిర్వహించి భక్తులకు స్వామి దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. వీఐపీలు ఉదయం 6లోపు, సాయంత్రం 6 గంటల తర్వాత స్వామి దర్శనానికి రావాలని కోరారు. రద్దీ దృష్ట్యా సోమవారం స్వామి ఆర్జిత సేవలను రద్దు చేస్తున్నట్లు వివరించారు. భక్తుల కోసం 1.50 లక్షల లడ్డూలు, 10 వేల వడలు, 15 వేల చిత్రాన్నం ప్యాకెట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రసాదాల విక్రయానికి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. తిరుపతి, చిత్తూరు నుంచి కాణిపాకం విచ్చేసే భక్తుల సౌకర్యార్థం ప్రతి 15 నిముషాలకు ఒక బస్సును ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.

ఫిబ్రవరి 8 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

ఏర్పాట్లపై సమీక్షించిన ఈవో భ్రమరాంబ



ఆలయ అధికారులతో సమావేశమైన ఈవో భ్రమరాంబ

శ్రీకాళహస్తి, డిసెంబరు 31 : శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఫిబ్రవరి 8 నుంచి నిర్వహించనున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు సిద్ధం కావాలని ఆలయ కార్యనిర్వహణాధికారి భ్రమరాంబ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆమె శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలన భవనంలో అధికారులు, అర్చకులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ముక్కంటి ఆలయంలో ఫిబ్రవరి 8 నుంచి 21 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా జరపాలని చెప్పారు. శాఖల వారీగా కేటాయించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఇంజనీరింగ్‌శాఖ అధికారులు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఆలయ ఈఈ వెంకటనారాయణ, సంబంధం గురుకుల్, కరుణాస్వామి తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ధూర్జటి కళాప్రాంగణంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు ఆసక్తి గల వారు ఈ నెల 10వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఈవో భ్రమరాంబ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాకారులు తమ దరఖాస్తులను నేరుగా లేదా పోస్టు ద్వారా కాని ముక్కంటి ఆలయ పరిపాలన భవనానికి అందేటట్లు చూడాలన్నారు. గడువు తరువాత వచ్చే దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు.

కాణిపాకంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు

డీఎస్పీ సుబ్బారావు



ఐరాల(కాణిపాకం), డిసెంబర్ 31: నూతన సంవత్సరాదిని పురస్కరించుకొని కాణిపాకం వరసిద్ధుడి దర్శనార్థం వేలాది భక్తులు రానున్నారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు డీఎస్పీ సుబ్బారావు తెలిపారు. ఆదివారం ఆయన పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ.. ఆలయప్రాంతంలో 200 మంది కానిస్టేబుళ్ళు, ఐదుగురు సీఐలు, 15 మంది ఎస్ఐలు, డీఎస్పీతో ఆధ్వర్యంలో నిఘా వేయనున్నట్లు తెలిపారు. చోరీలు, ఘర్షణలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా టోల్‌గేట్ వద్ద వాహనాలను మళ్లిస్తామని సుబ్బారావు చెప్పారు.

ఊరంతా ఒక్కటై వనభోజనం


ఆటల పోటీలలో చిన్నారుల సంబరం (ఫైల్‌ఫొటో)

పెద్ద పండుగగా నిర్వహించే సంక్రాంతి సీజనులో గ్రామాల్లో వనభోజనాలు నిర్వహించడం ఆనవాయితీ. ప్రజలు ప్రతి ఇంటికీ చందా వేసుకొని దగ్గర్లోని ఆలయాలు, మామిడితోపులలో అందరూ కలసి భోజనాలు చేస్తారు. సంవత్సర కాలం పాటు కష్టపడిన రైతులు, కూలీలు, మహిళలు కుటుంబాలతో ఒక్కచోట చేరి ఆనందంగా గడుపుతారు. వనభోజనాల రోజు పొద్దున్నుంచీ ఒకటే సందడి. ఆడవాళ్లకు, మగవాళ్లకు, చిన్నారులకు రకరకాల ఆటల పోటీలను నిర్వహిస్తారు. అంత్యాక్షరి ఆడతారు. విజేతలకు బహుమతులను అందిస్తారు. అమ్మాయిలు చెట్లకు ఊయలలు కట్టి ఊగుతారు. యువకులైతే బావుల్లో, చెరువుల్లో ఈతలతో కాలక్షేపం చేస్తారు. చెట్ల కింద పొయ్యిలు పెట్టి వంటలు వండి అక్కడే వడ్డిస్తారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రోజంతా చెట్లకిందే గడుపుతారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా హాయిగా సేదతీరడం పండగలో ఏటా జరిగే తంతు.

- ఐరాల

[redacted]

1,01,246

- ద్వాదశి రోజున వైకుంఠ ద్వారాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య ఇది
- టీటీడీ చరిత్రలోనే ఓ రికార్డు
- రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తులు తిరుమల పర్యటన ఖరారు చేసుకోవాలి
- టీటీడీ జేఈవో శ్రీనివాసరాజు



తిరుమల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): వైకుంఠ ద్వారాన్ని ద్వాదశి రోజున 1,01,246మంది భక్తులు దర్శించుకున్నారని టీటీడీ జేఈవో శ్రీనివాసరాజు తెలిపారు. టీటీడీ చరిత్రలో ఒక రోజులో ఈ స్థాయిలో సంఖ్య ఎప్పుడూ నమోదు కాలేదని స్పష్టం చేశారు. ఏకాదశి రోజున 74,012మంది దర్శించుకున్నారన్నారు. ఆదివారం ఉదయం ఆలయం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో గరుడసేవ, వైకుంఠ ఏకాదశి, రథసప్తమి, వేసవి, వరుస సెలవులు, క్రిస్మస్ వంటి పర్వదినాల్లో ఊహించని రద్దీ నెలకొంటోందన్నారు. ఈ పరిస్థితులకు అనుగుణంగా తిరుమల పర్యటనను భక్తులు ఖరారు చేసుకోవాలని సూచించారు. గడిచిన సంవత్సరాలతో పోలిస్తే ఈ దఫా వైకుంఠ ఏకాదశి ముందురోజున 40వేల మంది అదనంగా వచ్చారన్నారు. దీంతో ఆరు కిలోమీటర్ల మేర క్యూలైన్లలో భక్తులు వేచి ఉండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. అందుకు దీటుగానే దర్శనం చేయించి రికార్డు సృష్టించామన్నారు. ఈవోసహా ఎనిమిది మంది ఉన్నతాధికారులు, సిబ్బంది రాత్రింబవళ్లు పనిచేయడం వల్లే సాధ్యమైందని అభిప్రాయపడ్డారు. ఈ రెండ్రోజులు వెండివాకిలి వద్ద ఓ భాగం లోనికి, మరో భాగంలో వెలుపలకు పంపే విధానం విజయవంతంగా నడిపామన్నారు. అందువల్లే విశేష సంఖ్యలో భక్తులకు దర్శనం సాధ్యమైందన్నారు. కొన్ని నెలల క్రితం వ్యవస్థీకృతమైన మార్పులతో భక్తులకు బయట క్యూలైన్లో ఇబ్బంది తప్ప ఆలయం, కంపార్టుమెంట్లలో ఎటువంటి సమస్యలు తలెత్తలేదన్నారు. టీటీడీ భక్తులకు ఎన్నడూ లోటులేకుండా సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ఏకాదశి రోజున మూడు గంటల పాటు భక్తులకు ఇబ్బందులు ఎదురైన విషయం వాస్తవమేనన్నారు. ఆ సమయంలో అన్నపానీయాలు అందని భక్తులు మన్నించాలని కోరారు. సీఎం చంద్రబాబు సూచన మేరకు ఆ రెండు పర్వదినాల్లో దాదాపు లక్షా 72వేల మంది సామాన్యులు శ్రీవారితోపాటు వైకుంఠ ద్వారాన్ని దర్శించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇక రద్దీ క్రమబద్ధీకరణకు రూ.300టికెట్లపై ప్రత్యేక దర్శనం, దివ్యదర్శనంలో స్లాట్ విధానం ఇప్పటికే అమల్లో ఉందన్నారు. మార్చి రెండో వారంలో సర్వదర్శనంలోనూ టైమ్ స్లాట్ విధానం శాశ్వతంగా అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు.

రికార్డు నృత్యం

అలరించిన 'హిడెన్ ఐడల్' భరతనాట్య ప్రదర్శన



తిరుపతి (టీటీడీ), డిసెంబరు 31: తిరుపతి జీవకోనలోని విశ్వం విద్యాసంస్థలో ఆదివారం గిన్నిస్ రికార్డు కోసం ఏర్పాటు చేసిన 'హిడెన్ ఐడల్' భరతనాట్య ప్రదర్శన అలరించింది. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 300మంది కళాకారులు 15 నిమిషాలపాటు తమ భరతనాట్యంతో రైతులు వ్యవసాయంపై చూపే శ్రద్ధను, శ్రమను కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను ఏక కాలంలో ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది దేశాల్లో నిర్వహించారు. మన దేశంలో అయితే ఎనిమిది రాష్ట్రాల్లో ఏర్పాటు చేశారు. ఇటువంటి ప్రదర్శనకు తిరుపతి వేదిక కావడం విశేషమని ఎమ్మెల్యే సుగుణ పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్నింటికి తిరునగరి వేదిక కావాలని ఆకాంక్షించారు. ఎస్వీయూ వీసీ దామోదరం మాట్లాడుతూ.. రైతుల శ్రామిక విధానం నేటి యువతకు ఆదర్శం కావాలని పేర్కొన్నారు. తుడా చైర్మన్ నరసింహయాదవ్ మాట్లాడుతూ రైతు శ్రామిక విధానాన్ని యువ నర్తకీమణులు తమ నృత్యంతో చూపడం ప్రశంసనీయమన్నారు. టీటీడీ ప్రాజెక్టుల ప్రత్యేకాధికారి ముక్తేశ్వరరావు మాట్లాడుతూ రైతు లేనిదే ఏ దేశం మనజాలదన్నారు. ఆంధ్ర, తెలంగాణ నిర్వాహకుడు శరత్ చంద్ర మాట్లాడుతూ.. నృత్యప్రదర్శనకు సహకరించిన టీటీడీ, ఉభయ రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రదర్శన అనంతరం 300 మంది నర్తకీమణులకు అతిథులు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ వైవీఎస్ పద్మావతీ, శ్రీవేంకటేశ్వర డ్యూయల్ డిగ్రీ ప్రత్యేకాధికారి కేఎం భాను, భరతనాట్యం, విశ్రాంత ఆచార్యుడు కె.దేవేంద్ర పిళ్లై, ఎన్.విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసమే చంద్రన్న ప్రజా చైతన్య రథయాత్ర

చిత్తూరు ఎమ్మెల్యే సత్యప్రభ



రథయాత్రను ప్రారంభిస్తున్న సత్యప్రభ మనవడు గోపాలకృష్ణ

తిరుపతి (భవానీనగర్) డిసెంబరు 31: ప్రజల సంక్షేమం కోసమే చంద్రన్న ప్రజా చైతన్య రథయాత్రను ప్రారంభించినట్టు చిత్తూరు ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు. ఆదివారం అలిపిరి పాదాల వద్ద సత్యప్రభ నేతృత్వంలో రథయాత్రను ఆమె మనవడు గోపాలకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం టౌన్ క్లబ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించాక ఎమ్మెల్యే ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో జనరంజకమైన పాలన చేస్తున్నారన్నారు. ఆ ప్రేరణతోనే చంద్రన్న ప్రజా చైతన్య యాత్రను జిల్లాలో ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి పల్లెలోనూ రథయాత్ర ఉంటుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సామాన్యుడికి అర్థమయ్యే రీతిలో ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. తిరుపతి ఎమ్మెల్యే సుగుణ మాట్లాడుతూ రథయాత్ర విజయవంతం కావాలని.. రాష్ట్ర వ్యాప్తంగా కూడా సాగాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ దొరబాబు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నాని, తుడా చైర్మన్ నరసింహయాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి, బుల్లెట్ రమణ, నీలం బాలాజీ, మస్తాన్ నాయుడు, సూరా సుధాకర్ రెడ్డి, సింధూజ, దుడ్డు నాగభూషణం, హేమంత్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

గుప్త నిధుల కోసం..

- తిమ్మాపురం ఆలయంలో తవ్వకాలకు విఫలయత్నం
- స్థానికుల రాకతో పరారైన దుండగులు



తొండవాడ వద్ద శిథిలావస్థలో ఉన్న తిమ్మాపురం దేవాలయం

చంద్రగిరి, డిసెంబరు 31: చంద్రగిరి మండలంలోని తొండవాడ వద్ద శిథిలావస్థలో ఉన్న పురాతన తిమ్మాపురం ఆలయంలో గుప్త నిధుల కోసం తవ్వకాలు చేయడానికి కొందరు విఫలయత్నం చేశారు. మండలంలో ఇటీవల పలుచోట్ల చోరీలు జరుగుతున్నాయి. ఈక్రమంలో తొండవాడలోనూ మూడ్రోజుల కిందట దొంగలు మూడిళ్లలో చోరీలకు యత్నించడంతో ఆ గ్రామంలోనే యువకులు పోలీసుల సహకారంతో రాత్రిపూట గస్తీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం అర్ధరాత్రి తిరుపతి - చంద్రగిరి రహదారిలోని తిమ్మాపురం ఆలయం వద్ద కొందరు వ్యక్తులు సంచరిస్తుండటంతో పహారా కాస్తున్న యువకులు ఆలయం వద్దకు రాగానే వారు పరారయ్యారు. ఆదివారం ఉదయం ఆలయం వద్దకెళ్లి చూడగా.. పసుపు, కుంకమ, నిమ్మకాయలు, తమలపాకులు ఉండటంతో గుప్తనిధుల తవ్వకాల కోసం ప్రయత్నించారన్న నిర్ధారణకు వచ్చారు. ఇక్కడ గతంలోనూ చాలాసార్లు గుప్తనిధుల కోసం తవ్వకాలు జరపడం.. పోలీసులు అరెస్టు చేసిన సంఘటనలు ఉన్నాయి. తిమ్మాపురం ఆలయ గోపురం రాతిగోడలపై అరుదైన శిల్పాలు, దేవుడి ప్రతిమలు ఉన్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఆలయాన్ని పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

వెరైటీ పూలబొకేలు









నెమలి ఆకారంలో పూల బొకే - వినాయక రూపంలో బొకే

తిరుపతి (జీవకోన), డిసెంబరు 31: నూతన ఆంగ్ల సంవత్సరాదికి శుభాకాంక్షలు తెలిపేందుకు వెరైటీ పూలబొకేలు అందుబాటులో ఉన్నాయి. వినూత్న ఆకృతులతో, విదేశీ పుష్పాలతో వీటిని సిద్ధం చేశారు. నెమలి.. వినాయకుని ఆకారం, కనువిందు చేసే వివిధ ఆకృతులతో అందుబాటులో ఉన్నాయి. ఈ ఏడాది థాయ్‌ల్యాండ్, హాలెండ్, గల్ఫ్ తదితర విదేశాలు.. ఊటీ, బెంగళూరు నగరాల నుంచి పుష్పాలను తెప్పించినట్లు తిరుపతి ననగరం తిలక్‌రోడ్డులోని బ్లూపెటల్స్ ఫ్లవరిస్ట్ షోరూమ్ అధినేత సాయికుమార్ తెలిపారు. థాయ్‌లాండ్ నుంచి తెప్పించిన రోజ్ అమేరా పుష్పం విశేషమన్నారు. తాజ్‌రోజ్, డాల్ఫిన్ బ్లూ, హైడ్రాన్‌గియా, కల్లాలిల్లి, ఫైసాయిడ్ యెల్లో, బర్డ్ ఆఫ్ పేరడేజ్, జిప్సోఫలిమా, కౌరినేషన్, అంతురియం వంటి పుష్పాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కాగా, రూ. 100 నుంచి రూ.5వేల వరకు పూలబొకేలు నగరంలో అందుబాటులో ఉన్నాయి.

1, 8 తేదీల్లో గ్రీవెన్స్‌డే రద్దు

చిత్తూరు కలెక్టరేట్, డిసెంబరు 31: జిల్లావ్యాప్తంగా మంగళవారం నుంచి ఐదో విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిర్వహించనున్న విషయం విదితమే. ఈ దృష్ట్యా జనవరి 1, 8తేదీల్లో గ్రీవెన్స్‌డేను రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రద్యుమ్న ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలపై స్థానికంగా జరిగే జన్మభూమి సభల్లో అర్జీలను అందజేయాలని సూచించారు.

నోరూరించే కేకులు



నూతన ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని తిరుపతిలోని బేకరీల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఏ బేకరీ వద్ద చూసినా కేక్‌లు ఆర్డర్ ఇవ్వడం, తీసుకెళ్లడం వంటి దృశ్యాలు కనిపిస్తున్నాయి. వినియోగదారులు అభిరుచికి అనుగుణంగా వివిధ ఆకృతులతో కేకులను తయారు చేశారు.

- తిరుపతి (జీవకోన)

రక్త సంబంధాలు



Panditi Meenakshi pavan
Senior Faculty

ప్రస్తుత పోటీ పరీక్షల్లో రక్తసంబంధాలపై మూడు లేదా నాలుగు ప్రశ్నలు తప్పనిసరిగా ఉంటున్నాయి. వివిధ ప్రశ్నల తీరును అభ్యర్థి సులువుగా అర్థంచేసుకొని స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలనే ఉద్దేశంతో ఈ టాపిక్‌కు సంబంధించి ఐదు విధాల ప్రశ్నలను, వివరణలను అందిస్తున్నాం. ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో అభ్యర్థి నూరు శాతం మార్కులు సాధించడానికి రక్త సంబంధాలపై (fundamentals) పూర్తి అవగాహన అవసరం. కొన్ని ముఖ్య ఫండమెంటల్స్‌ను ఈ దిగువ తెలియజేస్తున్నాం. అభ్యర్థి జాగ్రత్తగా అవగాహన చేసుకొని సమాధానాన్ని గుర్తించాలి.

ఫండమెంటల్స్

1. తల్లి సోదరుడు - మేనమామ
2. మేనమామ భార్య - అత్తయ్య
3. తండ్రి సోదరి - మేనత్త
4. మేనత్త భర్త - మామయ్య
5. భార్య లేక భర్త తండ్రి - మామగారు
6. భార్య లేదా భర్త తల్లి - అత్తగారు

ఈ ఆరు సంబంధాలు చాల జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలి.

తండ్రి సోదరుడు - పెదనాన్న లేదా చిన్నాన్న
తల్లి లేదా తండ్రి కుమారుడు - సోదరుడు
తల్లి లేదా తండ్రి కుమార్తె - సోదరి
తల్లి లేదా తండ్రి ఏకైక కుమారుడు - అతనే (Himself)
తల్లి లేదా తండ్రి ఏకైక కుమార్తె - ఆమెనే (Herself)
తల్లి తల్లి - అమ్మమ్మ
తండ్రి తల్లి - నాయనమ్మ
తల్లి సోదరి - పెద్దమ్మ లేదా చిన్నమ్మ లేదా పినతల్లి
కుమారుని భార్య - కోడలు
కుమార్తె భర్త - అల్లుడు
మేనత్త లేదా మేనమామ కుమారుడు - కజిన్
మేనత్త లేదా మేనమామ కుమార్తె - కజిన్
భర్త లేదా భార్య సోదరి - వదిన లేదా మరదలు
భర్త సోదరుడు - బావ లేదా మరిది
భార్య సోదరుడు - బావమరిది
అన్న భార్య - వదిన
తమ్ముని భార్య - మరదలు
సోదరి భర్త - బావ
మా తాతగారి ఏకైక కుమారుడు - తండ్రి
చెపుతున్న వ్యక్తి పురుషుడు అయినప్పుడు సోదరి కొడుకు - మేనల్లుడు
సోదరి కూతురు - మేనకోడలు
చెపుతున్న వ్యక్తి స్త్రీ అయినప్పుడు సోదరుడి కుమారుడు - మేనల్లుడు
సోదరుడి కుమార్తె - మేనకోడలు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమారుడు - మనవడు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమార్తె - మనుమరాలు

మోడల్ - 1

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలు డైరెక్ట్‌గా గాని అంటే ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, పార్కులో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, రోడ్డుపై వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ రేడియో వింటున్న వ్యక్తిని చూపిస్తూ అని ఈ విధంగా ఇన్‌డైరెక్ట్‌గా గాని ఉంటాయి. కాబట్టి అభ్యర్థి చాల నిశితంగా పరిశీలిస్తూ అవగాహన చేసుకొని పూర్తిగా జాగ్రత్తగా సమాధానం గుర్తించాల్సి వుంటుంది.

1. ఫొటోలో గల ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు" అయిన అజయ్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?
ఎ) తండ్రి బి) కుమారుడు
సి) సోదరుడు డి) ఎవరూకాదు

సమాధానం : (బి)

వివరణ : ప్రశ్నలో అతను అంటే ఫొటోలోని వ్యక్తిగాను, నా అంటే చెపుతున్న వ్యక్తి అజయ్‌గాను భావించాలి.
అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు
నా తల్లి భర్త అంటే అజయ్ తల్లికి భర్త అంటే అజయ్ తండ్రి.
నాతల్లి భర్త కుమార్తె అంటే అజయ్ తండ్రికి కుమార్తె అంటే అజయ్‌కు సోదరి
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుడు అంటే అజయ్ సోదరికి ఏకైక సోదరుడు అజయ్‌యే.
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు అంటే అజయ్‌కు కుమారుడు
కాబట్టి ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు కుమారుడు అవుతాడు.

2. అనిల్‌ను పరిచయం చేస్తూ సునీల్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు" అయితే సునీల్‌కు అనిల్ ఏమవుతాడు?
ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) కజిన్

సమాధానం : (డి)

వివరణ : అతను అంటే పరిచయం అవుతున్న వ్యక్తి అనిల్ నా అంటే పరిచయం చేస్తున్న వ్యక్తి సునీల్.
నా తండ్రి తల్లి అంటే సునీల్ తండ్రికి తల్లి అంటే సునీల్‌కు నాయనమ్మ
నా తండ్రి తల్లి ఏకైన కుమార్తె అంటే సునీల్ నాయనమ్మకు కుమార్తె అంటే సునీల్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు అంటే సునీల్‌కు మేనత్త కుమారుడు అంటే కజిన్.
కాబట్టి సునీల్‌కు అనిల్ కజిన్ అవుతాడు.

3. రేడియో వింటున్న ఒక బాలుని చూపిస్తూ అవినాష్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లికి తల్లి కుమారునికి ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు" అయిన అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి ఏమవుతాడు?
ఎ) మేనల్లుడు బి) మనవడు
సి) సోదరుడు డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే రేడియో వింటున్న బాలుడు. నా అంటే చెపుతున్న వ్యక్తి అవినాష్.
నా తల్లి తల్లి అంటే అవినాష్ తల్లికి తల్లి అంటే అవినాష్ అమ్మమ్మ.
నా తల్లి తల్లి కుమారుడు అంటే అవినాష్ అమ్మమ్మకు కుమారుడు అంటే అవినాష్‌కు మేనమామ.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త అంటే అవినాష్ మేనమామకు ఏకైకసోదరి అనగా అవినాష్ తల్లికి భర్త అనగా అవినాష్‌కు తండ్రి.
నా తల్లికి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు అనగా అవినాష్ తండ్రికి కుమార్తె అనగా అవినాష్‌కు సోదరి.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు అంటే అవినాష్‌కు సోదరి కుమారుడు అంటే అవినాష్‌కు మేనల్లుడు.
అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి మేనల్లుడు అవుతాడు.

4. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిశాంత్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త" అయితే నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మామయ్య
సి) మేనల్లుడు డి) బావ

సమాధానం : (బి)

వివరణ : అతను అంటే ఫొటోలోని వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిశాంత్.
నా తండ్రి తల్లి అంటే నిశాంత్ తండ్రికి తల్లి అంటే నిశాంత్‌కు నాయనమ్మ.
నా తండ్రి తల్లి భర్త అంటే నిశాంత్ నాయనమ్మకు భర్త అంటే నిశాంత్‌కు తాతగారు.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుడు అంటే నిశాంత్ తాతగారికి ఏకైక కుమారుడు అంటే నిశాంత్‌కు తండ్రి.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి అంటే నిశాంత్ తండ్రికి సోదరి అంటే నిశాంత్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త అంటే నిశాంత్ మేనత్తకు భర్త అంటే నిశాంత్‌కు మామయ్య.
కాబట్టి నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి మామయ్య అవుతాడు.

5. పార్కుకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిరంజన్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త" అయిన పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

సమాధానం : (సి)

వివరణ: అతను అంటే పార్కుకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిరంజన్.
నా తండ్రి అత్త అంటే నిరంజన్ తండ్రికి అత్త అంటే నిరంజన్‌కు అమ్మమ్మ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్ అమ్మమ్మ భర్తకు ఏకైక కుమారుడు" అంటే నిరంజన్ తాతయ్యకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్‌కు మేనమామ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త అంటే నిరంజన్ మేనమామకు ఏకైక సోదరి భర్త" అంటే నిరంజన్ తల్లికి భర్త అంటే నిరంజన్‌కు తండ్రి.
అంటే నిరంజన్‌కు పార్కుకు వెళుతున్న వ్యక్తి తండ్రి ప్రశ్నలో పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు అని ఉంది. పార్కుకి వెళుతున్న వ్యక్తి నిరంజన్‌కు తండ్రి కాబట్టి అతనికి నిరంజన్ 'కుమారుడు" అవుతాడు.

రీజనింగ్

6. సినిమాకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ సుష్మ ఇలా అంటున్నది. "అతను నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు". అయితే సుష్మకు సినిమాకు వెళుతున్న వ్యక్తి ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) బావ డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే సినిమాకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి సుష్మ.
నా తండ్రి అత్త అంటే సుష్మ తండ్రికి అత్త అంటే సుష్మకు అమ్మమ్మ.
నా తండ్రి అత్త ఏకైన కుమార్తె అంటే సుష్మ అమ్మమ్మకు ఏకైక కుమార్తె అంటే సుష్మకు తల్లి.
నా తండ్రి అత్త ఏకైక కుమార్తెకు భర్త అంటే సుష్మ తల్లికి భర్త అంటే సుష్మకు తండ్రి.
నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు అంటే సుష్మ తండ్రికి కుమారుడు అంటే సుష్మకు సోదరుడు అవుతాడు.

7. వేదికపై ఉన్న మహిళను పరిచయం చేస్తూ అనుపమ్ ఇలా అంటున్నాడు, "ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైన కుమారుడు" అయితే అనుపమ్‌కు వేదికపై ఉన్న మహిళ ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) సోదరి
సి) భార్య డి) కుమార్తె

సమాధానం : (సి)

వివరణ : ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ
నా అంటే చెపుతున్న వ్యక్తి అనుపమ్.
ఆమె కుమారునికి తండ్రి అంటే ఆమెకు భర్త.
ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైక కుమారుడు.
ఆమెకు భర్త అనుపమ్ తండ్రికి ఏకైక కుమారుడు అంటే అనుపమే
ఆమెకు భర్త అనుపమే.
కాబట్టి అనుపమ్‌కు ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ భార్య అవుతుంది.

8. ఒక మహిళను పరిచయం చేస్తూ మోహన్ ఇలా అంటున్నాడు, "ఆమె నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య" అయితే ఆ మహిళకు మోహన్ ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) తాతగారు
సి) భర్త డి) మామగారు

సమాధానం : (డి)

వివరణ: ఆమె అంటే మహిళ. నా అంటే చెపుతున్న వ్యక్తి మోహన్.
నా తండ్రి భార్య అంటే మోహన్ తండ్రికి భార్య అంటూ మోహన్‌కు తల్లి.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుడు అంటే మోహన్ తల్లికి ఏకైక కుమారుడు అంటే మోహనే.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య అంటే మోహన్‌కు భార్య.
నా తండ్రి భార్యకు ఏకైన కుమారుని భార్య కుమారుడు అంటే మోహన్ భార్యకు కుమారుడు అంటే మోహన్ కుమారుడు.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య అంటే మోహన్ కుమారునికి భార్య అంటే మోహన్‌కి కోడలు. మోహన్‌కు ఆమె కోడలు అవుతుంది. ప్రశ్నలో ఆ మహిళకు మోహన్ ఏమవుతారు అని ఉంది. కాబట్టి ఆమెకు మోహన్ మామగారు అవుతారు.

9. విక్రమ్‌ను పరిచయం చేస్తూ ఉష ఇలా అంటున్నది, " అతను నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు" అయితే ఉషకు విక్రమ్ ఏమవుతాడు?
ఎ) కుమారుడు (బి) మేనల్లుడు
సి) అల్లుడు డి) మనుమడు

సమాధానం : (బి)

వివరణ: అతను అంటే విక్రమ్
నా అంటే చెబుతున్న వ్యక్తి
నా సోదరులలో ఒక సోదరుడు అంటే ఉష సోదరులలో ఒక సోదరుడు అంటే ఉషకు సోదరుడే
నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు అంటే ఉషకు సోదరుని కుమారుడు అంటే ఉషకు మేనల్లుడు.

అడ్మిషన్స్

ఎన్‌టిఆర్ హెల్త్ వర్సిటీ

విజయవాడలోని డాక్టర్ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ పిహెచ్‌డి కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: మోడ్రన్ మెడిసిన్, డెంటల్ సైన్సెస్, ఆయుష్, ఫిజియోథెరపీ, నర్సింగ్, నేచురోపతి, అలైడ్ సైన్సెస్.
అర్హత: సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 20
చిరునామా: Convener, Ph.D. Admissions - 2017-18, Dr. NTR University of Health Sciences, Vijayawada.
వెబ్‌సైట్: http://ntruhs.ap.nic.in/Admissions/2017/phd/PhDNotification2017.htm

ఎఫ్‌టిఐఐ & ఎస్‌ఆర్‌ఎఫ్‌టిఐ జెఇటి-2018

కోల్‌కతాలోని ఫిల్మ్ & టెలివిజన్ ఆఫ్ ఇండియా(పుణె), సత్యజిత్ రే ఫిల్మ్ & టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్(కోల్‌కతా) సంయుక్త ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నాయి.
జాయింట్ ఎంట్రెన్స్ టెస్ట్(జెఇటి)-2018
ఫిల్మ్ కోర్సులు
విభాగాలు: డైరెక్షన్ & స్క్రీన్‌ప్లే రైటింగ్, సినిమాటోగ్రఫి, ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & సౌండ్ డిజైన్, ఆర్ట్ డైరెక్షన్ & ప్రొడక్షన్ డిజైన్, యాక్టింగ్, ఫీచర్ ఫిల్మ్ స్క్రీన్‌ప్లే రైటింగ్, ప్రొడక్షన్ - ఫిల్మ్ &టెలివిజన్, యానిమేషన్ సినిమా.
టీవీ కోర్సులు
విభాగాలు: డైరెక్షన్ - ప్రొడక్షన్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా, ఎలక్ట్రానిక్ సినిమాటోగ్రఫి, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & టెలివిజన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా మేనేజ్‌మెంట్, రైటింగ్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 25
వెబ్‌సైట్: http://www.ftiindia.com/admission.html

పలమనేరు



జన్మభూమిని విజయవంతం చేస్తాం

గంగవరం డిసెంబర్ 31 : జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ఎంఈవో శాంతకుమారి పేర్కొన్నారు. ఆదివారం మండల ప్రజాపరిషX కార్యాలయంలో ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఎంఈవో మాట్లాడుతూ విద్యాశాఖ ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణ



బైరెడ్డిపల్లె డిసెంబర్ 31 : ఎస్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్లను, డైరీలను స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఆదివారం ఎంఈవో సాయిలీల ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షుడు రాజగోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జనార్ధనX గుప్త, జిల్లా కౌన్సిలర్లు చైతన్య, షణ్ముగం, మోహనX , శరతX కుమార్, సీపీఎస్ కన్వీనర్ నరేంద్రకుమార్, సభ్యులు పార్థసారధి, వినోద్, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

బైరెడ్డిపల్లె, డిసెంబర్ 31 : ఈ నెల 2వ తేది నుంచి 11వ తేది వరకు జరగనున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో రాజగోపాల్‌రావు ఒక ప్రకటనలో కోరారు. 2వ తేది బేలుపల్లె, కమ్మనపల్లె, 3వ తేది ధర్మపురి, బైరెడ్డిపల్లె, 4న నెల్లిపట్ల, చప్పిడిపల్లె, 5న తీర్థం, గడ్దూరు, ఎం.కొత్తూరు, 6న ఆలప్పల్లె, దాసార్లపల్లె, 8న పాతూరు నత్తం, పాతపేట, దేవదొడ్డి, 9న వెంగంవారిపల్లె, కడపనత్తం, గౌనితిమ్మేపల్లె, 10న పెద్దచెల్లారుగుంట, గొల్లచీమనపల్లె, 11న లక్కనపల్లె, గంగినేపల్లె పంచాయతీల్లో గ్రామసభలు జరుగుతుందన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణ



బంగారుపాళ్యం, డిసెంబర్ 31 : స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఆదివారం ఎంఈవో నాగేశ్వరరావు చేతుల మీదుగా యూటీఎఫ్ డైరీలు, క్యాలెండర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు ధనంజయరాజు, కార్యదర్శి ఆబూ, సభ్యులు చెంగయ్య, హమీద్, మార్క్స్, పరమానందయ్య, వాసుదేవయ్య, యమున, ఆదిలక్ష్మి, కమలాపతి, సుబ్రహ్మణ్యం, శివయ్యతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం బిల్లుల పెండింగ్‌తో అవస్థలు

పలమనేరు, డిసెంబర్ 31 : పలమనేరు మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తయారు చేస్తున్న ఏజెన్సీ మహిళలకు బిల్లులు చెల్లించక పోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విద్యా సంవత్సరం సెప్టెంబర్ మాసంలో మాత్రమే బిల్లులు చెల్లించారని, జూలై, ఆగస్టు, అక్టోబర్, నవంబర్ మాసాలకు చెల్లించ లేదని మరో ఐదు రోజులు గడిస్తే డిసెంబర్ నెల కూడా పూర్తికావస్తోందని కిరాణా కొట్లలలో వేలకు వేల రూపాయలు అప్పులు నిలిచిపోయాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు బకాయిలు చెల్లించాలని వారు కోరుతున్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

పలమనేరు రూరల్ డిసెంబర్ 31 : ఓ హెడ్‌కానిస్టేబుల్‌పై ఐచర్ వాహనం దూసుకొచ్చిన ఘటన శనివారం రాత్రి పలమనేరులో చోటు చేసుకుంది. జాతీయ రహదారిపై హెడ్‌కానిస్టేబుల్ ట్రాఫిక్ విధులు నిర్వహిస్తుండగా ఐచర్ వాహనం అతివేగంగా వంపులు తిరుగుతూ వస్తున్న విషయాన్ని గమనించి ఆపేందుకు ప్రయత్నించగా డ్రైవర్ దూసుకొచ్చాడు. అప్రమత్తమైన ఆ హెడ్‌కానిస్టేబుల్ తప్పించుకోవడంతో ప్రమాదంతో తప్పినట్లైంది. వెంటనే డ్రైవర్ వెంకన్న (30)ను అదుపులోకి తీసుకొని పరీక్షలు నిర్వహించగా మద్యం సేవించినట్లు గుర్తించి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి ఐచర్‌ను స్టేషనX కు తరలించారు.

ఆంగ్ల సంవత్సరాదికి కేకుల సందడి





బేకరీల్లో సిద్ధంగా ఉన్న కేకులు

పలమనేరు, డిసెంబర్ 31 : పలమనేరు పట్టణంలో ఆదివారం వివిధ బేకరీల్లో రకరకాల కేకులు ఆకర్షణీయంగా సిద్ధం చేశారు. కేకులను ఆంగ్ల సంవత్సరాదికి పెద్ద ఎత్తున పిల్లలు, పెద్దలు కొనుగోలు చేస్తుండడంతో ఇక్కడి బేకరీ దుకాణ దారులు రెండు రోజులుగా కేకుల తయారీకే తమ సమయాన్ని కేటాయించారు. అర్ధ కిలో మొదలు ఐదు కిలోల వరకు ఉండే కేకులు రకాన్ని బట్టి గరిష్టంగా రూ.2 వేల వరకు విక్రయిస్తున్నారు. ఆదివారం సాయంత్రం నుంచే బేకరీల వద్ద కొనుగోలు సందడి కనిపించింది.

నూతన సంవత్సరానికి ముత్యాలమ్మ ఆలయం ముస్తాబు

బంగారుపాళ్యం, డిసెంబర్ 31 : మండల కేంద్రంలోని ముత్యాలమ్మ ఆలయంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త బాలకృష్ణమ నాయుడు కుటుంబ సభ్యులు దాతలుగా వ్యవహరిస్తు న్నారు. ఉదయం 5 గంటల నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజాభిషేకాలు నిర్వహించనున్నట్లు అర్చకులు మురళీ గురుకుల్ తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఆలయ పాలకవర్గ ఛైర్మనX సుబ్బరామరాజానాయిని, సభ్యులు కృష్ణమూర్తి, జయచంద్రరాజు, కుమార్‌రాజా, రుద్రప్ప, మురగేషనX , కుమారస్వామి, రాధాకృష్ణమరాజు ఏర్పాట్లు చేశారు. అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు.



ముత్యాలమ్మ ఆలయంలో ఏర్పాట్లు

మూడు నెలలుగా జీతాలందక పారిశుధ్య కార్మికుల అవస్థలు

పలమనేరు, డిసెంబర్ 31 : మున్సిపాలిటీలో మూడు నెలలుగా కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులకు జీతాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాల్లో పారిశుధ్య కార్మికుల పాత్ర ప్రధానమైంది. పట్టణంలో ఎక్కడబడితే అక్కడ వేసిన రోడ్లపైనే సీసీ రోడ్లు లక్షలు వెచ్చించి వేస్తున్నారని, తమకు జీతాలు చెల్లించడానికి మాత్రం డబ్బులుండవా అని కాంట్రాక్టు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుంచి వివిధ పద్దుల ద్వారా నిధులు వస్తుంటాయి. పారిశుధ్య కార్మికులకు, విద్యుతX ఛార్జీలు, ఇంటి అద్దె, నీటి అద్దెల ద్వారా వచ్చే ఆదాయం నుంచే చెల్లించాల్సి ఉంటుంది. మున్సిపాలిటీలో ఉన్న దాదాపు 160 మంది కాంట్రాక్టు కార్మికులకు నెలకు కనీసం రూ.26 లక్షలు చొప్పున ఏడాదికి రూ.3.12 కోట్లు వ్యయమవుతోంది. అంతేకాక మున్సిపల్ పాలకవర్గం గౌరవ వేతనాలు కూడా చెల్లించాల్సి ఉంటుంది. ఈ లెక్కన మున్సిపాలిటీలో దాదాపు ప్రతి ఏటా రూ.1.5 కోట్ల మేరకు లోటు ఏర్పడుతోంది. దీని ఫలితమే మున్సిపల్ కార్మికులకు జీతాలు చెల్లించక పోవడానికి ప్రధాన కారణమవుతోంది.

సీపీఎస్ రద్దు కోసం పోరాడాలి

పలమనేరు, డిసెంబర్ 31 : సీపీఎస్ రద్దు కోసం ఉపాధ్యాయులంతా ఐక్యంగా పోరాడాలని ఎస్టీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మునెప్పమొదలి పిలుపునిచ్చారు. ఆదివారం నార్త్ పాఠశాలలో ఎస్టీయూ క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో 14.5 శాతం హెచX ఆర్‌ఏ ఇవ్వడంలో నెలకొన్న బాలారిష్టాలను కలెక్టర్ చొరవ చూపి పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు చంద్రశేఖర్, యాసినX షరీఫ్, నీరజాక్షులనాయుడు, బాలసుబ్రహ్మణ్యం, నరేంద్ర, శర్మ, గురుప్రసాద్, గుణశేఖర్, చంద్రశేఖర్, రెడ్డెప్పరెడ్డి, కుబేర్ నాయుడు, గజేంద్రనాయుడు పాల్గొన్నారు.



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

ఇన్ఫర్మేషన్ పాయింట్

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ



గంగవరం, డిసెంబర్ 31 : పత్తికొండ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఆ గ్రామానికి చెందిన విమలేష్ స్టడీ మెటీరియల్ ఆదివారం వితరణ చేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్‌బాబు మాట్లాడుతూ దాతలు ఇచ్చిన పుస్తకాలను చదువుకొని పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచు రంగప్పనాయుడు, బద్రి, శివకుమార్, గిరిధర్‌మూర్తి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కల్లుపల్లెలో స్వచ్ఛ భారతX



గంగవరం, డిసెంబర్ 31 : కల్లుపల్లెలో ఆదివారం సర్పంచు ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారతX నిర్వహించారు. మురుగునీటి కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు. తాగునీటి ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషనX చేశారు. మురుగునీటి కాలువల్లో ప్లాస్టిక్ టీ గ్లాసులు, చెత్తాచెదరం వేయరాదన్నారు. కార్యక్రమంలో రామ్మోహనX నాయుడు పాల్గొన్నారు.

విద్యార్థి మృతదేహం లభ్యం



గంగవరం డిసెంబర్ 31 : మండలంలోని గుండుగల్లు పంచాయతీ గంగాపురానికి చెందిన వెంకటేష్ మృతదేహం ఆదివారం చెరువులో నుంచి బయటకు తీశారు. శుక్రవారం పదో తరగతి చదువుతున్న వెంకటేష్ స్నేహితులతో కలసి ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడ్డాడు. రెండు రోజులుగా పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, గజ ఈతగాళ్లు తీవ్రంగా గాలించినా వెంకటేష్ ఆచూకీ లభించలేదు. చివరకు ఆదివారం చెరువులో మృతదేహం కనుగొన్నారు. తోటి విద్యార్థి చెరువులో పడి మృతి చెంద డంపై విద్యార్థులు కంటతడి పెట్టారు.

పాదయాత్రకు విశేష స్పందన

వి.కోట, డిసెంబర్ 31 : ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి నాగరాజ్ అన్నారు. తంబళ్ళపల్లిలో జరుగుతున్న పాదయాత్రలో జగన్ వెంట వి.కోట నేతలు పాల్గొన్నారు. ప్రజా సమస్యలు వింటూ.. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పాదయాత్ర కొనసాగిందన్నారు.



'అంచనా' కొంచెమేనా..!

▶▶ తక్కువ ధర నిర్ణయించిన కుప్పం ఎఫ్ఆర్వో ▶▶ పలమనేరు ఎఫ్ఆర్వోచే మళ్లీ మదింపునకు ఆదేశించిన సబ్ కలెక్టర్

కుప్పం, డిసెంబరు 31 : కలపకు ధర నిర్ణయించడంలో కుప్పం అటవీ శాఖాధికారులు 'అంచనాలు' తప్పారు. ఎవరి ప్రయోజనమాశించారో కానీ తక్కువ ధర వేసి మమ అనిపించారు. 'ఇంత తక్కువ ధరకు అంచనా వేస్తారా.. ఇది కుదరదు' అంటూ సబ్ కలెక్టర్ పలమనేరు అటవీశాఖకు మళ్లీ అంచనాలు వేసే పని అప్పగించారు. వారేమో ఇటు తిరిగి చూడలేదు. ఇక్కడేమో కలప నిల్వలు ఒకటొకటే పరులపాలై రోజుకు రోజుకు తరిగిపోతున్నాయి.

కుప్పం తహసీల్దారు, ఉప ఖజానా, సబ్ రిజిస్ట్రార్ తదితర కార్యాలయాలు నడిచిన బ్రిటిష్ కాలంనాటి పురాతన భవనాలను సుమారు 15 రోజుల క్రితం పూర్తిగా పడగొట్టారు. ఇటుక, మట్టి వంటి వ్యర్థాలను దూరంగా తరలించి, కలపను విడదీసి భవనాలు కూలదోయగా ఏర్పడ్డ మైదానంలోనే వరుసలుగా పేర్చారు. రహదారులు-భవనాల శాఖ అధికారుల ఆధ్వర్యంలో భవనాల కూల్చివేత జరిగింది. వారేమో భవనాలు కూల్చగా వచ్చిన పాత కలపను అటవీ శాఖకు అప్పగించారు. కుప్పం అటవీ శాఖాధికారి నేతృత్వంలో ఈ కలప ధరకు అంచనాలు తయారు చేశారు. మొత్తం కలప ప్రస్తుత మార్కెట్టు ధర రూ.8 లక్షలుగా నిర్ణయించారు. పాత కలప కాబట్టి, ఆ ధరలో 30 శాతం తగ్గించి చివరాఖరుకి రూ.6.70 లక్షలుగా అంచనాలు తయారు చేశారు. ఈ అంచనాలను తహసీల్దారుకు సమర్పిస్తే, ఆయన బహిరంగ వేలంవేసి వచ్చిన ధరను ప్రభుత్వానికి చెల్లించాలన్నమాట. పాతదన్న ఒకేఒక కారణంతో కేవలం రూ.6.70 లక్షలు అంచనా ధర నిర్ణయించడంపై కుప్పం అటవీశాఖ అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మదనపల్లె సబ్ కలెక్టర్ వెట్రిసెల్వి జన్మభూమి సమీక్షా సమావేశంలో పాల్గొనడానికి శుక్రవారం కుప్పం వచ్చినపుడు ఈ అంశం చర్చకు వచ్చింది. భవనాలు కూల్చివేయగా వచ్చిన కలప ఎంతో పటిష్ఠంగా ఉన్నదని, దానికి చాలా తక్కువ ధరను నిర్ణయించారని సబ్ కలెక్టర్ కూడా అభిప్రాయపడ్డారు. ఇంత తక్కువ ధర ఎందుకు నిర్ణయించారని కుప్పం ఎఫ్ఆర్వో కాళప్పనాయుడును ఆమె నిలదీసినట్లు తెలిసింది. పలమనేరు ఎఫ్ఆర్వోను కుప్పం పంపిస్తానని, ఆయన చేత కలప అంచనా ధరను వేయిస్తానని, అంతదాకా బహిరంగ వేలానికి వెళ్లరాదని తహసీల్దారు మునినారాయణను ఆదేశించారు. అయితే శనివారం ఏ అటవీశాఖాధికారీ కుప్పం రాలేదు.

ఆదివారం సెలవుదినం, ఆపైన జనవరి ఫస్ట్ కాబట్టి ఈ రెండురోజుల్లో వచ్చే అవకాశం కూడా లేదు. ఇటు చూస్తే ఎటువంటి రక్షణ లేకుండా పేర్చిపెట్టిన కలప క్రమేణా తరగుతూ వస్తోంది. రాత్రివేళల్లో ఈ కలప చోరీకి గురవుతున్న సూచనలు కనిపిస్తున్నాయి.



కుప్పం తహసీల్దారు కార్యాలయ ఆవరణలో పేర్చిన కలప

పీఈఎస్‌లో ఉచిత వైద్య చికిత్సలు

కుప్పం, డిసెంబరు 31 : కుప్పంలోని పీఈఎస్ స్పెషాలిటీ క్లినిక్‌లో జనవరి 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు హెల్త్ కార్డులున్న ఉద్యోగులకు పెన్షనర్లకు, జర్నలిస్టులకు ఉచితంగా వైద్య చికిత్సలు అందించనున్నట్లు పీఈఎస్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు. కన్సల్‌టేషX పూర్తిగా ఉచితంగా ఉంటుందన్నారు. మోకాళ్ల నొప్పులు, నడుం నొప్పులు, వెన్నుముక నొప్పులు, గర్భసంచి సమస్యలు, కంటికి సంబంధించి శుక్లం సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించి పీఈఎస్ ఆసుపత్రిలో ఉచిత శస్త్ర చికిత్సలకు ఎంపిక చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మిగిలిన వివరాలకు పీఈఎస్ ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్‌కుమార్ (9100024537) ను సంప్రదించాలని సూచించారు.

వరదరాజులస్వామి ఆలయంలో నూతన సంవత్సరం ఏర్పాట్లు

కుప్పం రూరల్, డిసెంబరు 31 : కుప్పం మండలం లక్ష్మీపురంలో వెలిసిన వరదరాజులస్వామి ఆలయంలో నూతన సంవత్సర ఏర్పాట్లు చేశారు. విద్యుతX దీపాలంకరణ, అరటిమాన్లు, మామిడి తోరణాలు, పుష్పాలంకరణతో ముస్తాబు చేశారు. అన్నదానం, తాగునీరు, ఆరోగ్య కేంద్రం వంటి సదుపాయాలు ఏర్పాటు చేశారు.

నేడు రామకుప్పం కాశీవిశ్వేశ్వరాలయంలో పౌర్ణమి పూజలు

రామకుప్పం, డిసెంబరు31 : మండల కేంద్రంలోని కాశీవిశ్వేశ్వరాలయంలో సోమవారం పూర్ణమి పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం సాయంత్రం పండరి భజన, కోలాట నృత్య ప్రదర్శన, అన్నదానం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

సాధికార మిత్రలే ప్రభుత్వ పథకాల ప్రచారకులు



మాట్లాడుతున్న సీఎం పీఏ మనోహర్

కుప్పం, డిసెంబరు 31 : సాధికారమిత్రలు ప్రభుత్వ పథక ప్రచారకులుగా పనిచేయాలని ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ అన్నారు. కుప్పం మండలంలో ఆదివారం సాధికార మిత్రల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నా గ్రామస్థాయిలో ఇప్పటికీ చాలా మందికి వాటిని వినియోగించుకునే విధానం తెలియడం లేదన్నారు. కనీసం అటువంటి పథకాలు ఉన్న విషయం కూడా వారికి సమాచారం లేదన్నారు. సాధికారమిత్రలు తమకు కేటాయించిన కుటుంబాల పరిధిలో ఎవరెవ్వరికీ ఏయే పథకాలు అందుతున్నాయో గుర్తించడమే కాకుండా వారికి ఆ తెలియని పథకాలను గురించి తెలియజెప్పి సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ సాంబశివం, జడ్పీటీసీ రాజ్‌కుమార్‌లు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేస్తున్న క్షేత్రస్థాయిలో ఇంకా చాలా పథకాలు చాలా మందికి అందడం లేదన్నారు. ఈ లోపాన్ని సవరించి అందరికీ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చేందుకు సాధికారమిత్రలు ప్రయత్నించి సఫలం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మXX సత్యేంద్రశేఖర్, కురబ సంఘం నాయకుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్ రోడ్డు గుంతలమయం

గంగవరం, డిసెంబరు 31 : కీలపట్ల పంచాయతీ గాంధీనగర్‌కు రోడ్డు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. చిత్తూరు రోడ్డు నుంచి గాంధీనగర్‌కు 1.5 కిలోమీటర్ల దూరం ఉంది. గాంధీనగర్ నుంచి జగమర్ల, జగమర్ల ఎస్టీ కాలనీ, బంగారుపాళ్యం మండలంలోని తుంబకుప్పం, నల్లంగాడు గ్రామాలకు లింకురోడ్డు ఉంది. రోడ్డు గుంతలమయం కావడంతో ఆటోలు కూడా వెళ్లలేని పరిస్థితి. గాంధీనగర్ నుంచి పక్కారోడ్డు వేస్తే బంగారుపాళ్యంకు, కాణిపాకానికి చాలా దగ్గర దారి ఏర్పడుతుంది.

ముస్లింలపై దాడులను అరికట్టండి



వి.కోటలో ఆందోళన చేస్తున్న ముస్లిం సోదరులు

వి.కోట, డిసెంబర్ 31 : రాష్ట్రంలో ముస్లింలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండు చేస్తూ వి.కోటలో ముస్లిం నాయకులు ఆందోళన చేశారు. రాజమండ్రిలోని మసీదులో ఓ మౌజిమ్‌ను హతమార్చడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పవిత్ర ఖురాన్‌ను చించి కాల్చడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో మతకలహాలను సృష్టించేందుకు కొంత మంది పన్నాగం పన్నుతున్నారని, అలాంటి చర్యలను ప్రభుత్వం వెంటనే అణచివేయాలని డిమాండు చేశారు. నిందితులతో పాటు సూత్రదారులనూ వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండు చేశారు. అనంతరం ఎస్ఐ రవిప్రకాష్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రుహుల్లా, అబ్బూ, ఇనాయతుల్లా, వశీం, ఉమ్మర్, షేక్‌హాజీ, గౌస్‌పీర్, పార్వరేజాన్, శ్రీనివాసులు, గణపతి పాల్గొన్నారు.

డ్రమ్ సీడర్ పద్ధతిలో వరిసాగు లాభదాయకం



రామకుప్పం, డిసెంబరు 31 : డ్రమ్‌సీడర్ పద్ధతిలో వరిసాగు లాభదాయకమని ఏఈవో శివశంకర్ తెలిపారు. కోడిగుండ్లపల్లెలో రామచంద్ర పొలంలో ఆదివారం డ్రమ్‌సీడర్ పద్ధతిలో వరినాట్లు వేయించారు. ఈ సందర్భంగా ఏఈవో మాట్లాడుతూ సాధారణ పద్ధతిలో ఎకరా పొలంలో వరిసాగుకు 30 కిలోల విత్తనాలు అవసరం అవుతాయని, డ్రమ్ సీడర్ పద్ధతిలో 12 కిలోలు సరిపోతాయన్నారు.

జన్మభూమిని విజయవంతం చేయండి

కుప్పం రూరల్, డిసెంబరు 31 : కుప్పం మండల పరిధిలో మంగళవారం నుంచి జరిగే జన్మభూమి మా ఊరును విజయవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు చౌడప్ప, కార్యదర్శి తోటషణ్ముగం కోరారు. ప్రతి పంచాయతీలో మౌళిక సదుపాయాలపై చర్చిస్తారన్నారు.

నేడు గుడుపల్లెలో వేంకటేశ్వరస్వామి కల్యాణం

గుడుపల్లె, డిసెంబర్ 31 : మండల కేంద్రమైన గుడుపల్లెలో శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్వామివారి కల్యాణ వేడుకను వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులు సంప్రదాయ దుస్తులతో రావాలన్నారు.

Define population and community

Jr. Inter Botany



Y.Somaprasad Reddy
Senior Faculty

CHAPTER-13

ECOLOGICAL ADAPTATIONS, SUCCESSION AND ECOLOGICAL SERVICES

VERY SHORT ANSWER TYPE QUESTIONS [2 MARKS]

1. **Climax stage is achieved quickly in secondary succession as compared to primary succession. Why ?**

Ans. Some soil or sediment is present in secondary succession.

2. **Among bryophytes, lichens and ferns which one is a pioneer species in a xeric succession ?**

Ans. Lichens are pioneer species.

3. **Give any two examples of xerarch succession.**

Ans. Newly cooled larva, bare rock, desert.

4. **Name the type of land plants that can tolerate the salinities of the sea.**

Ans. Halophytes Ex: Rhizophora, Avicenia

5. **Define heliophytes and sciophytes. Name a plant from your locality that is either heliophyte or sciophyte.**

Ans. Plants which grow in direct sunlight are called heliophytes Ex : Tridax, grass Plants which grow in shady places are called sciophytes Ex : Ferns, Mosses

6. **Define population and community.**

Ans. Population : It is a group of similar individuals belonging to the same species found in an area.
Community : It is an assemblage of all the populations (belonging to different species) occurring in an area.

7. **Define communities. Who classified plant communities into hydrophytes, mesophytes and xerophytes ?**

Ans. 1. Community : An assemblage of all populations (belonging to different species) occurring in an area is called community.
2. Warming classified palnt communities into hydrophytes, mesophytes and xerophytes.

8. **Hydrophytes show reduced xylem. Why ?**

Ans. In hydrophytes, the absorption of water takes place through all over the surface of the plant body. So xylem is reduced.

SHORT ANSWER TYPE QUESTIONS [4 MARKS]

1. **What are hydrophytes? Briefly discuss the different kinds of hydrophytes with examples ?**

Ans. Plant growing in water or in very wet conditions are called hydrophytes.
Hydrophytes are 5 types based on the way of developing in water.
1. Free floating hydrophytes : They float freely on water. They have no contact with soil. Ex : Pistia, Lemna, Salvinia.
2. Rooted hydrophytes with floating leaves : Roots of these plants are fixed in mud. Leaves have long petioles and float on water surface. Ex : Nelumbo, Nymphaea and Victoria regia.
3. Submerged suepended hydrophytes : These are not rooted. But they are completely submerged and suspended in water. Ex : Hydrilla, and Utricularia
4. Submerged rooted hydrophytes : They are rooted at the bottom of the pond and remain submerged in water. Ex : Vallisneria
5. Amphibious plants : They live partly in air and partly in water. Ex : , Limnophila, Sagittaria and Typha

2. **Enumerate the morphological adaptations of hydrophytes.**

Ans. Morphological adaptations in hydrophytes :
1) Roots may be absent or poorty developed.
2) In some plants submerged leaves compensate for roots.
3) Root caps are usually absent. However in some amphibious plants which grow in mud, roots are well developed with distinct root caps.
4) In some plants, root caps are replaced by root pockets.
5) Roots, if present, are generally fibrous, adventitious, reduced in length, unbranched or poorly branched.
6) Stem is long, slender and flexible.
7) Leaves are thin, and either long and ribbon - shaped or long and linear or finely dissected.
8) Floating leaves are large and flat with their upper surfaces coated with tax.

3. **List out the anatomical adaptations of hydrophytes.**

Ans. Anatomical Adaptations :
1) Cuticle is totally absent in the submerged parts of the plants. It may be present as very fine film on the surface of parts that are exposed to atmosphere.
2) Thin walled epidermal cells help in absorption and assimilation by having chloroplasts.
3) Stomata are totally absent in submerged forms or non - functioinal as in Potamogeton.
4) The floating leaves of Nelumbo possess stomata only on the upper surface (epistomatous).
5) Mechanical tissues like collenchyma and sclerenchyma are absent, because the plants are not exposed to stress and strain.
6) Water is absorbed through all over the surface of plant body, so the xylem is poorly developed. But phloem is relatively better developed.
7) Aerenchyma present in all parts of all hydrophytes, provides buoyancy.

4. **Write a brief account on classification of xerophytes.**

Ans. Plants growing in water deficient or physiologically dry habitats are called xerophytes.
Xerophytes are 3 types based on their morphology, physiology and life cycle pattern.
1. Ephemerals : These are annuals which complete their life cycle within 6 - 8 weeks. They are also called drought evaders or drought escapers. Ex : Tribulus
2. Succulents : These are drought avoiding plants. They absorb large amounts of water during rainy season and store in their parts in the form of mucilage. Those parts become fleshy and succulent. Stored water is used during dry periods.
Eg : (a) Root succulents - Asparagus;
(b) Stem succulents - Opuntia;
(c) Leaf succulents - Bryophyllum, Aloe
3. Non succulents - These are true xerophytes. These are perennial and withstand prolonged period of drought. Eg : Casuarina, Nerium.

5. **Enumerate the morphological adaptations of xerophytes.**

Ans. Morphological adaptations in xerophytes :
1) Roots are long with extensive branching spread over wide areas.
2) Root hairs and root caps are very well developed.
3) Stems are usually covered by hairs and or waxy coatings.
4) Stems are stunted, woody, hard and covered with thick bark.
5) Leaves are very much reduced, small, scale like and some times modified into spines to reduce the rate of transpiration.

6. **Give in detail the anatomical adaptations shown by xerophytes.**

Ans. Anatomical adaptations :
1) Epidermis is covered by thick cuticle to reduce transpiration.
2) Epidermal cells are thick walled and may have silica crystals.
3) Multilayered (multiple) epidermis is present as leaves of Nerium.
4) Leaves and stem of Calotropis consists of waxy coating.
5) Stomata are generally confined to lower epidermis of leaves (hypostomatous) and present in pits (sunken stomata) linked with hairs. Eg : Nerium.
6) Mesophyll in leaves is very well differentiated into palisade and spongy parenchyma.
7) Mechanical tissues are very well developed.
8) Vascular tissues are very well developed.

Scholarship Alert

Lok Sabha Research Fellowships 2018-19

Category: National
Description: To enthuse researchers with the opportunity to undertake research of high standards on parliamentary themes, Lok Sabha Secretariat is offering fellowships for two-years in the same.
Eligibility: The applying candidate should not be less than 25 years and not more than 70 years of age on the last date of application, with post- graduation degree in any social science discipline with outstanding research publications and academic record in any discipline related to parliamentary studies or expert in his or her area of interest.
Prizes & Rewards:INR 10L will be given for writing books and contingency grant of INR 50K for purchase of journals, books, stationaries, travel and other relate expenses. The grant will be given in installments upon satisfactory progress of the project.
Last Date to Apply: January 10, 2018
Application: Applications can be sent online as well as via post to The Director, Lok Sabha Secretariat, Room No. F-121, Parliamentary Library Building, New Delhi-110001.
Short Source URL: http://www.b4s.in/AJ/LSR3

Vel Tech Mahatma Gandhi National Merit Scholarship 2018

Category: National
Description: Students planning to pursue their higher education after class 12who are meritorious and have proven their caliber with academic excellence are invited under this scholarship to avail financial assistance for hassle-free continuation of their studies. The candidate will have to appear in the VTUEEE examination.
Eligibility: Students having cleared class 12 or appearing for the same in the coming examination of 2018 can apply for this scholarship.
Prizes & Rewards: Toppers of PCM and BPC will get 100% tuition fee waiver. Students who secure more than 95% will get 75% waiver in tuition fee, 90-94.9% scorers will get 50% waiver in tuition fee, 80- 89.9% will be given 25% scholarship towards their tuition fee and the ones who score between 70- 79.9% will be eligible for 10% off on tuition fee. Top rank holders will get varying tuition fee waiver based on their position in VTUEEExamination.
Last Date to Apply: January 15, 2018
Application: Application can be submitted online.
Short Source URL: http://www.b4s.in/AJ/VTM1

Humanities and Social Sciences Scholarship, IIT Gandhinagar 2018



Category: National
Description: Indian Institute of Technology, Gandhinagar is accepting applications for scholarships for M.A. in Humanities and Social Sciences. This is offered to provide critical ability to approach the world and its challenges.
Eligibility: Candidate holding graduation degree or waiting for their results of final year from any discipline, but secure 55% or equivalent in GPA or CPI in graduation to be eligible for this scholarship.
Prizes & Rewards: Candidates securing a seat will receive INR 5000 p.m., travel grant of up to INR 60K and hostel accommodation on sharing basis. Candidates belonging to reservation category can also apply based on the guidelines of UGC or Supreme Court of India.
Last Date to Apply: January 15, 2018
Application: Applications can be made online only.
Short Source URL: http://www.b4s.in/AJ/HAS3

Courtesy: www.buddy4study.com







సబ్‌కలెక్టర్‌కు పదోన్నతిపై
కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు


సబ్‌కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యాలయ సిబ్బంది

మదనపల్లె క్రైం, డిసెంబర్ 31: సబ్‌కలెక్టర్ కె.వెట్రిసెల్వికి టైమ్‌స్కేల్ పదోన్నతి లభించడంతో ఆదివారం కార్యాలయ సిబ్బంది ఆమెను కలసి శుభాకాంక్షలు తెలిపారు. 2014 బ్యాచ్‌కు చెందిన వెట్రిసెల్వి మొదటి పోస్టింగ్ మదనపల్లె సబ్‌కలెక్టర్‌గా ఏడాది క్రితం బాధ్యతలు చేపట్టారు. ఏడాది కాలంలో మదనపల్లె సబ్‌కలెక్టర్‌గా, కుప్పం అభివృద్ధి అధికారిగా, హంద్రీ-నీవా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పలు ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణలో తనదైన శైలిలో వ్యవహరించి రైతులను ఒప్పించి భూసేకరణ పూర్తి చేయడంతో మంచి పేరు సంపాదించుకున్నారు. అలాగే ప్రతి సోమవారం నిర్వహించే మీకోసం కార్యక్రమంలో ఒక్కో వారం ఒక్కో మండలంలో నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేసిన అధికారిగా ప్రజల నుంచి మన్ననలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఏవో సురేష్‌బాబు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి సబ్‌కలెక్టర్ తీసుకునే చొరవ కింది స్థాయి అధికారులకు ఎంతో స్ఫూర్తిగా నిలిచారన్నారు. మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాక్షించారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది డీటీ కృష్ణమోహన్, మురాషావల్లీ, షంషీర్, ఫణికుమార్, విన్సెంట్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.





ప్రజలకు నూతన సంవత్సర
శుభాకాంక్షలు

మదనపల్లె, డిసెంబర్ 31: మదనపల్లె నియోజకవర్గ ప్రజలకు వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాత ఏడాదికి స్వస్తి చెబుతూ, కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వివిధ వర్గాల ప్రజల కుటుంబాల్లో ఈ కొత్త సంవత్సరం ఆనందోత్సవాలు నింపాలని వారు ఆకాంక్షించారు. ఇందులో మున్సిపల్ ఛైర్మన్ కొడవలి శివప్రసాద్, ఎమ్మెల్యేలు తిప్పారెడ్డి, శంకర్, మాజీ ఎమ్మెల్యేలు షాజహాన్‌బాషా, దొమ్మలపాటి రమేష్, మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డి, టీడీపీ నేతలు గంగారపు రామ్‌దాస్‌చౌదరి, రాటకొండ బాబురెడ్డి, కె.మల్లికార్జుననాయుడు, మార్పూరి సుధాకర్‌నాయుడు, బోడిపాటి శ్రీనివాస్, బొమ్మనచెరువు శ్రీరాములు, నాదెళ్ల విద్యాసాగర్, ఎస్.ఏ.మస్తాన్, జబ్బల శ్రీనివాసులు, చల్లపల్లె నరసింహారెడ్డి, జి.శ్రీరాంచినబాబు, జి.షమీం అస్లాం, జింకా వెంకటాచలపతిలు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.







జిల్లా రూపురేఖలే మారిపోతాయి

కొత్త సంవత్సరంలో జిల్లా రూపురేఖలే మారిపోతాయి. భారీ పరిశ్రమలు స్థాపనతో దాదాపు లక్ష మందికి ఉపాధి అవకాశాలు ఉంటాయి. విస్తరణ పూర్తయి రహదారులు అందుబాటులోకి వస్తాయి. ఇప్పటికే జిల్లాలో అపోలో టైర్స్, కియో కార్ల పరిశ్రమ స్థాపనకు గ్రీన్‌సిగ్నల్ లభించింది. మరిన్ని భారీ పరిశ్రమలు కూడా జిల్లాకు రానున్నాయి. జిల్లాలో నిరుద్యోగులకు పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పించేందుకు ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారు. జిల్లాలో ఎన్‌హెచ్ -4, ఎన్‌హెచ్ -76, నాయుడుపేట-పూతలపట్టు రహదారి విస్తరణ పనులు పూర్తయ్యేలా చూస్తాం. రహదారుల విస్తరణ జరిగితే రోడ్డు ప్రమాదాలు కూడా గణనీయంగా తగ్గిపోతాయి.హంద్రీ- నీవా పనులు ఈఏడాది పూర్తయి పలమనేరు, కుప్పం నియోజకవర్గాల రైతులకు సాగునీరు అందించడానికి కృషి చేస్తున్నాం. జిల్లాలో ఇండస్ట్రియల్ కారిడార్లు కూడా ఏర్పాటు కానున్నాయి. అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం.

- అమరనాథరెడ్డి,
పరిశ్రమల శాఖ మంత్రి

అభివృద్ధే ఆలంబనగా..



జిల్లా ప్రజలందరికీ 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంపదలతో వర్ధిల్లాలి. ఈ ఏడాది జిల్లా అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి చెందేలా ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాలను నిరుపేదలందరికీ అందేలా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలి. మార్చి లోపు జిల్లాను వంద శాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో సంపూర్ణ ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దుతాం. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టి ప్రజల్లో ప్రభుత్వ యంత్రాంగం పట్ల మరింత నమ్మకాన్ని పెంచుతాం.

- పీఎస్. ప్రద్యుమ్న,
జిల్లా కలెక్టర్



















టీడీపీ నేతల శుభాకాంక్షలు

చిత్తూరు అర్బన్ , డిసెంబరు31: ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా జిల్లా ప్రజలకు జడ్పీ చైర్ పర్సన్ గీర్వాణి, ఎమ్మెల్సీలు దొరబాబు, గౌనివారి శ్రీనివాసులు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పులివర్తినాని, జిల్లా సమన్వయ కార్యదర్శి సురేంద్రకుమార్ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు అయురారోగ్య, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.నూతన సంవత్సరంలో కొత్త లక్ష్యాలతో ముందుకెళ్లాలని సూచించారు. 2018వ సంవత్సరంలో రైతులు, శ్రామికులు, ఉద్యోగులు,మహిళలు, వృద్ధులు, విద్యార్థులు మంచి లక్ష్యాలను ఎంచుకుని అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలన్నారు.



నాలుగు గ్రామాల్లో జగన్ పాదయాత్ర

» రెండుచోట్ల విగ్రహావిష్కరణ

కురబలకోట, డిసెంబర్ 31: వైసీపీ అధినేత జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర ఆదివారం కురబలకోట మండలానికి చేరుకుంది. ముదివేడు పంచాయతీ పరదేశిపల్లె వద్ద 3గంటలకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు జగన్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దాదంవారిపల్లె వద్ద రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. తూపల్లె, ముదివేడుకు 6:05గంటలకు చేరుకున్నారు. ముదివేడులో రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీ మిథున్‌రెడ్డి, వైసీపీ ఇన్‌ఛార్జి ద్వారకనాథరెడ్డి, ఎమ్మెల్యేలు నారాయణ స్వామి, నాయకులు బైసానిచంద్రశేఖర్‌రెడ్డి, ఉమాపతిరెడ్డి, దామోధర్‌రెడ్డి, లక్ష్మణ్‌కుమార్‌రెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని ఆదరించండి...


ముదివేడులో పాదయాత్ర చేస్తున్న వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి

వైసీపీని తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఆదరించి రానున్న ఎన్నికల్లో గెలిపించాలని జగన్ కోరారు. పాదయాత్రలో భాగంలో కురబలకోట మండలంలో నాలుగు గ్రామాల్లో 3.4కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టారు. ఆయన మహిళల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముదివేడులో మైనార్టీ మహిళలు కలిశారు. అనంతరం నూర్‌బాషా సంఘం ప్రతినిధి పజురుల్లా జగన్‌ను కలసి ప్రత్యేక ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు.

నేడు పాదయాత్ర ఇలా...

జగన్X ముదివేడు నుంచి సోమవారం ఉదయం 8గంటలకు పాదయాత్ర ప్రారంభిస్తారు. ముదివేడు క్రాస్, నడింపల్లె, ఆర్సీకురవపల్లె, గడ్డెత్తుపల్లె, నల్లగుట్లపల్లె మీదుగా పాదయాత్ర సాగుతుంది. అనంతరం మదనపల్లె నియోజవకర్గంలోని కాయలవారిపల్లె, అడ్డగింటివారిపల్లె,చిలకవారిపల్లె చేరుకుంటారు. అక్కడ భోజన విరామం అనంతరం రేగింటివారిపల్లె, సీటీఎం క్రాస్, సీటీఎం మీదుగా పాదయాత్ర సాగిస్తారు. సీటీఎం సమీపంలో ఆయన బస చేస్తారు.

హార్సిలీహిల్స్‌లో
అంబరాన్నంటిన సంబరాలు


కేక్ కట్ చేస్తున్న తిరుపతి డీవీఎం సురేష్‌రెడ్డి

బి.కొత్తకోట, డిసెంబర్ 31: పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌లో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ఈసందర్భంగా రెండు రోజుల పాటు పర్యాటక శాఖ పలు కార్యక్రమాలు నిర్వహించింది. ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పలు ఎంటర్‌టైన్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టగా బుల్లితెర నటుల డ్యాన్సులు, హాస్యాకార్యక్రమాలు తదితర కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి. కాగా వేడుకలకు హాజరైన పర్యాటకులకు సుమారు 35రకాల శాఖాహార, మాంసాహార పదార్థాలను పర్యాటకులకు అందుబాటులో ఉంచారు. కాగా హార్సిలీహిల్స్‌లో ఆదివారం రాత్రి ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణా ప్రాంతాలకు చెందిన పర్యాటకులు సందడి చేశారు.నూతన సంవత్సరాన్ని పురష్కరించుకుని ఆదివారం అర్ధరాత్రి పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక కేక్‌ను కట్ చేసి పర్యాటకులకు పంచి పెట్టారు. కార్యక్రమంలో టూరిజం తిరుపతి డీవీఎం సురేష్‌రెడ్డి, మేనేజర్ గంధం మురళి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే నారాయణస్వామి, ఎస్ఐ మల్లికార్జున, పర్యాటక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కిశోర్‌కుమార్‌రెడ్డిని కలిసిన
మదనపల్లె టీడీపీ నేతలు

మదనపల్లె, డిసెంబర్ 31: టీడీపీ నాయకుడు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని మదనపల్లె టీడీపీ నేతలు కలికిరిలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడంతో పాటు మదనపల్లెలో జరిగే జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. టీడీపీ నేతలు గంగారపు రామ్‌దాస్‌చౌదరి, లయన్స్ భాస్కర్‌నాయుడు, మార్పూరి సుధాకర్‌నాయుడు, కె.మల్లికార్జుననాయుడు, పెరవలి శ్రీకాంత్X, వాసుశేఖర్, ప్రసాద్, జంగాల శివరామ్, రాజన్న, దొరస్వామినాయుడు, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.


కిశోర్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న టీడీపీ నేతలు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 2, 3



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.



మిథునరాశి: (మే21-జూన్21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



ఫ్రెండ్లీ పోలీసింగ్ మా ప్రాధాన్యం

నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాం... ఈ 2018 సంవత్సరంలో తిరుపతి అర్బన్ జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని మరింతగా పటిష్ఠపరిచి, ప్రజలకు దగ్గర చేయాలని ఆశపడుతున్నా. ఎటువంటి అలజడులూ లేని వాతావరణంలో ప్రజలు ప్రశాంతంగా జీవించే పరిస్థితులు కలిగించడమే ప్రధానంగా భావిస్తున్నా. దేశవిదేశాలనుంచి భక్తులు శ్రీవారిని దర్శించుకునేందుకు వస్తున్నారు... వారందరి ఆకాంక్షలకు అనుగుణంగా తిరుమల, తిరుపతిలో సురక్షిత వాతావరణం ఏర్పాటు చేయడం నూతన సంవత్సరంలో మా ప్రాధాన్యతల్లో మరొకటి. ముఖ్యంగా పోలీస్ వ్యవస్థ ప్రమాణాలను మెరుగుపరచి ఫ్రెండ్లీ పోలీసింగ్‌గా తీర్చిదిద్దడం తక్షణ బాధ్యతగా భావిస్తున్నా.

- అభిషేక్ మహంతి, ఎస్పీ, తిరుపతి అర్బన్ జిల్లా



మల్లయ్యకొండలో మైనింగును వ్యతిరేకిస్తాం: జగన్

తంబళ్లపల్లె/కురబలకోట, డిసెంబర్ 31: వైసీపీ అధినేత జగన్ చేపట్టిన ప్రజాసంకల్ప పాదయాత్ర ఆదివారం తంబళ్లపల్లె, కురబలకోట మండలాల్లోని ఐదు పంచాయతీల పరిధిలో వున్న 15 గ్రామాల్లో సాగింది.ఆదివారం ఉదయం 8.40గంటలకు తంబళ్లపల్లె మండలంలోని మూలపల్లె క్రాస్ నుంచి ప్రారంభమైన జగన్ పాదయాత్ర ఎర్రసానిపల్లె, దిగువముట్రవారిపల్లె, ఎద్దులవారిపల్లెల మీదుగా కన్నెమడుగుకు చేరుకుంది.అక్కడ జగన్ వైసీపీ పతాకావిష్కరణతో పాటు వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం కె.రామిగానిపల్లె, రెడ్డివారిపల్లె క్రాస్, జోగివానిబురుజు, తిమ్మయ్యగారిపల్లెల మీదుగా నడక సాగించాక మధ్యాహ్నం ఒంటిగంటకు భోజన విరామంకోసం ఆపారు. దారి పొడవునా డ్వాక్రా మహిళలు, రైతులు జగన్‌కు విన్నపాలతో కూడిన వినతి పత్రాలు అందజేశారు. పెండేరివారిపల్లెకు చెందిన జాగర్లు, పిల్లనగ్రోవి కళాకారుల నృత్యాల నడుమ యాత్ర కొనసాగింది. ఎద్దులవారిపల్లె వద్ద జగన్ మాట్లాడుతూ ప్రభుత్వం మైనింగ్ పేరుతో చోళరాజుల కాలంలో నిర్మించిన ప్రాచీన సాధుకొండ, మల్లయ్యకొండ సముదాయాలను కొల్లగొట్టేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. గ్రామస్థుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో పనులను అపేసిందన్నారు. తాము సైతం మైనింగ్‌కు వ్యతిరేకంగా పోరాడతామని హామీ ఇచ్చారు.అనంతరం 2.40గంటలకు ప్రారంభమైన పాదయాత్ర కురబలకోట మండలం పరదేశిపల్లె, దాదంవారిపల్లె, తూపల్లె క్రాస్‌ల మీదుగా 5.30గంటలకు ముదివేడు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి,తంబళ్లపల్లె నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి ద్వారకనాథరెడ్డి,ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ చౌడేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



బస్సులో వెళుతున్న ప్రయాణికులకు జగన్ అభివాదం

నేటి పాదయాత్ర ఇలా...

కురబలకోట మండలం ముదివేడు నుంచి సోమవారం ఉదయం ప్రారంభమయ్యే పాదయాత్ర ముదివేడు క్రాస్, నడింపల్లె, ఆర్సీ కురవపల్లె, గడ్డెత్తుపల్లె, నల్లగుట్లపల్లె మీదుగా సాగుతుంది. అనంతరం మదనపల్లె నియోజకర్గంలోని కాయలవారిపల్లె, అడ్డగింటివారిపల్లె,రేగింటివారిపల్లె, సీటీఎం క్రాస్ మీదుగా పాదయాత్ర సాగించి సీటీఎం సమీపంలో జగన్ బస చేస్తారు.

హరితమయంగా ముక్కంటి మహాద్వారం



శ్రీకాళహస్తి, డిసెంబరు 31: శ్రీకాళహస్తీశ్వరాలయ మహాద్వారం హరితమయమైంది. మహాద్వారానికి ఇరువైపులా ఆలయ అధికారులు వేలాడే మొక్కలు ఏర్పాటు చేశారు. ఈ మొక్కలను ఏర్పాటు చేసే బాధ్యత హైదరాబాదుకు చెందిన ఓ సంస్థ చూస్తోంది. మొక్కలు పచ్చగా ఉండేందుకు రోజుకు రెండు పర్యాయాలు నీరు పోసే విధంగా అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. మహద్వారంతో పాటు ఆలయంలోని పలు గోపురాలు, మండపాల వద్ద వేలాడే మొక్కలు ఏర్పాటు చేస్తున్నారు.



పుంగనూరు హౌసింగ్ లీలలపై పీడీ విచారణ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పుంగనూరు, డిసెంబరు 31: పుంగనూరు హౌసింగ్ అధికారులు ఏడేళ్ల బాలిక పేరుతో ఎనిమిదేళ్ల క్రితం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు ఘటనపై చిత్తూరు హౌసింగ్ పీడీ ధనంజయుడు ఆదివారం విచారణకు ఆదేశించారు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'పుంగనూరు హౌసింగ్ అధికారుల లీలలు' అనే శీర్షికతో ఆదివారం కథనం ప్రచురితం కావడంతో పీడీ తీవ్రంగా స్పందించారు. పుంగనూరు హౌసింగ్ డీఈ నరసింహాచారితో మాట్లాడి పసిబిడ్డ ఆధార్ అనుసందానంతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని, బిల్లు ఏలా ఇచ్చారని ప్రశ్నించారు. అర్హతగల అఖిలకు న్యాయం చేయాలని, ఎక్కడ తప్పు జరిగిందో విచారించి నివేదిక పంపాలని ఆదేశించారు.

ఇక 'వైకుంఠ' కష్టాలుండవ్!

- **టైమ్‌స్లాట్ అమలుతో ముందస్తుగానే టోకెన్లు**
- **క్యూలైన్లలో నిరీక్షణకు బ్రేక్**
- **సమయానికి వెళితే చాలు**

తిరుమల, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఏకాదశి, ద్వాదశి సందర్భంగా వైకుంఠ ద్వార దర్శనానికి మూడు రోజులుగా భక్తులు ఇబ్బంది పడ్డారు. అయితే, వచ్చే ఏడాది నుంచి వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల్లో భక్తులకు ఈ ఇబ్బందులుండవు. అప్పటికే సర్వదర్శనంలో టైమ్‌స్లాట్ అమల్లోకి వచ్చేస్తుంది. 2018 డిసెంబరు 18న ఏకాదశి, 19న ద్వాదశి పర్వదినాలు రానున్నాయి. రోజుకు సరాసరి 85 వేలు చొప్పున టైమ్‌తో కూడిన స్లాట్ టోకెన్లను ముందురోజుల్లోనే భక్తులకు జారీ చేసేస్తారు. తమ టోకెన్లపై సూచించిన సమయానికి క్యూ కాంప్లెక్సుల వద్దకు భక్తులు చేరుకుంటే సుమారు మూడు గంటల వ్యవధిలోనే స్వామిని దర్శించుకోవచ్చు. తమకు సూచించిన సమయం వరకు భక్తులు అనుకూలమైన స్థలాల్లో వేచి ఉండొచ్చు. ఇతర సందర్శక ప్రాంతాలను చూడవచ్చు. ఇప్పటి వరకు జరిగినట్లుగా.. ఏకాదశికి ముందురోజు నుంచే క్యూలైన్లో నిరీక్షించే పరిస్థితి ఉండదు. అయితే, వైకుంఠ ఏకాదశి, ద్వాదశి రోజులకు సంబంధించిన టైమ్ స్లాట్ టోకెన్లను ముందుగా జారీచేసే సమయంలో టీటీడీ ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. తిరుమల, తిరుపతిలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న కౌంటర్ల వద్ద తప్పిదాలకు ఆస్కారం లేకుండా పటిష్ఠమైన చర్యలు చేపట్టాలి. అప్పుడే అవకతవకలకు తావులేకుండా క్యూలో వచ్చిన భక్తులకే టోకెన్లు లభించే అవకాశం ఉంటుంది.

స్వచ్ఛ చిత్తూరు ప్రచారకర్తగా నటుడు రఘుబాబు

చిత్తూరు, డిసెంబరు 31: చిత్తూరు నగరపాలక సంస్థ ప్రచారకర్తగా సినీనటుడు రఘుబాబును ఎంపిక చేసినట్లు కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమానికి ఎందరో సినీ ప్రముఖులు అంబాసిడర్లుగా వ్యవహరిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగానే స్వచ్ఛ చిత్తూరుకు సినీనటుడు రఘుబాబు తన భాగస్వామ్యం అందించేందుకు ముందుకొచ్చినట్లు కమిషనర్ చెప్పారు. స్వచ్ఛభారత్ పై ప్రజల్లో చైతన్యం తేవడం, సదస్సులో పాల్గొనేందుకు ఆయన సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు.



ముస్లింలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి


మాట్లాడుతున్న ఇంతియాజ్‌అహ్మద్

వాల్మీకిపురం, డిసెంబర్ 31: ముస్లింలు ఆర్థిక, సామాజిక, విద్యాపరంగా, అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలని సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ డాక్టర్ ఇంతియాజ్‌అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం స్థానికంగా ఏర్పాటు చేసిన ముస్లిం హక్కుల పోరాట సమితి మండల స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం యువత సరైన మార్గాల్లో ముందుకెళ్లాలని, ఐక్యతగా ఉంటూ అభివృద్ధి సాధించాలన్నారు. టీడీపీ రాష్ట్ర మైనార్టీ మాజీ కార్యదర్శి అబ్దుల్ ఖదీం మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా ఉపయోగించుకోవాలని, ప్రభుత్వ నిధులు వెనక్కు పోకుండా ముస్లిం హక్కుల పోరాట సమితి ద్వారా అర్హులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. అనంతరం ఎంహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మసూద్ ఆధ్వర్యంలో నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా అక్బర్, ఉపాధ్యక్షుడిగా ఇక్బాల్‌బాషా, సెక్రటరీగా అల్తాఫ్, కోశాధికారిగా కలీమ్, తదితరులు ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో ముస్లిం మైనార్టీ వెల్‌ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌ఏ కలీమ్, ఎంహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి కలందర్, విశ్రాంత ఎంపీడీవో బషీరుల్లాఖాన్; విశ్రాంత హెచ్‌ఎం జవాద్‌హుస్సేన్, కువైట్ ఇబ్రహీం, డిష్ బ్రదర్స్, సయ్యద్‌బాషా, సాదిక్, జావీద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబంలోనూ సంతోషం



టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథ కాలతో అన్ని కుటుంబాలు సంతోషంగా ఉన్నాయి. మూ డున్నరేళ్ల పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా సీఎం చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారు. రైతు రుణమాఫీ, సీఎం సహాయనిధి, పెన్షన్లు, గృహాలు ఇలా రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధిపొందేలా సీఎం పాలన సాగించారు. నూతన సంవత్సరంలో హంద్రీ-నీవా పనులు పూర్తి చేసి సస్య శ్యామలం చేస్తాం.

- శంకర్ యాదవ్, ఎమ్మెల్యే, తంబళ్లపల్లె

హార్సిలీహిల్స్‌లో ముమ్మర తనిఖీలు

బి.కొత్తకోట, డిసెంబర్ 31: పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పోలీసులు తనిఖీలు చేస్తున్నారు. 2018 నూతన సంవత్సర వేడుకలు హార్సిలీహిల్స్‌లో రెండు రోజుల పాటు జరగనున్నడంతో అందుకు అవసరమైన ఏర్పాట్లు పర్యాటక శాఖ చేపట్టింది. ఇందులో భాగంగా పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు భారీగా తరలి రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. డిసెంబర్ 31 నుంచి జనవరి 1 వరకు హార్సిలీహిల్స్‌లో ద్విచక్రవాహనాలు, ఆటోలు రాకపోకలను నిషేదించారు. హిల్స్‌లో బహిరంగంగా మద్యం సేవించకుండా ఆంక్షలు విధించారు. మదనపల్లె రూరల్ సీఐ మురళీతో పాటు బికొత్తకోట ఎస్‌ఐ మల్లికార్జున, మరో ముగ్గురు ఎస్‌ఐలు, 30మంది బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



కంకణాలు అందిస్తున్న నిర్వాహకులు

నాగాలమ్మ ఆలయంలో విశేష పూజలు

ఏర్పేడు, డిసెంబరు 31: స్థానిక గుంటకట్టమీద ఉన్న నాగాలమ్మ ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు.టీటీడీ హిందు ధర్మప్రచార మండలి సభ్యుడు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో ఉదయం అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి టీటీడీ కంకణాలు, స్వామివారి చిత్రపటాలను అందజేశారు.

అంధకారంలో రాగిగుంట... అవస్థల్లో ప్రజలు

కేవీబీపురం, డిసెంబరు 30: మండలంలోని రాగిగుంట గ్రామంలో వీధిదీపాలు వెలగక అంధకారంలో అలమటిస్తున్నామని గ్రాస్తులు వాపోతున్నారు. గత ఆరు నెలలుగా గ్రామంలోని ఒక్క వీధి ఒక దీపం కూడా వెలగడం లేదని వారు తెలిపారు. దీంతో రాత్రి వేళ్లలో గ్రామం చీకటి మయంగా మారుతోందన్నారు. గ్రామంలో విషపురుగుల సంచారం అధికంగా ఉన్న నేపథ్యంలో వీధి దీపాలు కూడా లేకపోవడంతో రాత్రివేళల్లో బిక్కుబిక్కుమంటూ భయంతో గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రివేళల్లో చిన్నపిల్లలు, మహిళలు ఇళ్ళ నుంచి బయటకు రావడానికి అవస్థలు పడుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణం స్పందించి గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.



చీకటిమయంగా ఉన్న రాగిగుంట - గ్రామంలో వీధి దీపాలు లేని విద్యుత్ స్తంభం

తెగిపడిన విద్యుత్ తీగ

● తప్పిన పెనుప్రమాదం

తొట్టంబేడు, డిసెంబరు 31: మండలంలోని సాయిబాబా ఆలయం సమీపంలో ఆదివారం ఉదయం 33 కేవీ విద్యుత్ తీగ తెగి కిందనే గల 11కేవీ విద్యుత్ తీగలపై పడింది. దీంతో సమీపంలో గల ఇళ్లలో అనుసంధానమై ఉన్న టీవీ, ఫ్రిజ్, కంప్యూటర్, వాషింగ్ మిషన్, మిక్సీ, ఫ్యాన్లు తదితర విద్యుత్ గృహోపకరణాలు కాలిపోయాయి. దీంతో ఆగ్రహించిన సాయిబాబా కాలనీ వాసులు శ్రీకాళహస్తి - చెన్నై మార్గంలో ఎస్వీ గ్రామీణ బ్యాంకు వద్ద రాస్తారోకో చేశారు. దీంతో ఈ మార్గంలో సుమారు గంట సేపు వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ డీఈ ధనశేఖర్ రావు సంఘటనా స్థలానికి చేరుకుని అక్కడి విద్యుత్ లైన్ ను త్వరలోనే మారుస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళనకారులు శాంతించారు. కాగా, బ్యాంకు పనివేళ్లల్లో ఈ ప్రాంతంలో ఎక్కువమంది ప్రజలు తిరుగుతుంటారని స్థానికులు చెబుతున్నారు.అయితే, ఆదివారం సెలవు కావడం గ్రామీణ బ్యాంకు మూసిఉండడంతో ప్రాణ నష్టం జరగలేదని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

ఎంఆర్‌సీకి ప్రింటర్ వితరణ



ప్రింటర్ అందజేస్తున్న సుధాకర్

బుచ్చినాయుడుకండ్రిగ: మండల విద్యా శాఖ కార్యాలయానికి బీఎన్ కండ్రిగలోని శ్రీనివాసతేజ కరస్పాండెంట్ సుధాకర్ ఆదివారం ప్రింటర్‌ను వితరణగా అందించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఎంఆర్‌సీలో ప్రింటర్ లేక పోవడం గుర్తించి దానిని వితరణగా అందించానని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో రవీంద్రనాథ్, మండల టీడీపీ నేత సుధాకర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

'జన్మభూమి'లో టీచర్లదే కీలకపాత్ర



బీఎన్‌కండ్రిగ సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో

బుచ్చినాయుడుకండ్రిగ, డిసెంబరు 31: జనవరి 2 నుంచి 11 వరకు నిర్వహించనున్న జన్మభూమి- మనఊరు కార్యక్రమంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని ఎంఈవో రవీంద్రనాథ్ తెలిపారు. ఆమేరకు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జన్మభూమి జరిగే గ్రామాల్లో ఉపాధ్యాయులు విద్యార్థులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జన్మభూమి కార్యక్రమాన్ని ఓ పండుగలా చేయాలన్నారు. కార్యక్రమలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దళితుల అభివృద్ధే లక్ష్యం : అంబేడ్కర్ స్టార్ కృష్ణ



ఏర్పేడు, డిసెంబరు 31: అంబేడ్కర్ ఆశయాల సాధన కోసం నిరంతరం శ్రమించి 2018వ సంవత్సరంలో దళితుల అభివృద్ధికి కృషి చేస్తానని ఏపీఎస్ ఆర్టీసీ బహుజన వర్కర్స్ యునియన్ రాష్ట్ర అధ్యక్షుడు, అంబేడ్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబేడ్కర్ స్టార్ కృష్ణ తెలిపారు. గత 25 సంవత్సరాలుగా దళితుల అభివృద్ధికి ఎంతో కృషి చేసినట్టు ఆయన తెలిపారు. ఏర్పేడు మండలం పానాయుడుపేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.50 వేలతో ఆర్వో ప్లాంటు, 500 మంది పేద విద్యార్థులకు నోటుపుస్తకాలు, యూనిఫాం అందజేస్తునట్టు తెలిపారు. కొత్త సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగు నింపాలని ఆయన కోరుకున్నారు.

టీడీపీలో కార్యకర్తలకే పట్టం : పొన్నారావు



ఏర్పేడు, డిసెంబరు 31: టీడీపీలో కార్యకర్తలకే ప్రముఖ స్థానం లభిస్తుందని మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ నైనారు పొన్నారావు తెలిపారు. సీఎం చంద్రబాబు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారన్నారు.జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్న జన్మభూమి కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయకత్వంలో దేశం గర్వపడే విధంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. నూతన సంవత్సరంలో టీడీపీ కార్యకర్తలు, ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో తులతూగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడి



పోలీసులు స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహనాలు

వరదయ్యపాళెం, డిసెంబర్ 31: మండలంలోని అయ్యవారిపాళెం గ్రామ పరిసరాల్లో కోడి పందాల స్థావరాలపై ఆదివారం సాయంత్రం పోలీసులు దాడులు నిర్వహించారు. అనంతరం వరదయ్యపాళెం ఎస్ఐ హరిప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ... ఈ దాడుల్లో ఆరుగురు పందెంరాయుళ్ళతో పాటు రూ.2 వేల నగదు, 5 సెల్‌ఫోన్లు, 5 ద్విచక్ర వాహనాలు,4 కోళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేయనున్నట్టు ఎస్ఐ తెలిపారు.

వృద్ధులకు దుస్తులు, దుప్పట్ల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న దాతలు

ఏర్పేడు, డిసెంబరు 31: మండలంలోని మర్రిమందలో ఉన్న రాస్ ది కేర్ సెంటర్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పాపానాయుడు పేటకు చెందిన మాజీ సర్పంచ్ తంబా సుబ్రహ్మణ్యం, కో-ఆప్షన్ ఎంపీటీసీ సభ్యుడు చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు ఆదివారం వస్త్రదానం చేశారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు వన భోజనాన్ని ఏర్పాటు, చేసి దుప్పట్లు, చీరలు,పంచెలు, టవళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో కరుణాకర్, కుమార్, గుడిమల్లం ఆలయ చైర్మన్ గిరినాయుడు, పాపానాయుడుపేట సర్పంచ్ గోవిందస్వామి మొదలియార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో ఏర్పేడు మండలం

▸▸ మాజీ జడ్పీటీసీ పేరం ధనంజయ నాయుడు



ఏర్పేడు : ఏర్పేడు మండలం 2018వ సంవత్సరంలో అభివృద్ధి పథంలో పయనిం చాలని కోరుకుంటున్నట్లు మండల మాజీ జడ్పీటీసీ పేరం ధనంజయ నాయుడు పేర్కొ న్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పరుగులు తీయిస్తున్నారన్నారు. ప్రజాస్వామయ్య పద్ధతిలో టీడీపీ గ్రామ, మండల జిల్లా కమిటీలను ఎన్నకోవడంతో ఇతర పార్టీలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సహకారంతో ప్రజా సమస్యలు పరిష్క రిస్తామన్నారు. నిరు ద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. ప్రజలందరూ చంద్ర బాబుకు మద్దతు ఇవ్వాలని కోరారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

బుచ్చినాయుడుకండ్రిగ, డిసెంబర్ 31: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ క్యాలెండర్, డైరీని ఆదివారం ఎంఈవో రవీంద్రనాథ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకుడు సుధాకర నాయుడు, ఎస్టీయూ నాయకులు మునిశేఖర్, రామచంద్రయ్య, యువశ్రీ మురళి, సుధాకర్, చంద్రయ్య, చంద్రశేఖర్, భాను, మోహన్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో తంగేళ్లపాళెం



రుణమాఫీ పత్రాలు అందజేస్తున్న చంద్రశేఖర నాయుడు

తొట్టంబేడు, డిసెంబరు 31: మండలంలోని తంగేళ్లపాళెం పంచాయతీ అభివృద్ధి పథంలో నడుస్తోందని సర్పంచ్ చంద్రశేఖర నాయుడు అన్నారు. ఎమ్మెల్యే బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు సహకారంతో పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. పంచాయతీలో రూ.1.5 కోట్లతో సీసీరోడ్లు, రూ.80 లక్షలతో వాటర్ ట్యాంకులు, రూ.13.30 లక్షలతో పంచాయతీ భవనాలు, రూ.1.5 లక్షలతో నూతనంగా వాటర్ పైపులైన్లు ఏర్పాటు, ఆర్వో ప్లాంటు, ఇంటింటికీ తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ రైతులకు రుణమాఫీ పత్రాలు అందజేశామని తెలిపారు. పంచాయతీ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం : మునస్వామి యాదవ్




ఎమ్మెల్యే ఆదిత్య, మంత్రి లోకేష్‌తో మునిస్వామి యాదవ్

కేవీబీపురం, డిసెంబరు 31: టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని కేవీవీపురం మండల టీడీపీ అధ్యక్షుడు మునస్వామి యాదవ్ అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. 2018వ సంవత్సరంలో కూడా మంత్రి అమరనాథ రెడ్డి, ఎమ్మెల్యేలు బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి, తలారి ఆదిత్య సహకారాలతో మరింతగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. కాగా, ఈ నవ వసంతం కోటి ఉషస్సులతో తరలివచ్చి సకల సుభాలకు సంకేతం కావాలని, ప్రతి ఇంటా ఆనందోత్సాహాలు వెల్లివిరియాలని కోరుకుంటూ నట్టు చెప్పారు. పార్టీ నేతలకు, ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.









హంద్రీ-నీవా పూర్తయితే మంచి రోజులే



తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో తాగునీటికి సైతం ఇబ్బందులు పడుతున్న పడమటి ప్రాంత ప్రజలకు హంద్రీ-నీవా పనులు 2018లో నైనా పూర్తిచేస్తే మంచి రోజులు వచ్చినట్లు. హంద్రీ-నీవా పనులు నత్తనడకన సాగుతున్నాయి. ప్రజలకు మంచి చేయాలన్న చిత్తశుద్ధి పాలకులకు ఉంటే ఈ ఏడాదైన హంద్రీ-నీవా పనులు పూర్తి చేసి తాగు, సాగునీరందించాలి. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తే సంతోషం నెలకుంటుంది.

- తిప్పారెడ్డి, ఎమ్మెల్యే, మదనపల్లె

వైసీపీ శ్రేణుల స్కూటర్ ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే తిప్పారెడ్డి తదితరులు

మదనపల్లె రూరల్, డిసెంబర్ 31: వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం వైసీపీ శ్రేణులు మదనపల్లె పట్టణంలో స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే తిప్పారెడ్డి కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ అంబేద్కర్ సర్కిల్, టౌన్‌బ్యాంకు సర్కిల్, నిమ్మనపల్లె రోడ్డు, బెంగళూరు బస్టాండు, కదిరిరోడ్డు మీదుగా నీరుగట్టువారిపల్లెకు చేరుకుంది. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర విజయవంతం కాలాలని ఈ ర్యాలీ నిర్వహించామన్నారు. సీటీఎం క్రాస్‌లో జరిగే సదస్సుకు వేలసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే తిప్పారెడ్డి, కౌన్సిలర్లు షమీంఅస్లాం, జింకా వెంకటాచలపతి, బాలగంగాధర్ రెడ్డి, రఫీ, బి.ఏ.ఖాజా తదితరులు పాల్గొన్నారు.

సెల్ పోయిందని యువకుడి ఆత్మహత్యాయత్నం

మదనపల్లె క్రైం, డిసెంబర్ 31: సెల్‌ఫోన్ పోయిందని యవకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శనివారం రాత్రి ములకలచెరువు మండలంలో జరిగింది. కుటుంబ సభ్యుల కథనం మేరకు ములకలచెరువు మండలం చౌడసముద్రం పంచాయతీ చుంచువారిపల్లెకు చెందిన వాసుదేవరెడ్డి కుమారుడు వెంకటేశ్వర్‌రెడ్డి తంబళ్లపల్లెలో వైఎస్ జగన్‌మోన్‌రెడ్డి బహిరంగ సభకు వెళ్లాడని, ఆ సభలో తన సెల్‌ఫోన్ పోవడంతో ఇంట్లో తెలిస్తే కొడతారన్న భయంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారు.

ఆటో బోల్తా.. డ్రైవర్ మృతి



రవీంద్రనాయక్

వాల్మీకిపురం, డి సెంబర్ 31: ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి వాల్మీకిపురం సమీపంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. స్థానిక నమాజు కట్టవీధికి చెందిన బి.రవీంద్రనాయక్(35) ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం రాత్రి మదనపల్లె నుంచి ఆటోలో వాల్మీకిపురానికి వస్తుండగా పింగాణీ ఫ్యాక్టరీ సమీపంలో రహదారిపై ఎద్దును తప్పించబోయి ఆటో బోల్తా పడింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన డ్రైవర్ రవీంద్రనాయక్‌ను స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి ఎస్ఐ వెంకటేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుడికి భార్య సరస్వతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య సరస్వతి రెండేళ్ల క్రితం కువైట్‌కు వెళ్ళారు. తండ్రి మరణంతో పిల్లలు అనాధలయ్యారు.





ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి



నూతన ఏడాదిలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కోరారు. ప్రశాంతంగా ముగిసిన 2017వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతున్నట్లు ఆయన చెప్పారు. 2018వ సంవత్సరంలో వర్షాలు బాగా కురిసి రాష్ట్రమంతా సుభిక్షంగా ఉండాలని కోరకుంటున్నాట్లు తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా రక్షణకే ఆంక్షలు కట్టుదిట్టం



ఏపీసీడ్స్ కూడలి వద్ద పరిశీలిస్తున్న డీఎస్పీ వెంకటకిషోర్

శ్రీకాళహస్తి, డిసెంబరు 31: నూతన సంవత్సర వేడుకల్లో ప్రజా రక్షణ కోసమే కట్టుదిట్టమైన ఆంక్షలు అమలు చేయనున్నట్లు శ్రీకాళహస్తి డీఎస్పీ వెంకటకిషోర్ తెలిపారు. న్యూఇయర్ సందర్భంగా ఆంక్షలు అమలు చేసేందుకు ఆదివారం డీఎస్పీ 1వ పట్టణ సీఐ సత్యనారాయణతో కలిసి పట్టణంలోని పలు కూడళ్లలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మీడియాతో మాట్లాడుతూ... పట్టణంలోని ప్రధాన కూడళ్లలో బారికేడ్లు ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా ఒక్కో కూడలిలో పోలీసు బృందాలను ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలోని ఏపీసీడ్స్, పెండ్లిమండపం,భేరివారి మండపం, సూపర్‌బజారు, బిక్షాల గాలిగోపురం, ముత్యాలమ్మ గుడివీధి, ఆర్టీసీ బస్టాండు, వీఎంసీ కూడలి, కార్గిల్‌సెంటర్, కుమారస్వామి తిప్ప తదితర ప్రాంతాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా డిసెంబరు 31 సాయంత్రం నుంచే పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో డ్రంకన్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేపట్టినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. పికెట్ బృందాలతో పాటు నాలుగు సంచార పోలీసు వాహనాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ మేరకు ఆదివారం పోలీసు వాహనాల ద్వారా నూతన సంవత్సర ఆంక్షలపై ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఈ ఆంక్షల అమలుకు పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ భగవాన్, రక్షక్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే టీడీపీ ధ్యేయం



కార్యక్రమంలో పాల్గొన్న మోహన్ తదితరులు

శ్రీకాళహస్తి, డిసెంబరు 31: పేదల సంక్షేమమే టీడీపీ ధ్యేయమని శాప్ మాజీ చైర్మన్ పీఆర్ మోహన్ చెప్పారు. పట్టణంలోని 18వ వార్డులో ఆదివారం ఆయన ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని చెప్పారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు పలు దేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలను రాష్ట్రానికి ఆహ్వానిస్తున్నారన్నారు. 2వ తేదీ నుంచి జరగనున్న జన్మభూమి - మా ఊరు గ్రామ సభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నివేదిత మోరె, ప్రసాదనాయుడు,మిన్నల రవి, టీడీపీ నాయకులు మల్లిఖార్జనగౌడ్, సుబ్బరత్నమ్మ, భాస్కర్, కుమార్, ప్రమీలమ్మ, హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాల సమయం పెంపు



మద్యం కొనుగోలు చేస్తున్న మందుబాబులు

శ్రీకాళహస్తి అర్బన్, డిసెంబరు 31: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలో మద్యం దుకాణాల నిర్వహణ సమయాన్ని పెంచారు. పట్టణంలోని మద్యం దుకాణాలకు రాత్రి 10 గంటలకు మూసివేయాల్సి ఉంది. అయితే దీనిని రెండు గంటలు అదనంగా పెంచి రాత్రి 12 గంటల వరకు అనుమతించారు. బార్లను రాత్రి ఒంటి గంట వరకు తెరచి ఉంచుకునే విధంగా సడలించారు. బార్లకు మాత్రం సోమవారం రాత్రి కూడా ఈ సడలింపు వర్తిస్తుందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆదివారం సాయంత్రం నుంచే మద్యం దుకాణాల వద్ద సందడి నెలకొంది.

క్రీడలతోనే శారీరక దృఢత్వం



క్రికెట్ క్రీడాకారులతో ఆనంద్

శ్రీకాళహస్తి అర్బన్, డిసెంబరు 31: క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం లభిస్తాయని బీజేపీ నేత కోలా ఆనంద్ అన్నారు. పట్టణంలో ఎస్వీయే డిగ్రీ కళాశాలలో శ్రీకాళహస్తి క్రికెట్ క్లబ్ మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ ప్రతిభ చూపిన క్రీడాకారులను అభినందించారు. మొదటి సంవత్సరం ఉత్తమ బ్యాట్స్‌మెన్‌గా ఆనంద్, మునిచంద్ర,ప్రభు, ఉత్తమ బౌలర్లుగా లోక, హేమ, సురేష్, ఉత్తమ ఫీల్డర్లుగా చినబాబు, గోవర్ధన్ , వరను ఎంపిక చేశారు. వారికి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపకుడు కిషోర్, వర్మ, మురళి, బాషా, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వార్డులో బీజేపీ జెండా ఎగరాలి : ఆనంద్



పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఆనంద్

శ్రీకాళహస్తి, డిసెంబరు 31: పురపాలక సంఘ పరిధిలోని ప్రతి వార్డులో బీజేపీ జెండా రెపరెపలాడాలని ఆ పార్టీ నేత కోలా ఆనంద్ అన్నారు. పట్టణంలోని 13వ వార్డులో ఆదివారం ఆయన పార్టీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాల్సిన అవసరముందన్నారు. ప్రధాని మోదీ, జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ఆధ్వర్యంలో పార్టీ వరుస విజయాలు సాధిస్తోందన్నారు. అదే తరహాలో శ్రీకాళహస్తిలో కూడా పార్టీని బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ పుష్పా యాదవ్, బూత్ కమిటీ సభ్యులు శ్యామ్, ప్రదీప్, కార్తీక్, మురళి, బద్రినారాయణ, నాగార్జున, నాయకులు రమేష్‌బాబు, అరవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల కాస్మోటిక్ యార్జీలు పెంచండి

శ్రీకాళహస్తి అర్బన్, డిసెంబరు 31: విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని ఏఐఎస్ఎఫ్ ఏరియా అధ్యక్షుడు వినోద్‌కుమార్ డిమాండు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయం కూడలి వద్ద హాస్టల్ విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

శ్రీకాళహస్తి రూరల్, డిసెంబర్ 31: శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. గుండె వైద్య నిపుణుడు అశోక్‌కుమార్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. షుగర్ వ్యాధి నిపుణులు పుహజంతి, జనరల్ ఫిజీషియన్ హంసధ్వని, నెఫ్రాలజిస్ట్ అనిల్, న్యూరాలజిస్ట్ ప్రసాద్ రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

స్కిమ్స్‌లో ఘనంగా ఫ్రెషర్స్‌డే



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మిద్దెల హరి

శ్రీకాళహస్తి, డిసెంబరు 31: పట్టణంలోని స్కిమ్స్ డీఎడ్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ మిద్దెల హరి మాట్లాడుతూ జూనియర్, సీనియర్ విద్యార్థులు సోదర భావంతో మెలగాలని సూచించారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని కోరుకున్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీకాళహస్తి

సాయిరాం	:జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్
బలరాం	: ఒక్క క్షణం
శ్రీనివాస	: తొలిపరిచయం
విజయలక్ష్మి	: గరుడవేగ
ఆర్.ఆర్	:ఎంసీఏ(మిడిల్‌క్లాస్‌అబ్బాయి)
రామచంద్ర	: హలో

పైపులైన్ పనుల పరిశీలన



పైపులైనును పరిశీలిస్తున్న కమిషనర్

శ్రీకాళహస్తి, డిసెంబరు 31: పట్టణంలోని 14వ వార్డులో దుర్గమ్మకొండ వద్ద జరుగుతున్న పైపులైను పనులను ఆదివారం కమిషనరు రమేష్‌బాబు పరిశీలించారు. దుర్గమ్మ కొండ మీద గల ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకు నుంచి జెట్టిపాళెం వరకు వచ్చే తాగునీటి పైపులైను సుమారు 140 అడుగుల మేర దెబ్బతింది. ఈ నేపథ్యంలో వీటిని మరమ్మతు చేయించాలని స్థానిక కౌన్సిలరు కంఠా ఉదయ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఆమేరకు రూ.80 వేలతో మరమ్మతులు చేయించారు.

సమాజానికి మార్గదర్శకులు ఉపాధ్యాయులు

శ్రీకాళహస్తి, డిసెంబరు 31: సమాజానికి మార్గదర్శకులు ఉపాధ్యాయులేనని శ్రీకాళహస్తి డీఎస్పీ వెంకటకిషోర్ అన్నారు. ఆదివారం ఆయన రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ముద్రించిన 2018 సంవత్సరపు క్యాలెండరును పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర నాయకుడు యువశ్రీ మురళి, వెంకటసుబ్బయ్య, రామకృష్ణయ్య, కృష్ణయ్య, రవి, సీపీఐ నేత గురవయ్య పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి, డిసెంబరు 31 : శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఫిబ్రవరి 8 నుంచి నిర్వహించనున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు సిద్ధం కావాలని అధికారులను ఆలయ కార్యనిర్వహణాధికారి భ్రమరాంబ ఆదేశించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలన భవనంలో అధికారులు, అర్చకులు, సిబ్బందితో ఆమె ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ముక్కంటి ఆలయంలో ఫిబ్రవరి8 నుంచి 21వరకు మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కేటాయించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలన్నారు.

ఫిబ్రవరి 8 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

ఏర్పాట్లపై సమీక్షించిన ఈవో భ్రమరాంబ

ఇంజనీరింగ్‌శాఖ అధికారులు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పనుల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఆలయ ఈఈ వెంకట నారాయణ, సంబంధం గురుకుల్, కరుణాస్వామి పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలకు 10లోగా దరఖాస్తుల ఆహ్వానం

ఉత్సవాలను పురస్కరించుకుని ధూర్జటి కళాప్రాంగణంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు ఆసక్తి గల వారు జనవరి 10వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఈవో భ్రమరాంబ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాకారులు తమ దరఖాస్తులను నేరుగా లేదా పోస్టు ద్వారా కాని ముక్కంటి ఆలయ పరిపాలన భవనానికి అందేటట్లు చూడాలన్నారు. గడువు తరువాత వచ్చే దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు.

ప్రతి భక్తుడికీ వరసిద్ధుడి దర్శనం : ఈవో

ఐరాల(కాణిపాకం), డిసెంబర్ 31: వరసిద్ధుడి ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడికీ స్వామి దర్శనం కలిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ ఈవో పూర్ణచంద్రరావు పేర్కొన్నారు. దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ఆలయంలో నూతన సం వత్సరాది వేడుకలను రద్దు చేసినట్లు గుర్తుచేశారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామని చెప్పారు.తెల్లవారుజామున 3 గంటలకు మూలవిరాట్‌కు అభిషేకం నిర్వహించి భక్తులకు స్వామి దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. వీఐపీలు ఉదయం 6లోపు, సాయంత్రం 6 గంటల తర్వాత స్వామి దర్శనానికి రావాలని కోరారు. రద్దీ దృష్ట్యా సోమవారం స్వామి ఆర్జిత సేవలను రద్దు చేస్తున్నట్లు వివరించారు.





ఫిబ్రవరి 8 నుంచి

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

ఏర్పాట్లపై సమీక్షించిన ఈవో భ్రమరాంబ


ఆలయ అధికారులతో సమావేశమైన ఈవో భ్రమరాంబ

శ్రీకాళహస్తి, డిసెంబరు 31 : శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఫిబ్ర వరి 8 నుంచి నిర్వహించనున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మో త్సవాలకు సిద్ధం కావాలని ఆలయ కార్యనిర్వహణాధికారి భ్రమరాంబ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆమె శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలన భవనంలో అధికారులు, అర్చకులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ముక్కంటి ఆలయంలో ఫిబ్రవరి 8 నుంచి 21 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ బ్రహ్మోత్సవాలను విజయ వంతం చేయడానికి ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయా లని ఆదేశించారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా జరపాలని చెప్పారు. శాఖల వారీగా కేటాయించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఇంజనీ రింగ్‌శాఖ అధికారులు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పనుల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఆలయ ఈఈ వెంకటనారాయణ, సంబంధం గురుకుల్, కరుణాస్వామి తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ధూర్జటి కళాప్రాంగణంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు ఆసక్తి గల వారు ఈ నెల 10వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఈవో భ్రమరాంబ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాకారులు దరఖాస్తులను నేరుగా లేదా పోస్టు ద్వారా కాని ముక్కంటి ఆలయ పరిపాలన భవనానికి అందేటట్లు చూడాలన్నారు. గడువు తరువాత వచ్చే దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు.

ప్రతి భక్తుడికీ వరసిద్ధుడి దర్శనం: ఈవో

ఐరాల(కాణిపాకం), డిసెంబర్ 31: వరసిద్ధుడి ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడికీ స్వామి దర్శనం కలిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ ఈవో పూర్ణచంద్ర రావు పేర్కొన్నారు. దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ఆలయంలో నూతన సంవత్సరాది వేడుకలను రద్దు చేసినట్లు గుర్తుచేశారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామని చెప్పారు. తెల్లవారుజామున 3 గంటలకు మూలవిరాట్‌కు అభిషేకం నిర్వహించి భక్తులకు స్వామి దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. వీఐపీలు ఉదయం 6లోపు, సాయంత్రం 6 గంటల తర్వాత స్వామి దర్శనానికి రావాలని కోరారు. రద్దీ దృష్ట్యా సోమవారం స్వామి ఆర్జిత సేవలను రద్దు చేస్తున్నట్లు వివరించారు. భక్తుల కోసం 1.50 లక్షల లడ్డూలు, 10 వేల వడలు, 15 వేల చిత్రాన్నం ప్యాకెట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రసాదాల విక్రయానికి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. తిరుపతి, చిత్తూరు నుంచి కాణిపాకం విచ్చేసే భక్తుల సౌకర్యార్థం ప్రతి 15 నిముషాలకు ఒక బస్సును ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.

ప్రగతి పథంలో తొట్టంబేడు మార్కెట్ కమిటీ



తొట్టంబేడు: మండలంలోని తొట్టంబేడు మార్కెట్ కమిటీ ప్రగతిపథంలో దూసుకెళుతోందని మార్కెట్ కమిటీ చైర్మన్ బి. రామాంజుల నాయుడు అన్నారు. తాను చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి తొట్టంబేడు, కేవీబీపురం, బీఎన్ కండ్రిగ మండలాల్లో రైతుల సంక్షేమం కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. తన అభివృద్ధికి మాజీ మంత్రి గోపాలకృష్ణారెడ్డి, ప్రస్తుత మంత్రి అమరనాధ్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే తలారి ఆదిత్య సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. 2018లో రైతులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన కరుకున్నారు.











ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పుంగనూరు హౌసింగ్ లీలలపై

పీడీ ధనంజయుడి విచారణ

పుంగనూరు, డిసెంబరు 31: పుంగనూరు హౌసింగ్ అధికారులు ఏడేళ్ల బాలిక పేరుతో ఎనిమిదేళ్ల క్రితం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు ఘటనపై చిత్తూరు హౌసింగ్ పీడీ ధనంజయుడు ఆదివారం విచారణకు ఆదేశించారు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'పుంగనూరు హౌసింగ్ అధికారుల లీలలు' అనే శీర్షికతో ఆదివారం కథనం ప్రచురితం కావడంతో పీడీ తీవ్రంగా స్పందించారు. పుంగనూరు హౌసింగ్ డీఈ నరసింహాచారితో మాట్లాడి పసిబిడ్డ ఆధార్ అనుసందానంతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని, బిల్లు ఏలా ఇచ్చారని ప్రశ్నించారు. అర్హతగల అఖిలకు న్యాయం చేయాలని, ఎక్కడ తప్పు జరిగిందో విచారించి నివేదిక పంపాలని ఆదేశించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఊరంతా ఒక్కటై వనభోజనం




వనభోజనాలు చేస్తున్న జనం - ఆటల పోటీలలో చిన్నారుల సంబరం (ఫైల్‌ఫొటోలు)



పెద్ద పండుగగా నిర్వహించే సంక్రాంతి సీజనులో గ్రామాల్లో వనభోజనాలు నిర్వహించడం ఆనవాయితీ. ప్రజలు ప్రతి ఇంటికీ చందా వేసుకొని దగ్గర్లోని ఆలయాలు, మామిడితోపులలో అందరూ కలసి భోజనాలు చేస్తారు. సంవత్సర కాలం పాటు కష్టపడిన రైతులు, కూలీలు, మహిళలు కుటుంబాలతో ఒక్కచోట చేరి ఆనందంగా గడుపుతారు. వనభోజనాల రోజు పొద్దున్నుంచీ ఒకటే సందడి. ఆడవాళ్లకు, మగవాళ్లకు, చిన్నారులకు రకరకాల ఆటల పోటీలను నిర్వహిస్తారు. అంత్యాక్షరి ఆడతారు. విజేతలకు బహుమతులను అందిస్తారు. అమ్మాయిలు చెట్లకు ఊయలలు కట్టి ఊగుతారు. యువకులైతే బావుల్లో, చెరువుల్లో ఈతలతో కాలక్షేపం చేస్తారు. చెట్ల కింద పొయ్యిలు పెట్టి వంటలు వండి అక్కడే వడ్డిస్తారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రోజంతా చెట్లకిందే గడుపుతారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా హాయిగా సేద తీరడం పండగలో ఏటా జరిగే తంతు.

- ఐరాల

మల్లయ్యకొండలో మైనింగును వ్యతిరేకిస్తాం: జగన్

తంబళ్లపల్లె/కురబలకోట, డిసెంబర్ 31: వైసీపీ అధినేత జగన్ చేపట్టిన ప్రజాసంకల్ప పాదయాత్ర ఆదివారం తంబళ్లపల్లె, కురబలకోట మండలాల్లోని ఐదు పంచాయతీల పరిధిలో వున్న 15 గ్రామాల్లో సాగింది. ఎద్దులవారిపల్లె వద్ద జగన్ మాట్లాడుతూ ప్రభుత్వం మైనింగ్ పేరుతో చోళరాజుల కాలంలో నిర్మించిన ప్రాచీన సాధుకొండ, మల్లయ్యకొండ సముదాయాలను కొల్లగొట్టేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. గ్రామస్థుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో పనులను అపేసిందన్నారు. తాము సైతం మైనింగ్‌కు వ్యతిరేకంగా పోరాడతామని హామీ ఇచ్చారు.అనంతరం 2.40గంటలకు ప్రారంభమైన పాదయాత్ర కురబలకోట మండలం పరదేశిపల్లె, దాదంవారిపల్లె, తూపల్లె క్రాస్‌ల మీదుగా 5.30గంటలకు ముదివేడు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, తంబళ్లపల్లె నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి ద్వారకనాథ రెడ్డి,ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చౌడేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి పాదయాత్ర ఇలా...

ముదివేడు నుంచి సోమవారం ఉదయం ప్రారంభమ య్యే పాదయాత్ర ముదివేడు క్రాస్, నడింపల్లె, ఆర్వీ కురవ పల్లె, గడ్డెత్తుపల్లె, నల్లగుట్లపల్లె మీదుగా సాగుతుంది. అనంతరం మదనపల్లె నియోజకర్గంలోని కాయలవారిపల్లె, అడ్డగింటివారిపల్లె,రేగింటివారిపల్లె, సీటీఎం క్రాస్ మీదుగా పాదయాత్ర సాగించి సీటీఎం సమీపంలో జగన్ బస చేస్తారు.


బస్సులో వెళుతున్న ప్రయాణికులకు జగన్ అభివాదం




న్యూఇయర్‌కు చేపల ఆహ్వానం



కుప్పం, డిసెంబర్ 31 : కుప్పంలో చేపల వ్యాపారులు నూతన ఆంగ్ల సంవత్సరానికి వినూత్న పద్ధతిలో స్వాగతం పలికారు. కుప్పం పట్టణంలోని పలమనేరు- కుప్పం బైపాస్ మార్గంలో ఓవర్ బ్రిడ్జి కూడలి వద్ద చేపల మార్కెట్ నడుస్తుంది. ఆదివారం కావడంతో ఈ ప్రాంతంలో పలువురు వ్యాపారులు ఉదయం నుంచి విక్రయాలు జరిపారు. సోమవారం నూతన సంవత్సరం ప్రారంభమవుతున్న తరుణంలో చేపలను హ్యాపీ న్యూఇయర్ అనే వాక్యం ఆంగ్ల అక్షరాలలో వచ్చేలా చేపలను పేర్చి ప్రదర్శించారు.





మల్లయ్యకొండలో మైనింగును వ్యతిరేకిస్తాం: జగన్


బస్సులో వెళుతున్న ప్రయాణికులకు జగన్ అభివాదం

తంబళ్లపల్లె/కురబలకోట, డిసెంబర్ 31: వైసీపీ అధినేత జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర ఆదివారం తంబళ్లపల్లె, కురబలకోట మండలాల్లోని ఐదు పంచాయతీల పరిధిలో వున్న 15 గ్రామాల్లో సాగింది. ఎద్దులవారిపల్లె వద్ద జగన్ మాట్లాడుతూ ప్రభుత్వం మైనింగ్ పేరుతో చోళరాజుల కాలంలో నిర్మించిన ప్రాచీన సాధుకొండ, మల్లయ్యకొండ సముదాయాలను కొల్లగొట్టేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. గ్రామస్థుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో పనులను అపేసిందన్నారు. తాము సైతం మైనింగ్‌కు వ్యతిరేకంగా పోరాడతామని హామీ ఇచ్చారు.అనంతరం 2.40గంటలకు ప్రారంభమైన పాదయాత్ర కురబలకోట మండలం పరదేశిపల్లె, దాదంవారిపల్లె, తూపల్లె క్రాస్‌ల మీదుగా 5.30గంటలకు ముదివేడు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, తంబళ్లపల్లె నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి ద్వారకనాథరెడ్డి,ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చౌడేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి పాదయాత్ర ఇలా...

ముదివేడు నుంచి సోమవారం ఉదయం ప్రారంభమయ్యే పాదయాత్ర ముదివేడు క్రాస్, నడింపల్లె, ఆర్సీ కురవపల్లె, గడ్డెత్తుపల్లె, నల్లగుట్లపల్లె మీదుగా సాగుతుంది. అనంతరం మదనపల్లె నియోజకర్గంలోని కాయలవారిపల్లె, అడ్డగింటివారిపల్లె,రేగింటివారిపల్లె, సీటీఎం క్రాస్ మీదుగా పాదయాత్ర సాగించి సీటీఎం సమీపంలో జగన్ బస చేస్తారు.









ఊరంతా ఒక్కటై వనభోజనం



ఆటల పోటీలలో చిన్నారుల సంబరం (ఫైల్‌ఫొటో)

పెద్ద పండుగగా నిర్వహించే సంక్రాంతి సీజనులో గ్రామాల్లో వనభోజనాలు నిర్వహించడం ఆనవాయితీ. ప్రజలు ప్రతి ఇంటికీ చందా వేసుకొని దగ్గర్లోని ఆలయాలు, మామిడితోపులలో అందరూ కలసి భోజనాలు చేస్తారు. సంవత్సర కాలం పాటు కష్టపడిన రైతులు, కూలీలు, మహిళలు కుటుంబాలతో ఒక్కచోట చేరి ఆనందంగా గడుపుతారు. వనభోజనాల రోజు పొద్దున్నుంచీ ఒకటే సందడి. ఆడవాళ్లకు, మగవాళ్లకు, చిన్నారులకు రకరకాల ఆటల పోటీలను నిర్వహిస్తారు. అంత్యాక్షరి ఆడతారు. విజేతలకు బహుమతులను అందిస్తారు. అమ్మాయిలు చెట్లకు ఊయలలు కట్టి ఊగుతారు. యువకులైతే బావుల్లో, చెరువుల్లో ఈతలతో కాలక్షేపం చేస్తారు. చెట్ల కింద పొయ్యిలు పెట్టి వంటలు వండి అక్కడే వడ్డిస్తారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రోజంతా చెట్లకిందే గడుపుతారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా హాయిగా సేదతీరడం పండగలో ఏటా జరిగే తంతు.



- ఐరాల



వనభోజనాలు చేస్తున్న జనం (ఫైల్‌ఫొటో)

న్యూఇయర్‌కు చేపల ఆహ్వానం

కుప్పం, డిసెంబర్ 31 : కుప్పంలో చేపల వ్యాపారులు నూతన ఆంగ్ల సంవత్సరానికి వినూత్న పద్ధతిలో స్వాగతం పలికారు. సోమవారం నూతన సంవత్సరం ప్రారంభమవుతున్న తరుణంలో చేపలను హ్యాపీ న్యూఇయర్ అనే వాక్యం ఆంగ్ల అక్షరాలలో వచ్చేలా చేపలను పేర్చి ప్రదర్శించారు.

















పుంగనూరు


రామకృష్ణ (ఫైల్ ఫొటో)

గుండెపోటుతో మాజీ కౌన్సిలర్ మృతి

పుంగనూరు రూరల్, డిసెంబరు 31: మాజీ మున్సిపల్ కౌన్సిలర్, టీడీపీ నాయకుడు రామకృష్ణ ఆదివారం సాయంత్రం గుండె పోటుతో మృతి చెందారు. రామకృష్ణ మృతదేహానికి టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఎన్. శ్రీనాథరెడ్డి, కౌన్సిలర్ గీతమ్మ, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు ప్రసాద్, చంద్ర, పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢసంతాపాన్ని వ్యక్తం చేశారు. టీడీపీ నాయకులు సుబ్బరాయప్ప, నదీం, మధుసూదన్ రాయల్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎర్రాతివారిపల్లె అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు

సదుం, డిసెంబరు 31: నూతన సంవత్సరాదిని పురస్కరించుకొని ఎర్రాతివారిపల్లె అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలిరానుండడంతో ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. పీలేరు ఆర్టీసీ డిపో నుంచి ఎర్రాతివారిపల్లెకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నారు. ఆలయ ధర్మకర్త, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన ఏర్పాట్లను ఏర్పాట్లు చేశారు.



అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తాం: టీడీపీ

పుంగనూరు రూరల్, డిసెంబరు 31: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడానికే జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జి ఎం.వెంకటరమణరాజు తెలిపారు. ఆదివారం స్థానిక రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమీ పాఠశాల ఆవరణలో టీడీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ.120కోట్లతో నీరు-చెట్టు పనులు, రూ.100కోట్ల ఇన్ పుట్‌సబ్సిడీ ద్వారా రైతులకు ప్రభుత్వం అందజేసినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీకి కట్టుబడి ప్రతి మహిళా సంఘసభ్యులకు రూ.10వేలు అందజేసినట్లు తెలిపారు. టీడీపీ పాలన కాలంలోనే ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్డు వేయడం జరిగిందన్నారు. నియోజక వర్గానికి రెండువేలు పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. జన్మభూమి కార్యక్రమంలో అర్హులను గుర్తించి పింఛన్లు, రేషన్ కార్డులు, ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు శ్రీకాంత్, కుమార్‌రాజా, ప్రకాశ్, ఎంపీటీసీలు కేశవరెడ్డి, వెంకటస్వామి, టీడీపీ నాయకులు ఖలీల్, నాగరాజ, వెంకటరెడ్డి, న్యాయవాది మనోహర్, బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, కేశవమూర్తి, దినేశ్, శ్రీనివాసులు, చంద్ర, భాషా తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరమణరాజు

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ కెఎల్.వర్మ

పుంగనూరు, డిసెంబరు 31: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత సాధికారమిత్రలపై ఉందని మున్సిపల్ కమిషనర్ కెఎల్.వర్మ పేర్కొన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలో సమస్యలు గుర్తించడానికి మహిళలను ఎంపికచేసి వారు నిర్వహించాల్సిన విధులను వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెత్త రోడ్డుపై వేయకుండా, ప్రతి ఒక్కరూ మల మూత్రవిసర్జన బహిరంగ ప్రదేశాల్లో చేయకుండా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. మున్సిపాలిటీకి చెల్లించాల్సిన పన్నులు సకాలంలో చెల్లించేలా చూడాలన్నారు. ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం నిర్వహించిన ఆర్పీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఖాళీ స్థలాలను గుర్తించాలని అన్నారు. పొడి చెత్తతో సేంద్రియ ఎరువులను తయారు చేసి దాంతో వచ్చే ఆదాయాన్ని సంబంధిత ఆర్పీలకే ఇవ్వడం జరుగుతుందన్నారు. సేంద్రియ ఎరువు కిలో రూ.20తో విక్రయించవచ్చన్నారు. సమావేశంలో కౌన్సిలర్ అమ్ము, టీడీపీ పట్టణాధ్యక్షుడు ఖలీల్, పీవో మధుసూధన్ రెడ్డి, సీవోలు అనిత, సుజాత, ఆర్పీలు, మహిళలు పాల్గొన్నారు.

సాంకేతిక మోజులో ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

పుంగనూరు రూరల్, డిసెంబరు 31: సాంకేతిక పరిజ్ఞానం మోజులో యువత ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తోందని పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అబ్దుల్‌లతీఫ్ అన్నారు. ఆదివారం ప్రజా ఆరోగ్యంపై పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15నుంచి వివిధ రకాలుగా ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జహుర్‌బాషా మాట్లాడుతూ ప్రస్తుతం యువత ఇంటర్నెట్, సెల్‌ఫోన్ ల మోజులో పడి అర్ధరాత్రి వరకు చూడటం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. యువతను చెడుమార్గంలో నడవకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సభ్యులు యోగా ద్వారా కలిగే ప్రయోజనాలు వివరించారు. ఉత్తమ ప్రతిభకరబరిచిన రైసింగ్ కరాటే స్కూల్ విద్యార్థులకు వారు బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా సభ్యులు రబ్బాని, ఫయాజ్, యూసఫ్, అతిక్‌బాషా, కరీం, ఆసీఫ్, షమీర్ తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు

రేపటి నుంచి 'జన్మభూమి - మా ఊరు'

పుంగనూరు రూరల్, డిసెంబరు 31: జనవరి 2నుంచి 11 వరకు జన్మభూమి - మావూరు కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ కెఎల్.వర్మ తెలిపారు. ఆదివారం ఆయన మున్సిపాలిటీ పరిధిలో జన్మభూమి సభల వివరాలను తెలియజేశారు. 2వ తేదీన 1, 2 వార్డులకు మేలుపట్ల మున్సిపల్ పాఠశాలలో, 24వార్డుకు వ్యవసాయ మార్కెట్‌యార్డులో, 3న 21 వార్డుకు తాటిమాకుల పాళ్యం పాఠశాలలో, 22వార్డుకు కొత్తయిండ్లు మున్సిపల్ పాఠశాలలో, 23వార్డుకు ఎల్ఐసీ కాలనీ మున్సిపల్ పాఠశాలలో, 4న 3వార్డుకు ఉర్దూపాఠశాలలో, 5వార్డుకు ఏటిగడ్డపాళ్యం పాఠశాలలో, 5న 6వార్డుకు గాంధీనగర్‌లోని పాఠశాలలో, 7 వార్డుకు తూర్పుమొగసాల పాఠశాలలో, 8వార్డుకు కుమ్మరవీధి పాఠశాలలో, 10న 18వార్డుకు ఎన్ ఎస్‌పేట పాఠశాలలో, 19 వార్డుకు ఎన్ ఎస్‌పేట ఉర్దూ పాఠశాలలో, 20వార్డుకు బీడీకాలనీ కమ్యూనిటీ హాల్‌లో, 11న అన్ని వార్డులకు బీఎంఎస్ క్లబ్ ఆవరణలో సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలో 2న చంద్రమాకులపల్లె, బోడేవారిపల్లె, 3న నేతిగుట్లపల్లె, సుగాలిమిట్ట, 4న ఎంసీపల్లె, మోదుగులపల్లె, భీగానిపల్లె, 5న పాళ్యంపల్లె, రాగానిపల్లె, 6న చదళ్ల, మంగళం, 7న ఏతూరు, బండ్లపల్లె, నెక్కుంది, 8న గుడిసిబండ, కుమ్మరనత్తం, 9న ఏటవాకిలి, మాగాండ్లపల్లె, 10న సింగిరిగుంట, ఆరడిగుంట, 11న వనమలదిన్నె, మేలుందొడ్డి పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

మనేవారిపల్లెలో నేడు క్రికెట్ టోర్నీ

రామసముద్రం, డిసెంబర్ 31: జనవరి 1న మండలంలోని పెద్దకురప్పల్లె పంచాయతీ మనేవారిపల్లెలో నాయుడూస్ క్రికెట్, టెన్నీస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ జనవరి 1, 2 తేదీల్లో క్రికెట్, టెన్నీస్ క్రీడా పోటీలు ఉంటాయన్నారు. గ్రామీణ క్రీడాకారులకు మాత్రమే ప్రవేశం ఉంటుందన్నారు. ప్రవేశ రుసుం రూ.500 చెల్లించాలన్నారు. మొదటి బహుమతి రూ. 7,116, రెండో బహుమతి 3,116 అందజేయడం జరుగుతుందన్నారు. క్రీడాకారులకు భోజన వసతి ఉంటుందన్నారు. కార్యక్రమంలో నరసింహులు, కుమార్, రామ్, నరేశ్, హరి, ఇళయరాజ పాల్గొన్నారు.

గంగమ్మ నామస్మరణతో మార్మోగిన బోయకొండ

చౌడేపల్లె, డిసెంబరు 31: ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ ఆదివారం గంగమ్మ నామస్మరణతో మార్మోగింది. ఉదయాన్నే అర్చకులు ఆలయాన్ని శుద్ధి చేసి వేపాకు తోరణాలతో ఆలయాన్ని అలంకరించి అమ్మవారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా కనకాభరణాలతో అలంకరించి, దూప, దీప నైవేధ్యాలు సమర్పించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలి


మాట్లాడుతున్న ప్రదీప్‌రాజు

చౌడేపల్లె, డిసెంబరు 31: పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు ప్రదీప్‌రాజు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మండలంలోని పెద్దకొండామర్రి పంచాయతీ కోటూరు గ్రామంలోని ఉర్దూ పాఠశాల అభివృద్ధికి రూ.50 వేలు విరాళం అందివ్వనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోనే భవిష్యత్ కు పూలబాటన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ ఉపాధ్యక్షుడు చంద్రమౌళి, ఎస్ఎంసీ చైర్మన్ సయ్యద్‌బాషా, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చేతికొచ్చిన పంటను దున్నేశాడంటూ ఫిర్యాదు

రామసముద్రం, డిసెంబరు 30: చేతికొచ్చిన పంటను దున్నేశాడంటూ ఓ రైతు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసుల కథనం మేరకు వివరాలు.. మండలంలోని చొక్కాండ్లపల్లె పంచాయతీ బిక్కింవారిపల్లెకు చెందిన పూజారి చిన్నప్ప సర్వే నెంబర్ 215/9లో 1.69 ఎకరాలు, 215/10లో 0.07 సెంట్లను కొనుగోలు చేశాడు. పట్టాదారు పాసుపుస్తకాలు పొంది సాగు చేసుకుంటున్నాడు. కాగా చిన్నప్పకు భూమిని విక్రయించిన మిద్దేపల్లె చంద్రప్ప, అతని కుమారుడు సుబ్రహ్మణ్యం విక్రయించిన భూమిలో తమకు ఇంకా 0.15 సెంట్లు స్థలం ఉందని తరచూ గొడవలు పడేవారు. రెండు నెలల క్రితం చిన్నప్ప తన భూమిలో బంగాళదుంప సాగు చేశాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి చంద్రప్ప, సుబ్రమణ్యం కలసి రోటోవేటర్‌తో దున్నేశారని చిన్నప్ప పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



గ్రామాలలో నూతన సంవత్సర సంబరాలు

విజయపురం, డిసెంబర్ 31: మండలంలో ఆదివారం రాత్రి ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని యువత కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మహారాజపురంలో నూతన సంవత్సరాదికి మద్యం ఏరులైపారింది. అలాగే మండలంలోని పాతార్కాడు, నారపరాజుకండ్రిగ, పన్నూరు, విజయపురం గ్రామాలలో అర్ధరాత్రి నూతన సంవత్సర శుభాకాంక్షలు అంటూ పాటలు, డ్యాన్స్‌తో యువత సందడి చేసింది.

మూడేళ్లుగా నిరుపయోగంగా క్రీడా భవనాలు







ప్రారంభానికి నోచుకోని క్రీడాభవనం, షాపింగ్ కాంప్లెక్స్

నగరి, డిసెంబర్ 31: నియోజకవర్గ కేంద్రం నగరి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఐదేళ్ళ క్రితం స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో రూ.3 కోట్లతో నిర్మించిన క్రీడా భవనాలు ప్రారంభానికి నోచుకోక మూడేళ్లుగా నిరుపయోగంగా ఉన్నాయి. తనకు బకాయిలు చెల్లిస్తేనే తాళాలు ఇస్తానంటే సంబంధిత కాంట్రాక్టర్ మెలిక పెట్టడంతో భవనాలు అందుబాటులోకి రాలేకపోతున్నాయి. అయితే ఈ భవనాల నిర్వహణ కోసం మైదానం ముందు చెన్నై-తిరుపతి జాతీయ రహదారిని ఆనుకుని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించారు. అది ప్రారంభానికి నోచుకోలేదు. కాంప్లెక్స్ ద్వారా వచ్చే అద్దెతో విద్యుత్ చార్జీలు తదితరాల చెల్లింపుల కోసం వినియోగించాల్సి ఉంది. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

కొడితే కొట్టాలి రా... సిక్స్ కొట్టాలి

క్రికెట్ టోర్నీలో ఎమ్మెల్యే ఆదిత్య హల్‌చల్

నాగలాపురం, డిసెంబర్ 31: క్రికెట్ టోర్నీ ప్రారంభోత్సవానికి వెళ్లిన ఎమ్మెల్యే తలారి ఆదిత్య సిక్స్ కొట్టి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆదివారం నాగలాపురం పాత ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో డాక్టర్ అంబే ద్కర్ నాగలాపురం యంగర్స్ క్రికెట్ అసోషియేషన్ టోర్నీ ప్రా రంభోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర కేకును కట్ చేసి పంచి పెట్టారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రాతినిధ్యం వహిం చనున్న క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. తదనం తరం టీడీపీ మండల అధ్యక్షుడు టీజే బాలాజీరెడ్డి బౌలింగ్ వేయగా ఎమ్మెల్యే ఆదిత్య సిక్స్ కొట్టారు. దీంతో క్రీడాకారులు, నాయకులు ఆనందోత్సాహంలో మునిగి తేలారు. అనంతరం ఆదిత్యను టోర్నీ నిర్వాహకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకులు క్రికెట్ పట్ల ఎంతో ఉత్సాహం చూపిస్తున్నారన్నారు. కార్యక్రమానికి జడ్పీ వైస్ ఛైర్మన్ సందరరామిరెడ్డి ఆలస్యంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలస్యంగా వచ్చిన సుందర రామిరెడ్డి ఈ టోర్నీలో మొదటి బహుమతి ఇవ్వాలంటూ సరదాగా అని ఆయన్ను హత్తుకుని సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్య దర్శి భాస్కర్‌శెట్టి, నాయకులు విజయకుమార్, పురుషోత్తం నాయుడు, శ్రీనివాసులు యాదవ్, ఆటోబాలాజీ, పార్తిబన్ , నమశ్చివాయం, పరశురాంశిల్పి, గుర్రప్పశెట్టి, సత్యవేడు ఎస్ఐ మల్లేష్‌యాదవ్, పోలీసులు చంద్రబాబు, బాబు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.





కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ఆదిత్య - క్రికెట్ ఆడుతున్న ఆదిత్య

అందరికి మంచి జరగాలి

ఎమ్మెల్యే రోజా



నగరి, డిసెంబరు 31: జిల్లా ప్రజలందరికీ ఎమ్మెల్యే రోజా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. రైతుల కళ్లలో వెలుగులు నింపాలని ప్రార్థించారు. గాలేరు-నగరి ప్రాజెక్టు పూర్తి కావాలని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దొరకాలని వేడుకున్నారు.

9మందిపై కేసు నమోదు

సత్యవేడు, డిసెంబర్ 31: ఈ నెల 19వ తేదీ శ్రీసిటీ భూముల్లో అక్రమంగా ప్రవేశించి సిబ్బందిపై దౌర్జన్యం పాల్పడిన ఆరూరు, ఆరూరు కండ్రిగ గ్రామాలకు చెందిన 9 మందిపై కేసు నమోదు చేసినట్టు సీఐ నరసింహులు తెలిపారు. అందులో తేజోమయ ఆనందం అనే వ్యక్తిని ఆదివారం అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచినట్టు తెలిపారు. అతనికి జడ్జి నారాయణమూర్తి 15 రోజుల రిమాండ్ విధించినట్టు సీఐ పేర్కొన్నారు.

బైపాస్‌లో హైమాస్ట్ లైట్లు ప్రారంభం

నగరి, డిసెంబర్ 31: నగరి బైపాస్ రోడ్డు కూడలి ఓంశక్తి ఆలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఆదివారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ శాంతి ప్రారంభించారు. ఇప్పటి వరకు అక్కడ లైట్లు లేకపోవడం బైపాస్ రోడ్డు, పట్టణంలోకి ప్రవేశించే సమయంలో మూడు రోడ్ల వద్ద వెలుతురు లేమితో తరచూ ప్రమాదాలు జరుగుతుండేవి. ప్రస్తుతం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశారు. నిత్యం వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు ఇక్కడే బస్టాప్ ఉండడం ప్రయాణికులు, ప్రజల కోసం లైట్లను ఏర్పాటు చేసినట్టు శాంతి తెలిపారు. నగరి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను ఆమె తెలియజేశారు. వైస్‌ఛైర్మన్ నీలమేఘం, మాజీ ఛైర్మన్ కేజే కుమార్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



రూ.3.20 లక్షల వెండి నగల అపహరణ



వంటగదిని పరిశీలిస్తున్న పోలీసులు

నాగలాపురం, డిసెంబర్ 31: మండల కేంద్రం నాగలాపురం పట్టణంలోని రెడ్డి వీధిలోని ఓ ఇంట్లో ఆదివారం సాయంత్రం చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు... రెడ్డివీధికి చెందిన మాధవరెడ్డి తమ కుటుంబ సభ్యులతో 15 రోజుల క్రితం బెంగళూరులోని బంధువులు ఇంటికి వెళ్లారు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు మాధవరెడ్డికి ఇంటి తాళాలను పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి చోరీకి చేశారు. ఆదివారం సాయంత్రం ఇంటి వద్దకు వచ్చిన పనిమనిషి తాళాలు పగులగొట్టి ఉండటాన్ని గమనించి స్థానికులకు చెప్పింది. దీంతో చుట్టుపక్కల వాళ్లు వెంటనే నాగలాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. హెడ్ కానిస్టేబుల్ చంద్రబాబు, గంగాధరం సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మాధవరెడ్డికి ఫోన్ చేశారు. పూజ గదిలోని బీరువాలో భద్రపరిచిన మాతమ్మ ఆలయానికి సంబంధించి రూ3 లక్షల వెండి దీప స్తంభాలు, శఠారి, కిరీటం సహా రూ.20 వేల గిల్టు నగలు చోరీ జరిగినట్టు తెలిపారు. దీనిపై ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

సన్మానం

ఉపరాష్ట్రపతి వెంకయ్యను కలిసిన సెల్వం



వెంకయ్యను సత్కరిస్తున్న సెల్వం

నాగలాపురం, డిసెంబర్ 31: ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడిని ఆదివారం విజయవాడలో సురుటుపల్లి పళ్లికొండేశ్వర ఆలయ బోర్డు సభ్యుడు, బీజేపీ నాగలాపురం మండల అధ్యక్షుడు సెల్వం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పళ్లికొండేశ్వరాలయ పాలకమండలిలో తనకు చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆ క్కడే ఉన్న రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్‌తో సెల్వం మాట్లాడారు. నాగలాపురం ప్రభుత్వాస్పత్రిని భవనాలను కొత్తగా నిర్మించాలని కోరారు. దీనిపై మంత్రి స్పందించి డీఎంఅండ్‌హెచ్ వోతో మాట్లాడి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చినట్టు సెల్వ తెలిపారు.

జన్మభూమి - మాఊరును విజయవంతం చేయండి



మాట్లాడుతున్న ఎంఈవో

నాగలాపురం, డిసెంబర్ 31: 5వ విడత జన్మభూమి మాఊరు గ్రామసభలను విజయవంతం చేయాలని ఎంఈవో బాబయ్య కోరారు. ఆదివారం ఎమ్మార్సీలో ప్రధానోపాధ్యాయులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి 2నుంచి 11వరకు ఈ జన్మభూమి గ్రామ సభలు జరుగుతాయని ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమానికి సంబంధించి బ్యానర్ తయారు చేసుకోవాలని తెలిపారు.

సత్యవేడు, డిసెంబర్ 31: ఈనెల 2నుంచి 11 వరకు మండలంలో జన్మభూమి- మాఊరు గ్రామసభలు జరుగుతాయని మండల ప్రత్యేకాధికారి విజయ భాస్కర్ తెలిపారు. 2వ తేదీ మల్లవారిపాళెం ఈస్ట్ ఆరూరు, 3న మల్లవారిపాళెం వెస్ట్ కొల్లడం, ఇరుగుళం, 4న పెద్ద ఈటిపాకం, చిన్నఈటిపాకం, కొత్తమారికుప్పం, 5న వానెల్లూరు, రాజగోపాలపురం, రేపల్లెవాడ, 6న అల్లప్పగుంట, జడేరి, ఏఎంపురం, 7న పీవీపురం, కన్నావరం, 8న దాసుకుప్పం, పుదుకుప్పం, మదనంబేడు, 9న మదనంజేరి, ఆంబాకం, వీఆర్ కండ్రిగ, 10న కాదిరివేడు, తిరునంబూదురు, ఎన్ ఆర్ అగ్రహారం, కాలమనాయుడుపేట, 11న సత్యవేడులలో జరుగుతాయని తెలిపారు.

ప్రతి కుటుంబానికి సుఖసంతోషాలు: ముద్దుకృష్ణమ



పుత్తూరు, డిసెంబర్ 31: జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖఃసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమ ఆదివారం ఒక ప్రకటనలో ఆకాంక్షించారు. జిల్లా ప్రజ లకు ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ప్రతి కుటుంబం శుభ ప్రదమైన రోజులతో ప్రశాంతంగా జీవిం చాలని కోరుకున్నారు. ప్రభుత్వ పథకాల ను సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాలో ని ప్రజలు సామరస్య వాతావరణంలో స్నేహపూర్వకంగా ఉండాలని పిలుపుని చ్చారు. జిల్లా 2018వ సంవత్సరంలో అభి వృద్ధిపథంలో దూసుకెళ్లాలని కాంక్షించారు.

వార్తలు

నూతన సంవత్సరాది సందడి



పుత్తూరు, డిసెంబర్ 31: నూతన సంవత్సరం జనవరి 1వ తేదీ అంటే యువతతో పాటు మహిళలకు ఉత్సాహం ఉరకలేస్తోంది. ఆంగ్ల సంవత్సరాదిని పుర స్కరించుకుని ఇళ్ళ ముంగిట శుభా కాం క్షలు తెలుపుతూ ముగ్గులు వేయడానికి పుత్తూరు పట్టణంలోని మండీవీధిలో రంగు ముగ్గురాళ్ళ కొనుగోళ్ల సందడి కనిపించింది.

ఆక్రమణలపై ఉక్కుపాదం



శ్రీరంగరాజపురం, డిసెంబర్ 31: చిత్తూరు-పుత్తూరు జాతీయ రహదారులను ఆక్రమించుకుని షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వాసంతి తెలిపారు. పుల్లూరు క్రాస్‌లో చిత్తూరు-పుత్తూరు రహదారిపై కొందరు రోడ్డును ఆక్రమించుకున్న షాపులను శనివారం అర్ధరాత్రి ఎక్స్‌కవేటర్ సాయంతో తొలగించారు. కొత్తపల్లెమిట్ట, గంగమ్మ గుడి ప్రాంతాల్లో రోడ్డును ఆక్రమించుకుని ఉన్న దుకాణాలను త్వరలో తొలగిస్తానని తెలిపారు. ఆమె మాట్లాడుతూ రోడ్డుపై ఎక్కడబడితే వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కేసు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో పోలీసులు గోపి, మధు, సీపీవోలు మణి, శీను తదితరులు పాల్గొన్నారు.

సంకల్పయాత్రలో జగన్ తో మునస్వామి



వెదురుకుప్పం, డిసెంబరు 31: వైసీపీ అధినేత జగన్ చేపట్టిన సంకల్ప యాత్రలో ఆదివారం వెదురుకుప్పం మండలానికి చెందిన ఆ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన సంయుక్త కార్యదర్శి ఎన్.మునస్వామి పాల్గొన్నారు.త్వరలో జీడీనెల్లూరు నియోజకవర్గంలో పాదయాత్ర విజయవంతానికి కృషి చేయాలని జగన్ సూచించినట్లు మునస్వామి చెప్పారన్నారు.

గూడు పురుగులతో గొల్లుమంటున్న మామిడి రైతు

పుత్తూరు, డిసెంబర్ 31: ప్రతికూల వాతావరణంతో పూత రాకపోవడంతో మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా నవంబర్, డిసెంబర్ నెలల్లోనే మామిడికి పూత వస్తుంది. పూత రావాలంటే దానికి తగ్గ ఉష్ణోగ్రత అవసరం. అయితే ఈ ఏడాది నవంబర్ వరకు వర్షాలతో పాటూ మంచు కురుస్తుండడం, గాలిలో తేమ శాతం అధికంగా ఉండడంతో మామిడి చెట్లకు పూత రాలేదు. ఇదే సమయంలో గూడు పురుగులు గూళ్ల కడుతుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నవంబర్, డిసెంబర్‌లో పూత వస్తే ఫిబ్రవరి, మార్చి కంతా పిందెలు దిగుబడికి వస్తాయి. అధిక వర్షాలతోపాటూ విపరీతంగా మంచుకురుస్తుండడంతో పూత కనబడడం లేదు. పుత్తూరు డివిజన్ పరిధిలోని పుత్తూరు మండలంలో 12 వేల హెక్టార్లు, వడమాలపేటలో 16వేలు, విజయపురం 14వేలు, కార్వేటినగరం 18వేలు, వెదురుకుప్పం 14వేలు, నగరిలో 10వేలు, నారాయణవనం మండల పరిధిలో 9వేల హెక్టార్లలో మామిడి తోటలున్నాయి. జనవరి ప్రారంభమవుతున్నా నేటికి పూతలు రాకపోవడంతో రైతన్నల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



పూతరాని మామిడి చెట్టు

జన్మభూమి గ్రామసభలను విజయవంతం చేయండి

పుత్తూరు రూరల్, డిసెంబర్ 31: ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి- మా ఊరు 5వ విడత గ్రామ సభలు జనవరి 2నుంచి 11 వరకు నిర్వహించనున్నారని ఎంపీడీవో నిర్మలాదేవి చెప్పారు. అన్ని గ్రామ పంచాయ తీల్లో షెడ్యూల్ ప్రకారం జన్మభూమి గ్రామ సభలు జరుగుతాయని, ఇందులో మండల పరిషత్ అధ్యక్షుడు, జడ్పీటీసీ సభ్యుడు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు, మండల స్థాయి అధికారులు, వెలుగు సిబ్బంది పాల్గొని ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా జన్మభూమి గ్రామసభల షెడ్యూల్‌ను విడుదల చేశారు. జనవరి 2వ తేదీ గోపాల కృష్ణాపురంలో ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 2గంటలకు నేసనూరు, 3న కేబీఆర్‌పురం, మధ్యాహ్నం తిరుమల కుప్పం, 4న ఉదయం రామకృష్ణాపురం, మధ్యాహ్నం శిరుగురాజుపాళెం, 5న ఉదయం రామసముద్రం, మధ్యాహ్నం కృష్ణసముద్రం, 6న ఉదయం తడుకు, మధ్యాహ్నం తొరూరు, 8న ఉదయం పరమేశ్వర మంగళం, మధ్యాహ్నం వేపగుంట, 9న ఉదయం ఉత్తరపు కండ్రిగ, 10న కనకం పాళెం, 11న ఉదయం పుత్తూరు మండల పరిషత్ కార్యాలయంలో మెగా మేళా జరుగుతుందని తెలిపారు. ఈ షెడ్యూల్ ప్రకారం ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామ సభల్లో పాల్గొనా లని కోరారు.

శ్రీరంగరాజపురం, డిసెంబర్ 31: జనవరి 2నుంచి జరగనున్న జన్మభూమి గ్రామసభలను ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఎంఈవో





మాట్లాడుతున్న ఎంపీపీ మాధవయ్య - ఎస్ఆర్‌పురం ఎంఈవో అరుణాచలం రెడ్డి

అరుణాచలంరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఎమ్మార్సీలో మండలంలోని అన్ని ప్రాథ మిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యా యులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మా ట్లాడుతూ 2నుంచి జరిగే జన్మభూమిలో వారివారి పరిధిలో జరిగే జన్మభూమిలో విద్యార్థులు పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేయాలన్నారు. కార్యక్రమంలో ఇషా కోఆర్డినేటర్ రాజేందర్, ప్రధానోపా ధ్యాయులు మోహన్ రెడ్డి, భాను, బొజ్జయ్య పాల్గొన్నారు.

పుత్తూరు, డిసెంబర్ 31: ఈనెల 2నుంచి జరగనున్న జన్మభూమి మాఊరు గ్రామ సభల్లో విద్యాశాఖ అధికారులు అందుబాటులో ఉండి పాఠశాలల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఎంపీపీ మాధవయ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో జన్మభూమి సభలపై విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులకు జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం, యూనిఫాం పంపిణీ, స్వచ్ఛభారత్ , ధ్యానం, యోగా వంటి కార్యక్రమాల గురించి తెలియజేయాలన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులు చదువులు కొనసాగేలా యాజమాన్య కమిటీలతో సమావేశం నిర్వహించాలని కోరారు. సమావేశంలో ఎంఈవో తిరుమలరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరం, డిసెంబరు 31: జన్మభూమి - మా ఊరు గ్రామసభల్ని విజయవంతం చేయాలని ఎంపీపీ జనార్దన రాజు చెప్పారు. ఆదివారం కార్వేటినగరంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ.. ఈ నెల రెండో తేదీ నుంచి జరగనున్న ఐదో విడత జన్మభూమి కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్వేటినగరం మండల పరిధిలోని ఉపాధ్యాయులు జన్మభూమి-మాఊరు గ్రామసభలకు హాజరు కావాలని ఎంఈవో విజయకుమార్ చెప్పారు. ఆదివారం కార్వేటినగరం ఎమ్మార్సీలో జరిగిన సమావేశం ఆయన మాట్లాడుతూ.. ఆయా గ్రామాల్లో జరిగే గ్రామ సభలకు ఉపాధ్యాయులు విధిగా హాజరు కావాలన్నారు.

ఉద్యోగ సంఘాల క్యాలెండర్ల ఆవిష్కరణ





పుత్తూరు, డిసెంబర్ 31: రాష్ట్రోపాధ్యాయ సంఘం క్యాలెండర్లు, డైరీలను ఎంఈవో తిరుమల రాజు ఆవిష్కరించారు. ఆదివారం మండల విద్యావనరుల కేంద్రంలో జరిగిన కార్యక్ర మంలో ఎంఈవో మాట్లాడుతూ విద్యాశాఖ అభివృద్ధికి ఎస్టీయూ కృషి చేయాలని కోరారు. జిల్లాలో నెలవారి పదోన్నతలు చేపట్టాలని, 2008 డీఎస్సీ హామీ పత్రాల ఉపాధ్యాయులకు జరిగిన పీఆర్సీ నష్టాన్ని భర్తీ చేయాలని, పీఆర్సీ బకాయిలు విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ జయచంద్రన్ , జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య, ఎస్టీయూ డివిజన్ కన్వీనర్ రవి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మునిరాములు, పవన్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

▸▸ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ పుత్తూరు డివిజన్ ఆధ్వర్యంలో ఆదివారం 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డివిజన్ గౌరవాధ్యక్షుడు ప్రసాద్, కార్యదర్శి చంద్రన్ , వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్, డివిజనల్ అడ్వయిజర్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇరుకైన బ్రిడ్జితో వాహనదారులకు ఎన్ని ఇక్కట్లో...



పుత్తూరు, డిసెంబర్ 31: పుత్తూరు పట్టణ శివార్లలో ఉప్పుకాల్వపై ఉన్న బ్రిడ్జి ఇరుకుగా ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రోడ్ల భవనాల శాఖ పరిధిలో ఉన్న బ్రిడ్జిని అధికారులు పట్టించుకోక పోవడంతో వాహన చోదకులు ఇబ్బందులకు గురౌతున్నారు. పుత్తూరు పట్టణంలోని నెం.56 రైల్వేగేటు స్థానే 30 కోట్లతో ఫ్లై ఓవర్‌బ్రిడ్జి నిర్మించిన ఆర్‌అండ్‌బీ అధికారులు ఈ ఇరుకైన బ్రిడ్జిని విస్తరించకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు అంటున్నారు. ఇకనైనా ఆర్‌అండ్‌బీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఇరుకైన ఉప్పు కాల్వ బ్రిడ్జిని విస్తరించాల్సి ఉంది.

ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలకు ఆలయాలు దూరం

పుత్తూరు రూరల్, డిసెంబర్ 31: ఆంగ్ల సంవత్సరాదికి దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాలు దూరంగా ఉన్నాయి. ఇక ప్రత్యేక పూజలు ఉండవని, నిత్య కైంకర్యాలు జరుగుతాయని కార్యనిర్వహణాధికారులు తెలిపారు. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని కొన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిసింది.

చంద్రన్న బీమా పేదలకు వరం



చెక్కు అందిస్తున్న హరికృష్ణ

వెదురుకుప్పం, డిసెంబరు 31: చంద్రన్న బీమా పేదలకు వరమని జీడీ నెల్లూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి ఎ.హరికృష్ణ చెప్పారు. వెదురుకుప్పం మండలం పాతగుంట సర్పంచ్ పచ్చమ్మ తల్లి సంపూర్ణమ్మ ఈనెల 30న మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఆయన అక్కడికి చేరుకుని సర్పంచ్ కుటుంబీకులను ఓదార్చారు. తరువాత చంద్రన బీమా సొమ్ము రూ.ఐదు వేలను అందించారు. మిగతా సొమ్ము బ్యాంకు ఖాతాకు జమ చేస్తామన్నారు. మండల టీడీపీ ఉపాధ్యక్షుడు ఎం.రామయ్య, ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశులు, మాజీ ఎంపీపీ వై.జ్ఞానకొండారెడ్డి, ఎం.వెంకట మునిరెడ్డి, జి.మునికృష్ణారెడ్డి, ఎం.షణ్ముగం రెడ్డి, బీమామిత్ర దేవి పాల్గొన్నారు.



365 రోజుల గిఫ్ట్!



న్యూ ఇయర్ అంటే ... నూతన అనుభవాలు, మరిన్ని విజయాలతో సరికొత్త జీవితాన్ని మనకిచ్చే సంవత్సరం అని అర్థం. కొత్త సంవత్సరం అంటే పిల్లల పండుగ కూడా. అంటే అడగకుండానే లభించే ఈ 'ఏడాది కాలం' అనే విలువైన బహుమానాన్ని ఉపయోగించుకుంటే పిల్లల జీవితం పండుగ అవుతుంది. లేదా మరో ఏడాది దండగ అవుతుంది. అలా కాకూడదంటే కొత్త సంవత్సరం మొదలైన రోజే పిల్లలు మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మరికొన్ని మంచి అలవాట్లు చేసుకోవాలి. అవేంటంటే...

కొత్త విషయాలు నేర్చుకోవడం!

పాటలు పాడటం, నచ్చిన ఆటల పోటీల్లో పాల్గొనటం, ఇష్టమైన పుస్తకాలు, వార్తాపత్రికలు చదవటం, చిన్నపాటి వ్యాయామాలు చేయటం ఇలా.. ఏవైనా మీకు నచ్చిన విషయాల మీద సమయం కేటాయించండి. దానికి సంబంధించి నిర్ణయం తీసుకొని పాటించాలి. దీనివల్ల కొత్త సంగతులు తెలుస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు.

చదువుకు ఓటేయండి!

చదువులో మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను బాగా నేర్చుకోండి. అలాగే కష్టంగా అనిపించే సబ్జెక్ట్‌ల మీద దృష్టి సారించి, మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి. దీనికోసం ఇంట్లో అమ్మ, నాన్న, అక్క, అన్నల సహాయం తీసుకోండి. అయినా ఇబ్బందిగా ఉంటే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. తరగతి పుస్తకాలకు మాత్రమే పరిమితమవకండి. మీకు నచ్చిన పుస్తకాలను ఎంచుకొని చదవండి. స్కూల్లో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొనండి.

ఆరోగ్యం జాగ్రత్త!

పిజ్జాలు, బర్గర్లు లాంటి చిరుతిండ్ల వల్ల ఆరోగ్యానికి హాని కలగటమే కాదు. దుబారా ఖర్చు పెరుగుతుంది. చిరుతిండ్లను మానేయాలని బంగా నిర్ణయించుకోండి. ఆరోగ్యంగా ఉంటారు. ఇంట్లో అమ్మ, నానమ్మలు వండిపెట్టిన అటుకులు, మురుకులలాంటి బలవర్ధకమైన , ఆరోగ్యకరమైన చిరుతిళ్లు తినండి. ప్రతిరోజూ వ్యాయామం చేయండి. చెమట పోసేదాక ఆటలాడండి. ఈత కొట్టటం, సైకిల్ తొక్కడం లాంటి పనులు తరుచూ చేయడం వల్ల వ్యాయామంతో పాటు ఆనందం మీ సొంతమవుతుంది.





ప్రకృతికి దగ్గరగా మెలగండి!

విద్యుత్తును పొదుపుగా వాడండి. అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్ల స్విచ్‌లను ఆర్పేయండి. టీవీ చూడటం తగ్గించండి. పాఠశాలకు నడిచివెళ్లండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. పర్యావరణానికి మేలు చేసిన వారవుతారు. అలాగే మొక్కలు పెంచడం, పక్షులు, జంతువులను సాకడం లాంటి పనులు చేయండి. వీటితో స్నేహం వల్ల మీకు మంచి కాలక్షేపంతో పాటు సంతోషం లభిస్తుంది.

ఆనందంగా గడపండి!

ఎప్పుడూ చదువు, క్రమశిక్షణ అంటూ ఉంటే జీవితం బోర్ కొడుతుంది. మార్కులు అప్పటికప్పుడు సంతోషాన్నిస్తాయి. కానీ చిన్నతనంలో స్నేహితులతో కలసి ఆటలాడటం, ఈతకొట్టటం, ఇంట్లోవాళ్లతో కలసి సినిమాల కెళ్లటం, తిరునాళ్లలో తిరగటం లాంటివి ఎంతవయసు వచ్చినా తలుచుకున్నప్పుడల్లా ఆనందాన్ని పంచుతాయి. కాబట్టి వాటిని మిస్సవకండి.

హ్యాపీ న్యూఇయర్! ఆల్ ది బెస్ట్!!

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.గుర్రం


2.horse

3. घोड़ा



సామెతలు

- అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు
- అడిగే వాడికి చెప్పే వాడు లోకువ



– – దారి కనుక్కోండి

పొడుపు కథలు

పళ్లున్నా నోరు లేనిది?


తెల్లని పోలీసుకు నల్లని టోపీ

పద్యం

చెప్పులోన రాయి చెవిలోన జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా
విశ్వదాభిరామ వినురవేమ

భావం : చెప్పులో పడిన రాయి, చెవి దగ్గర జోరీగ, కంటిలో పడిన నలుసు, కాలికి గుచ్చుకున్న ముల్లు, ఇంట్లో తగువులు చెప్పలేని బాధ కలిగిస్తాయి.

రంగులు వేయండి



జంబ్లింగ్‌వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ARYE ▶ ....
2. ESFRH ▶ ....
3. ASTRT ▶ ....
4. PTYAR ▶ ....
5. ENFIDRS ▶ ....


జవాబులు

1. YEAR
2. FRESH
3. START
4. PARTY
5. FRIENDS


సూక్తి

జీవితంలో కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడు దొరికినప్పుడు కలుగుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణన్



బొమ్మ గీయండి



చుక్కలు కలపండి